

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 16-9-2025 పేజీలు : 26


## 17న నగరానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాక



- వరుసగా పలు కార్యక్రమాలలో హాజరు
- సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

7వ పేజీలో

## పలు రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- జీఎస్డీపీ పెంపుకు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించాలని సీఎం సూచన
- సమావేశంలో యూరియా సరఫరాపై చర్చ



2వ పేజీలో

# నగరంలో రౌడీ షీటర్ల హల్‌చల్..!



- పెరుగుతున్న రౌడీషీటర్ల అరాచకాలు
- గ్రూపుల మధ్య తగాదాలు
- తాజాగా కంచరపాలెంలో రౌడీల గ్యాంగ్ వార్
- నడి రోడ్డుపై మారణాయుధాలతో హల్‌చల్
- రాత్రి పోలీసు గస్తీ విశాఖలో లేనట్లే..!
- నగర పోలీసు బాస్ హెచ్చరికలు భేఖాతార్
- పోలీస్ కౌన్సెలింగ్ ఇచ్చినా తీరు మారని వైనం
- హత్యా నేరాల్లో రౌడీ షీటర్ల ప్రమేయం..!
- విశాఖలో పోలీసు నిఘా శూన్యం

2వ పేజీలో





## ప్రమోషన్ వద్దు.. ఉన్న సీటే ముద్దు..!

- ఇదీ జీవీఎంసీ ఇంజినీర్ల తీరు
- కార్పొరేషన్‌ని వదిలివెళ్లేందుకు ఇష్టపడని ఉద్యోగులు
- డీఈలుగా ప్రమోషన్ వచ్చినా వదులుకుంటున్న వైనం
- ఒకే విభాగంలో ఏళ్ల తరబడి పాతుకుపోయిన సిబ్బంది



**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

అందరూ ప్రమోషన్ కోసం ఎదురూచూస్తుంటారు. కానీ విచిత్రంగా జీవీఎంసీలో మాత్రం.. ప్రమోషన్ వద్దు.. ఉన్న సీటే ముద్దు అంటున్నారు. జీవీఎంసీలో ప్రధాన ఇంజనీర్ కార్యాలయంలో పుష్కరకాలంగా పనిచేసేందుకు ఇష్టపడుతున్నారు. ఇందుకోసం పదోన్నతులను సైతం వదులుకోడానికి సిద్ధపడుతున్నారు. గ్రేటర్‌ని వదిలి పదోన్నతిపై వేరే కార్పొరేషన్ లేదా మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లడానికి ఇష్టపడడం లేదు. మహా విశాఖ నగర పాలక సంస్థ.. ఏటా వందల కోట్ల నిధులు ఖర్చు చేసే సంస్థ. రాష్ట్రంలో అతి పెద్ద కార్పొరేషన్. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి అత్యధికమంది విధులు నిర్వర్తిస్తున్న కార్పొరేషనూ ఇదే. స్మార్ట్ సిటీ, అమృత్‌గా ఎంపికైన తర్వాత.. పనులతో పాటు నగరం కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఫలితంగా రాష్ట్రం చూపు విశాఖ నగరంవైపు పడింది. దీంతో.. జీవీఎంసీకి ప్రాధాన్యం పెరిగింది. దీంతో.. పాడి ఆవులాంటి ఈ సంస్థని వదిలి వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లాలన్నా, తాము పనిచేస్తున్న జోన్ నుంచి వేరే జోన్‌కు వెళ్లాలన్నా ఇష్టపడటం లేదు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విభాగంలో ఈతరహా కులాసారాయుళ్లు రాజ్యమేలుతున్నారు. సాధారణంగా కార్పొరేషన్‌లో ఒక చోట మూడు నుంచి మూడున్నరేళ్లు మాత్రమే పనిచెయ్యాలి. కానీ.. ఏళ్ల తరబడి.. ఒకే విభాగంలోనే ఉండిపోతూ అంతా తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో



## బీచ్‌లో వ్యర్థాలను నిత్యం తొలగించండి

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

6వ పేజీలో



విజయనగరం జిల్లా నూతన ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

4వ పేజీలో

## అందరి సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తా

# నగరంలో రౌడీ షీటర్ల హల్‌చల్..!

- విశాఖ లో పోలీసు నిఘా శూన్యం
- పెరుగుతున్న రౌడీషీటర్ల అరాచకాలు
- గ్రూపుల మధ్య తగాదాలు
- తాజాగా కంచర పాలెం లో రౌడీల గ్యాంగ్ వార్
- నడి రోడ్డుపై మారణాయుధాలతో హల్ చల్
- రాత్రి పోలీసు గస్తీ విశాఖలో లేనట్లే..!
- నగర పోలీసు బాస్ హెచ్చరికలు భేఖాతార్
- పోలీస్ కౌన్సెలింగ్ ఇచ్చిన తీరు మారని వైనం
- హత్యా నేరాల్లో రౌడీ షీటర్ల ప్రమేయం..!

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

విశాఖ నగరంలో రౌడీ షీటర్ల బరితెగించి వ్యవహరిస్తున్నారు.నడి రోడ్డుపై మారణాయుధాలతో హల్చల్ చేస్తూ ప్రజలను భయపెడుతున్నారు.గ్రూపుల మధ్య తగాదాలతో తరచుగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు.ఈ క్రమంలో కత్తులు తోను తుపాకులతోను హత్య ప్రయత్నాలకు పాల్పడు తున్నారు.విశాఖ నగర సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, గట్టిగా హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ రౌడీషీటర్లు పట్టించుకోవడం లేదు.పోలీస్ బాస్ ఆదేశాలను భేఖాతర్ చేస్తూ తమ అరాచకాలను కొనసాగిస్తున్నారు.ఇటీవల కాలంలో ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక మంది రౌడీలు హల్చల్ చేశారు.ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. అలాగే ఇటీవల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా గ్రూపుల మధ్య వచ్చిన తగాదాలు కారణంగా కాల్పులు జరుపుకున్నారు.రౌడీ షీటర్ల మధ్య ప్రస్తుతం కోల్డ్ వార్ నడుస్తుంది.ఎవరు ఎవరు పై ఎప్పుడు దాడి చేసుకుంటారో తెలియని పరిస్థితి నెలకొంది.విశాఖలో ఈ విధంగా రౌడీ షీటర్లు రెచ్చిపోతున్నారు. ఈ రౌడీషీటర్లు చేస్తున్న అఘాయిత్యాలకు అమాయక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఆ కుటుంబాలలో ఉన్న సభ్యులు ప్రతి రోజు అనేక బాధలకు గురవుతున్నారు. కుటుంబం లో ఎవరో ఒకరు రౌడీ గ్యాంగుల్లో చేరి తమ కుటుంబాలకు తీరని కళంకం తీసుకువస్తున్నారు. చివరకు పోలీస్ స్టేషన్లు,కోర్టుల గుమ్మాలు ఎక్కించి సమాజంలో ఉన్న పరువు ప్రతిష్టలను కోల్పోతున్నారు.కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి నానావస్థలు పడుతున్నారు.

**కంచరపాలెంలో రౌడీ గ్యాంగ్‌ల హల్‌చల్..!**

కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ గ్యాంగులు హల్చల్ చేస్తున్నాయి. పోలీసులంటే భయం లేకుండా ఈ రౌడీ గ్యాంగ్ లు వ్యవహరిస్తున్నాయి. దూకుడుగా ప్రవర్తిస్తున్నాయి. మద్యం మత్తులో, గంజాయి మత్తులో పాత కక్షలు నేపథ్యంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు.ఆయుధాలతో బహిరంగంగా తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నారు. మద్యం మత్తులో తాము ఏమి చేస్తున్నామో తమకే తెలియని పరిస్థితిలో ఉన్నారు. రౌడీయిజం చేస్తూ స్థానిక ప్రజలను బెదిరిస్తున్నారు. వీరి అరాచకాలతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రాణాలు అరచేతులో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు. ఈ రౌడీ గ్యాంగ్ పై పోలీసులు మెతక వైఖరి ప్రదర్శిస్తూ ఉండటం వల్ల రౌడీలు మరింతగా రెచ్చిపోతూ తమ రౌడీయిజాన్ని ప్రదర్శిస్తున్నారు. వారిని ఎవరైనా నిలదీసి ప్రశ్నిస్తే వారిపై భౌతిక దారులు చేస్తున్నారు.

**రాజకీయ నేతలకు బౌన్సర్లుగా మారుతున్న రౌడీషీటర్లు..**

నగరంలో కొందరు రౌడీషీటర్లు రాజకీయ నేతల చుట్టూ చేరి వారికి బోన్సర్లుగా మారుతున్నారు. కనీసం ఐదు నుంచి పది మంది వరకు నేర చరిత్ర కలిగిన వ్యక్తులు రాజకీయ నేతలు చుట్టూ ఉంటున్నారు. మరి కొందరు నేతలు ఆయా ప్రాంతాల్లో ఉన్న రౌడీ గ్యాంగులను అనేక ప్రలోభాలతో లొంగదిసుకొని తమ తమ స్వార్ధ అవసరాల కోసం వారిని విచ్చలవిడిగా వాడుకుంటున్నారు.రాజకీయ నేతల స్వార్ధ ఆలోచనలకు వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీస్ కేసుల్లో ఇరుక్కుకుంటున్నారు.

**అసాంఘిక కార్యకలాపాలు..**

నగరంలోని కొందరు రౌడీషీటర్లు పాత నేరస్తులుగా కలిసి పలు ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ రౌడీ గ్యాంగుల్లో చేరిన యువతను త్రాగుడు, మత్తు మందులకు,జూదం, వ్యభిచారాలకు బానిసగా మార్చి ఈ రౌడీ గ్యాంగ్ లీడర్లు వారి చేత దొంగతనాలు, స్మగ్లింగ్,గంజాయి వంటి మత్తు మందుల అమ్మకాలు, సఫారీలు తీసుకొని భౌతిక దాడులు చేయించడం, హత్యలకు పురిగొల్పడం వంటి పనులకు ప్రోత్సాహించి సమాజంలో నేరస్తులుగా ముద్ర వెయిస్తున్నారు. కొంతమంది రౌడీ గ్యాంగ్ లీడర్లు మూలంగా జైల్ పలు అవుతున్నారు.రౌడీ గ్యాంగుల మూలంగా కుటుంబాలకు దూరమై ఒకోసారి రహస్యంగా జీవించవలసిన పరిస్థితులు నెలకొంటాయి.

**ఆదిపత్యం కోసం హత్యలు ..**

కొన్ని ప్రాంతాలలో ఈ రౌడీ షీటర్ల గ్రూపుల మధ్య ఆదిపత్య పోరు కొనసాగుతుంది.కక్షలు,కార్పణ్యాలకు ఈ రౌడీ గ్యాంగుల్లో చేరిన యువత ఎప్పుడో ఒకసారి తమ ప్రాణాలను బలి తీసుకొనే పరిస్థితులు వంద శాతం ఉంది. కన్న తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను ఈ రౌడీ గ్యాంగుల్లో చేరిన యువత జీవిత గమ్యం తెలీక కన్నవారి ఆశలను నిరాశగా మారుస్తున్నారు. చివరకు గ్యాంగ్ వార్ లో ప్రాణాలు కోల్పోయి వారి తల్లిదండ్రులకు, తమ భార్య బిడ్డలకు తీవ్ర ఆగ్రహం గర్భశోకాన్ని మిగిలిస్తున్నారు. ఒకొక్కసారి ఈ రౌడీల గ్యాంగ్ వార్ లో కుటుంబసభ్యుల ప్రాణాలు కూడా పోతున్నాయి.

**పక్కా ప్రణాళికతో నేరాలు చేస్తున్న రౌడీ షీటర్లు..**

పోలీసులకు దొరక్కుండా నేరాలు చేసేందుకు పథకాలు వేసేవారు. తర్వాత వాళ్ళు అనుకున్నట్లుగా పోలీసుల కళ్ళు గప్పి నేరాలు చేయడం మొదలెట్టారు. పోలీసులు,చట్టాలు పట్ల రౌడీషీటర్లకు పూర్తి భయం కూడా పోయింది. ఒక పక్క పోలీసులు ఉక్కుపాదం మోపుతుంటే, మరోపక్క రౌడీ షీటర్లు పోలీసుకు దొరక్కుండా తాము చేయవలిసన నేరాలను చేసుకెళ్లిపోతున్నారు. దీంతో నిర్భయంగా కొట్లాటలకు,హత్యలకు బరితెగిస్తున్నారు. సమాజంలో పెద్ద మనుష్యులు గా చెలామణి అవుతున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు,నగరంలో మద్యం సిండికెట్లు,రియల్ వ్యాపారులు,ఫైనాన్షియర్ లు, పెద్ద స్థాయి వ్యాపారులు ఈ రౌడీ షీటర్లను తాము చేసే అసాంఘిక పనులకు వాడుకుంటున్నారు. ఈ బడాబాబుల అవసరాల కోసం సుఫారీలు తీసుకొని ప్రత్యర్థి వర్గాలు పై దాడులు,హత్యలు చేస్తున్నారు.ఇవన్నీ పోలీసులకు తెలిసినప్పటికీ రాజకీయ ఒత్తిడి వల్ల ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది.రౌడీ గ్యాంగులను పోలీసులు అరెస్టులు చేస్తే వెంటనే రాజకీయ వత్తిళ్ళు తీసుకువచ్చి రౌడీలను క్షణంలోను విడిపిస్తున్నారు.నేరాల్లో చిక్కుకున్న రౌడీషీటర్లకు న్యాయ సహాయం అందించడానికి బడాబాబులు న్యాయవాదులను ఏర్పాటు చేసి కోర్టు ఖర్చులు కూడా భరిస్తున్నారు.

**సరైన చర్యలు తీసుకోవాలి..**

విధి నిర్వహణలో తన మార్కు పాలన చూపిస్తున్న ప్రస్తుత విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ రౌడీషీటర్ల పై దృష్టి సారించి వారు చేస్తున్న నేరాలకు పెట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వీరిని కంట్రోల్ చేయడంలో ఉదాసీనత చూపించకుండా కఠినంగా వ్యవహరించాలని చెబుతున్నారు. ఈ రౌడీ షీటర్ల ఆగడాల పై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు. పోలీస్ చట్టాలను అతిక్రమించి,నేరాలకు పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పలు రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- జీఎస్డీపీ పెంపుకు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించాలని సీఎం సూచన
- సమావేశంలో యూరియా సరఫరాపై చర్చ

**విశాఖ సిటీ, సెప్టెంబరు 15, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధి, అధాయాలపై సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు కలక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాథమిక, పరిశ్రమ, సేవా రంగాలపై సమీక్ష జరిగింది. ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గించేటట్లు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రొత్సహకాలు ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.విధి విధానాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. యూరియా వాడని రైతులకు బస్తాకు రూ. 800 ప్రొత్సాహకం ఇస్తున్నట్లు ప్రకటించారు. పీఎం ప్రణామ్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. యూరియా కొరత లేదని అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు.

**నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ :** నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలి.అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలక్టర్స్ కు అదేశించారు. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకంగా ఉంది.పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుంది. దాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానం చేస్తే వారికి మంచి ఆదాయం వస్తుందన్నారు.

**ఇండ్ల స్థలాలు :**

అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు, రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆదేశించారు. అర్బన్ ప్రాంతాల్లో భూ లభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానాన్ని అవలంభించాలి.సెంట్ పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపకపోతే...ఆ భూమిని పరిశ్రమలకు కేటాయించాలన్నారు. సెంట్ పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపని లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త ఉచిత ఇళ్ల పట్టాల పథకంలో చోటు కల్పించండి.

**ఆక్వా కల్చర్ :**

ఏపీలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉందని ఈ రంగానికి రూ. 1.50పైసలకే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయంచేసినట్లు తెలిపారు.రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్-నాన్ జోన్ కింద విభజించారు. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి రూ. 1.50కు యూనిట్ విద్యుత్ అందివ్వాలి. ఆక్వా కల్చరును ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.పౌల్ట్రీ వేస్ట్ ఇష్టానుసారంగా పడేయకుండా చూసుకోవాలని అదేశించారు.

# పెదగదిలిలో దేవీ నవరాత్రుల ఉత్సవాల రాట

**ఆరిలోవ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాలు సంద ర్భంగా సోమ వారం రాట మహోత్సవం ఘనం గా నిర్వహించారు. జనసేన నాయకులు ధూళి రఘు సౌజన్య దంపతులు పూజా కార్యక్ర ˘మా లతో రాట మహోత్సవం నిర్వహించారు. ప్రతి ఏడాది దేవీ నవరాత్రులలో ఇక్కడ అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, మహిళలు గ్రామ పెద్దలు ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు.



# ప్రమోషన్ వద్దు.. ఉన్న సీటే ముద్దు..!

**మొదటిపేజీ తరువాయి**

వారు చెప్పిందే వేదం...

ఓ స్థాయి పదోన్నతి లభిస్తే చాలు.. ఆ కుర్చీ నుంచి కదిలేందుకు ససేమిరా అంటున్నారు. ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తూ.. అందులో లోటు పాట్లు, ఇతర విషయాలపై పూర్తి పట్టుసాధించి శాసిస్తున్నారు. ఉన్నతాధికారుల్ని సైతం ఏమార్చుతూ అవకతవకలకు పాల్పడుతున్నారు. ఎటు వైపు నుంచి కార్పొరేషన్‌కు ఆదాయం వస్తుంది, దాన్ని తమ జేబులకు ఎలా పంపించుకోవాలన్న అంశమే వీరి ప్రధాన వృత్తిగా మలచుకుంటున్నారు. మెకానికల్‌లో, నీటి సరఫరాలో అదే హోదాలో కొనసాగుతూ కాంట్రాక్టల విషయంలో చక్రం తిప్పుతున్నారు. దీర్ఘకాలంగా కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పబ్లిక్‌వర్క్సలోని ఓ ఇంజినీర్ ఆ విభాగంలో ఉన్న లొసుగుల్ని క్యాష్ చేసుకుంటున్నారు. టెండర్ల విషయంలో ఉన్నతాధికారుల్ని సైతం తప్పుదారి పట్టించి.. తాము చెప్పిందే వేదమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

పదోన్నతులు వదులుకుంటూ..?

ఎవరైనా ఉద్యోగికి పదోన్నతి వస్తే ఎగిరి గంతేస్తారు. ప్రమోషన్ వచ్చిన చోటికి ఆగమేఘాల మీద వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తారు. కానీ.. కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులు మాత్రం ప్రమోషన్ వచ్చినా పట్టించుకోరు. దాన్ని వదులుకొని జీవీఎంసీలోనే కొనసాగేందుకు లాబీయింగ్ చేస్తూ ప్రమోషన్‌ను సైతం రద్దు చేసుకుంటున్నారు. ప్రధాన కార్యాలయంలో ఒక అధికారికి ప్రమోషన్ వచ్చింది. వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లాల్సి ఉంది. కానీ.. అనారోగ్యం కారణాల సాకుతో ప్రమోషన్‌ను రద్దు చేయించుకొని కార్పొరేషన్‌లోనే కొనసాగుతున్న సంఘటనలు ఉన్నాయి. ఇంజినీర్‌కు బదిలీ అయితే.. ట్రాన్స్‌ఫర్ అయిన ప్రాంతానికి వెళ్లిన నెలరోజుల్లోనే తిరిగి ఇక్కడ పోస్టింగ్ సంపాదించుకుంటూ అదే కుర్చీకి అతుక్కుపోతున్నారు. ఈ తరహాలో ఐదుగురు ఇంజినీర్లు.. ట్రాన్స్‌ఫర్‌పై ఇలా వెళ్లి అలా తిరిగి వచ్చేశారు.

ఇలా కార్పొరేషన్‌లో ఎటు చూసినా.. తిష్టవేసిన అధికారులే ఇష్టారాజ్యంగా పనిచేస్తూ.. నిజాయితీగా పనిచేస్తున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చిన కమిషనర్ అయినా.. ఏళ్ల తరబడి తిష్టవేసిన ఉద్యోగుల జోన్లలో మార్పులు చేర్పులు చేపడతారని అంతా భావిస్తున్నారు.




### కలెక్టర్లు కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 15, మేజర్‌న్యూస్:** జిల్లాలో పశు సంపద, పువ్వులు, కూరగాయలు సాగు రంగాల అభివృద్ధికి ప్రోత్సాహాన్నందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆమె



పాల్గొని జిల్లా అభివృద్ధి నివేదికను తెలియజేసారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి ప్రతి ఇంటికి ఒకటి కంటే ఎక్కువ పశువులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. అందుకుగాను ఉత్తమ జాతి జీవాలను ఇతర రాష్ట్రాలనుండి కొనుగోలుకు లబ్ధిదారులకు ఋణములతోపాటు, సబ్సిడీలను అందించాలని కోరారు. విశాఖనగరం దగ్గరలో ఉన్నందున కూరగాయలు, పువ్వులకు విపరీతమైన డిమాండు ఉందని వాటి సాగుకు ఉత్సాహవంతులైన రైతులను గుర్తించడం జరిగిందని తెలిపారు. కూరగాయలు సాగు విస్తీర్ణం పెంచుటకు జిల్లాలో బిందుసేద్యం లక్ష్యాలు పెంచాలని, పువ్వులు (ఫ్లోరికల్చర్) సాగు పెంపొందించుటకు అవసరమైన ప్రోత్సాహకాలు, మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పశుసంవర్ధక, ఉద్యాన పంటలకు అధిక ప్రాధ్యానమివ్వాలన్నారు. పథకాలు క్షేత్రస్థాయిలో గ్రౌండింగు జరిగినప్పుడే వాటి ఫలితాలు వస్తాయని కావున పథకాలను క్షేత్రస్థాయిలో అమలయ్యేలా, గ్రౌండింగు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువ మంది పథకాలు ద్వారా లబ్ధిపొందేలా చూడాలన్నారు.

# మహిళల సాధికారతపై తిరుపతి జాతీయ సదస్సు విజయవంతం

**మహిళలకు సమాన హక్కులు కల్పించాలి - జాతీయ సదస్సు తీర్మానం**

**- మూడు సంవత్సరాల తరువాత ఇలాంటి సదస్సును అమరావతిలో నిర్వహిస్తాం - స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరుగుతున్న మహిళా సాధికారత జాతీయ సదస్సు రెండవ రోజు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా , రాజ్యసభ ఉప సభాపతి హరివంశ్ , ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఉప సభాపతి మయాన జకియా ఖానం , గౌరవ పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మహిళా–శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి అసెంబ్లీ ఉప సభాపతి శ్రీ రఘురామకృష్ణరాజు, దేశంలోని అన్ని రాష్ట్రాల కమిటీల అధ్యక్షులు, సభ్యులు, గౌరవనీయ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – రెండు రోజులపాటు జరిగిన మహిళా సాధికారతపై పార్లమెంటరీ మరియు శాసన కమిటీల మొదటి జాతీయ సదస్సు విజయవంతంగా పూర్తవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే మహిళలు ముందుకు రావాలని, వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు విద్యా రంగంలోను, సమాజ సేవలోను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, కమిటీల సభ్యులకు నమస్కారాలు తెలిపారు. రెండు రోజులపాటు విన్న ప్రసంగాలు, జరిగిన చర్చలు, పంచుకున్న అనుభవాలు మనకు కొత్త దిశ, కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయని, ఈ మంచి చర్చలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు. నందమూరి తారకరామారావు అప్పట్లోనే మహిళలకు పెద్దపీట వేశారని, పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు కల్పించారని గుర్తుచేశారు. రాజకీయాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 1983లో తాను తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికైనప్పుడు రాష్ట్రంలో మహిళా శాసనసభ్యులు లేరని, మహిళా పంచాయతీ అధ్యక్షులు లేరని పేర్కొన్నారు. కానీ నందమూరి తారకరామారావు గారు స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించారని, అదే విధంగా అన్ని రాష్ట్రాల్లోను జరగాలని అన్నారు.అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలన్న తీర్మానాన్ని ఆమోదించి అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో




22 మంది మహిళా శాసనసభ్యులు ఉన్నారని, శాసన మండలిలో కూడా మహిళా సభ్యులు ఉన్నారని తెలిపారు. మహిళలకు విద్యా, ఉపాధి, ఆర్థిక రంగాల్లో అవకాశాలు కల్పిస్తే ఏ రాష్ట్రం అయినా, ఏ జిల్లా అయినా అభివృద్ధి సాధిస్తుందని స్పష్టం చేశారు. సురక్షిత సమాజ నిర్మాణం మనమందరం కలసి సాధించాల్సిన లక్ష్యమని తెలిపారు. ఈ సదస్సు ద్వారా సాధికారత అనేది పార్టీలు, రాష్ట్రాలు, భాషలు, సరిహద్దులు అన్నిటికీ అతీతమని, ఇది జాతీయ లక్ష్యమని అన్నారు. మహిళా సాధికారతకు పునాది వేసిన దార్శనికులు అన్నగారు నందమూరి తారకరామారావు గారిని, ఆ దారిని మరింత బలపరిచిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని ఈ సందర్భంగా మరోసారి స్మరించుకున్నారు. "మహిళల శక్తే సమాజ ప్రగతి శక్తి. ఆ శక్తిని సరైన దిశలో వినియోగిస్తే దేశం మరింత బలపడుతుంది. ఈ సదస్సులో తీసుకున్న ఆలోచనలు, తీర్మానాలు పత్రాలలోనే కాకుండా ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు. ఈ చారిత్రక సమావేశం తిరుపతిలో విజయవంతంగా నిర్వహించబడటం గర్వకారణమని, ఇకపై ప్రతి ఏటా ఇలాంటి సదస్సులు జరగాలని ఆకాంక్షించారు. మూడు సంవత్సరాల తరువాత ఇలాంటి సదస్సును అమరావతిలో అన్ని హంగులతో నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేసిన అన్ని రాష్ట్రాల నుండి విచ్చేసిన గౌరవ సభ్యులకు, జిల్లా యంత్రాంగానికి, పోలీసు అధికారులకు, నిర్వాహకులకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్తి సహకారం అందించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మనమందరం కలసి నడిస్తే, మహిళల సాధికారత ఒక కల కాదు త్వరలోనే ఒక సత్యం అవుతుంది" అని ముగించారు.

## సర్వే నంబర్ 16లో పాకలు తొలగింపు



**సబ్బవరం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో గల వాగులు, గెడ్డలు, చెరువులు, స్మశాన వాటికలో, రస్తాలు, గయాళు, కొండ పోరంబోకు మొదలగు ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరగకుండా ప్రతిరోజు గ్రామాలలో ఎంక్వయిరీ చేసి రిపోర్టు సబ్మిట్ చేయవలసిందిగా తహసీల్దార్ వారు ఆదేశించి ఉన్నారు. అందులో భాగంగా ఎల్లుపి గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ ఎంక్వయిరీ చేయగా ఎల్లుప్పి గ్రామం సర్వేనెంబర్.16 విస్తీర్ణం 2.37 ఎకరాలు వాగు పోరంబోకు భూమి ఆక్రమణలు జరిగినట్లు గుర్తించడమైనదని, భారతదేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం వాగులు, చెరువులు అభ్యంతరకరమైన భూములు అయినందున ఆక్రమణలు జరగకుండా పరిరక్షించవలసిందిగా ఉత్తర్వులు జారీ కాబడి ఉన్నందున , సదరు ఎల్లుప్పి గ్రామం సర్వేనెంబర్.16- 2.37ఎకరాలు వాగు పోరంబోకు ఆక్రమణ గుర్తించి గుర్తించడమైనదని, భారతదేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గైడెన్స్ పాటిస్తూ అందులో భాగంగా ఎల్లుప్పి గ్రామం 16–విస్తీర్ణం. 2.37 ఎకరాలు వాగు పోరంబోకు ఆక్రమణ చేయుట నేరముగా పరిగణించి, ఆక్రమణ తొలగించ వలసిందిగా తహసీల్దార్ బి. చిన్నకృష్ణ సబ్బవరం వారు ఆదేశాలు జారీ చేశారు. సబ్బవరం మండలం రెవెన్యూ సిబ్బంది వెళ్లి అక్కడ ఉన్న పాకలను తొలగించారు. వాగు ఆక్రమణ తొలగించడం జరిగినది. సదరు ప్రభుత్వ భూమి పరిరక్షణ విషయములో రెవెన్యూ ఉద్యోగులు విధులు నిర్వహించవలసి ఉంటుందని వారి విధి నిర్వహణకు ఆటంకపడితే విధులు ఎలా నిర్వహిస్తాం. ప్రభుత్వ భూములు ఆక్రమణలు తొలగించు విషయములో ఆయా గ్రామస్తులు సహకరించాలని కోరారు. సబ్బవరం మండలంలో గల వాగులు, చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమణలు చేసిన వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

## మండలంలో ఎక్కడ చూసినా గ్రావెల్ మట్టి మాఫియా

**- ప్రకృతిని కాపడవలసిన అధికారులు మౌనంగా ఉండడం ఏమిటి అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**

**- ఆదివారం రాత్రి నరేంద్రపురం గ్రామంలో కొండని పెళ్లి చేసి గ్రావెల్ తరలించిన జనసేన నాయకులు అనుచరులు**

**- సుమారుగా 300 లోన్లు ట్రాక్టర్లు తరలించిన నాయకులు**







**అచ్యుతాపురం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో నరేంద్రపురం గ్రామంలో ఆదివారం రాత్రి విచ్చలవిడిగా కొండను తవ్వి సుమారుగా 300 లోన్లు గ్రావులను తరలించిన జనసేన నాయకులు అనుచరులు గ్రామంలో నిద్ర లేకుండా ప్రతిరోజు ఇబ్బందులు పెడుతున్నారని ఎవరైనా అడిగితే కేసులు పెడతామని గ్రామస్తులను బెదిరిస్తున్న గ్రావెల్ మాఫియా ఇకనైనా అధికారులు ప్రకృతిని కాపాడే విధంగా విధులు నిర్వహించే గ్రావెల్ మాఫియా పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా ఊరు సంపద పోతుంది మాకు రాత్రులు నిద్ర రావడం లేదు ఆ సౌండ్లతో పిల్లలు పెద్దలు నిద్ర రావడం లేదు కావున ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు అంటున్నారు.

## పిఏసిఎస్‌లు బలోపేతానికి కృషి చేస్తాం

**: డిసిసిబి చైర్మన్ కోన తాతారావు**

**పాయకరావుపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు నామవరం పిఏసిఎస్ లో రైతులతో జరిగిన ముఖా ముఖి కార్యక్రమంలో తెలియ



జేశారు. నామవరం పిఏసిఎస్ చైర్మన్ గెద్దం కన్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్,ఆప్కాబ్,నాబార్డ్ నిధుల ద్వారా ఆర్థిక సహకారం అందించి సహకార బ్యాంకులను మరింత బలోపేతం చేస్తామని,సొసైటీలను పటిష్టవంతం చెయ్యాలన్న మంచి ఆలోచనతో 98 సొసైటీలను పూర్తిగా కంప్యూటరీ కరణ చెయ్యడం జరిగిందన్నారు.వైకాపా హయంలో సొసైటీలు పూర్తిగా గాడి తప్పాయని,బినామీ పేర్లతో 53 కోట్లు రుణాలు పొందినట్లు గుర్తించామని,స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి రికవరీ చేస్తామని తెలిపారు.ఈ ఏడాది 3000 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నట్లు తెలిపారు.ఎరువులు కొరత ఉన్నట్లు వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని,85 శాతం మంది రైతులకు 25 లక్షల టన్నుల ఎరువులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఇదివరకు కొన్ని పంటలకు మాత్రమే క్రాప్ లోన్ ఇచ్చే వారిని ఇప్పుడు అన్ని పంటలకు క్రాప్ లోన్ ఇస్తున్నట్లు తెలిపారు. రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రుణాలకు సంబంధించిన పథకాలు,రాయితీలు,బీమా సౌకర్యాలు పై అవగాహన కల్పించారు అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గెద్దం చైతన్య, పిఏసిఎస్ డైరెక్టర్లు శ్రీ రంగం వీరభద్రరావు,పక్కుర్తి సూకరాజు,నామవరం సర్పంచ్ కురందాసు శివ,పల్లి దుర్గారావు రైతులు పాల్గొన్నారు.




## ఘనంగా ఇంజనీర్స్ డే



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** నగరంలో ఎస్వీఎన్ హోటల్‌లో వెల్ఫేర్ అసోసి యేషన్ ఆఫ్ లెసెన్డ్ టెక్నికల్ పర్సన్స్ (డబ్ల్యుఎల్ టిపి) ఆధ్వర్యంలో సోమ వారం ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయిత ఆదినారాయణ మాట్లాడుతూ నగర సుందరీకరణ, అభివృద్ధీకరణలో ఎల్‌టిపి పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.నాగేందర్, కార్యదర్శి ఆల్తి శ్రీనివాసరావు, కోశాధికారి బొమ్మాళి శ్రీనివాసరావు ఎల్‌టిపిలు పాల్గొన్నారు.

## ప్రమాదాన్ని తలపిస్తున్న విద్యుత్ తీగలు



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలోని కొల్లాయి వలస పంచాయితీ శివారు మత్స్యకార గ్రామమైన గ్రామంలో విద్యుత్ తీగల సమస్య లకు యమపాసాలుగా మారాయి. గ్రామాల్లో ఉన్న పురవీధులలో భవనాలను తాకుతూ విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో ఆయా భవంతు లకు చెందిన కుటుంబ సభ్యులు అరచేతిలో ప్రాణాలను పెట్టుకుంటూ కాలాన్ని వెల్లదీస్తున్నారు. విద్యుత్ తీగలు ఇంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్నప్పటికీ విద్యుత్ అధికార సిబ్బంది పట్టించుకోలేదంటూ మత్స్యకారులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గంగపుత్రులు కోరుతున్నారు.

## అందరి సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తా

### – జిల్లా నూతన ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా ఎస్పీగా ఎ.ఆర్.దామోదర్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – జిల్లా ఎస్పీగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం తనకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అంశాలకు ప్రాధాన్యత కల్పించి, అందరి సహకారం, సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తామన్నారు. జిల్లాలో గంజాయి నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, సైబరు నేరాల నియంత్రణ, రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. జిల్లాలో గతంలో 2019 సం. ఎన్నికల నిర్వహణలో పని చేసిన అనుభవం ఉందని, ఇక్కడ పరిస్థితుల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపడతామన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతామని, వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా చూస్తామన్నారు. జిల్లా ప్రజలు, నాయకులు, సోషల్ ఆర్గనైజేషన్స్, స్వచ్ఛంద సంస్థలు సహకారంతో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలను అందిస్తామని, అందుకు ప్రజలు, మీడియా ప్రతినిధులు తమవంతు సహకారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ కోరారు. జిల్లాలో ఎస్పీగా బాధ్యలు స్వీకరించేందుకు విచ్చేసిన ఎఆర్ దామోదర్ గార్కి అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, లీగల్ అడ్వయిజర్ వై.పరశురాం, పలువురు డిఎస్పీలు, సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు స్వాగతం పలికి, పుష్ప గుచ్ఛాలను, పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలిపల్లిలో దాహం కేకలు..

### – పది రోజులుగా నీటి కుళాయిలు బంద్
### – అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టని వైనం



**భోగాపురం, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** పది రోజులుగా ఆ గ్రామంలో తాగునీటి సమస్య వెంటాడుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. రెండు మూడు వీధులు మినహా ఇంటింటి కుళాయిలు పూర్తిగా రాకపోవడంతో ప్రజలు నానా అవస్థ చెందుతున్నారు. భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఈ పరిస్థితి గత కొద్ది రోజులుగా సమస్య తాండవిస్తోంది. సచివాలయం వద్ద ఉన్న ట్యాంక్ కు నీరు ఎక్కకపోవడంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు ముందుకు రాకపోవడానికి కారణం తెలీదు. తాడితూరు నుంచి రాజాపులోవ అక్కడ నుంచి పోలిపల్లి రావాల్సి ఉండగా సాంకేతిక లోపాన్ని గుర్తించడంలో అధికారుల విఫలత స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో గ్రామంలో సుమారుగా 300కు పైగా ఇంటింటి కుళాయిల నుంచి నీరు రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తాగునీటిని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై డిఈఈ వైకుంఠంనాయుడు వద్ద వివరణ కోరగా ఒకటి రెండు రోజుల్లో సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు.

## సుందరాడలో యూరియా పంపిణీపై తహసిల్దార్ ఆరా..!



**తెర్లాం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుసుమూరు సుందరాడ గ్రామ సచివాల పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలకు మొత్తం 24 టన్నుల యూరియా పంపిణీకి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కుసుమూరులో మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు ఒక్కొక్క రైతుకు ఒక్కొక్క యూరియా బస్తా వంతున విజయవంతంగా పంపిణీ చేశారు. అదేవిధంగా సుందరాడ ఆర్బికెలో వచ్చిన యూరియా రికార్డులను తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి యూరియా నిల్వలపైన ఆరా తీశారు. ఈ సందర్భంగా తాసిల్దారు హేమంత్ కుమార్ మాట్లాడుతూ వన్.బి కలిగి ఉన్న ప్రతి రైతుకు ఒక్కొక్క బస్తావంతన పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అతనితోపాటు గ్రామ సచివాలయ రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మెంటాడ మండలంలో గాలికుంటు వ్యాధికి టీకాలు




### – వైద్యాధికారి సతీష్ కుమార్

**మెంటాడ, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఈరోజు నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు దాదాపు నెల రోజులు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు చల్లపేట పశు వైద్యాధికారి సతీష్ కుమార్ మీసాల పేట మరియు గుర్ల తమ్మరాజుపేట కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం మండల లోనే ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. అలాగే గాలికుంటు వ్యాధి లక్షణాలు గురించి రైతులు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో నోటి నుంచి తీగల మాదిరిగా సొంగలు కారడం నోటి మధ్య పుండ్లు ఖాళీ గిట్టల మధ్య గాయాలు తీవ్రమైన జ్వరము నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. ఈ వ్యాధి కారణంగా పాడి ఆవులుకు పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడం పశువుల్లో పని సామర్థ్యం తగ్గిపోవడం అలాగే పాలు త్రాగే దూడలుకు ఈ వ్యాధి సోకితే అధికంగా మరణాలు సంభవించడం జరుగుతుందన్నారు. ఈ టీకాల వలన పశువులకు గాలి కుంటి వ్యాధి సోకకుండా నిరోధించవచ్చునని వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గకుండా కాపాడడం కోసం ఈ వైద్యాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని డాక్టర్ సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఆయనతోపాటు పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు టీకాలు వేయించండి : ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాల్లో పాడి పశువులకు టీకాలు వేయించాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు కోరారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశు వైద్య శిబిరాల ప్రచార గోడ పత్రికను పార్టీ కార్యాలయం లో కళా వెంకటరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 నుండి అక్టోబర్ 15 వరకు గ్రామాల వారీగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాలుగు నెలల వయసు నుండి అన్ని పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత టీకాలను వేయించాలన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో 50500 పశువులకు ప్రభుత్వ సహకారంతో టీకాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గవిడి నాగరాజు, ఆరతి సాహు, గోవింద్, పశువైద్యాధికారి సిహెచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# దుఖాణాలు తొలగింపుకు సహకరించాలి

**: తహాశీల్దార్ కళ్యాణ చక్రవర్తి**



**పలాస, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ రైల్వే ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణానికి సంభందించి మంగళవారం దుకాణాలు తొలిగించడం జరుగుతుందని అందుకు దుఖాణాల యాజమానులు ప్రతీ ఒక్కరూ తమకు సహకరించాలని పలాస తహాశీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి, కాశీబుగ్గ సి.ఐ.పి. సూర్యనారాయణ కోరారు,కాశీబుగ్గ రైల్వే వంతెన నిర్మాణ స్థలంలో ఉన్న దుఖాణాల యాజమానులతో సోమవారం వారు సమావేశం నిర్వహించారు.అనంతరం దుఖాణాల వద్దకు వెల్లి సుమారు 70 దుఖాణాలకు సంభందించిన విద్యుత్ కనక్షన్లను తొలగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అదేశాలు మేరకు ఆర్.ఓ.బి.పనులు వేగవంతం చేసే భాగంగా దుఖాణాలు తొలిగించి అక్కడ స్థలం చదునుచేసి సంభందిత కాంట్రాక్టర్ కు అప్పగించడం జరుగుతుందన్నారు.దీనికి దుఖాణాలు యాజమానులు అంతా సహకరించి కాశీబుగ్గ ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడానికి సహకరించాలని వారు కోరారు.




## ఘనంగా హిందీ, ఇంజనీరింగ్ దినోత్సవం





**ఎల్ ఎన్ పేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామం లోని మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో హిందీ దినోత్సవం (సెప్టెంబర్ 14), మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి (సెప్టెంబర్ 15) సందర్భంగా జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవం ను లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్‌బీదివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, సామాజిక వేత్త, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి,గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి లయన్. డాఎం.కె.మిశ్రో ఆధ్వర్యంలో నిర్వహించారు. సామాజిక వేత్త మరియు హిందీ ఉపాధ్యాయులు పెద్దకోట వెంకట్రావు మరియు లక్ష్మీ నర్సు పేట మరియు పరిసర ప్రాంతాలలో అనేక యంత్రాలను బాగుచేస్తూ పరిసర ప్రాంతాల్లో పేరొందిన మబగాపు సోమేశ్వర రావు లను శాలువా మరియు జ్ఞాపిక లతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు బి.రమాదేవిబీ గ్రామ రెవెన్యూ అధికారి రమణమ్మబీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ డి.లక్ష్మీనారయణబీ ఉపాధ్యాయులు ఎన్.రామారావుబీపి.లక్ష్మణ రావుబీ టి.ఉపేంద్ర మరియు విద్యార్థి-విద్యార్థినీలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని రెడ్డి ఇందిరకు సన్మానం



**హిరమండలం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్, కోరాడ కాలనీ లో పనిచేస్తున్న రెడ్డి ఇందిర కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా పాఠశాల వారు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కే.రాంబాబు , క్లస్టర్ హెచ్ఎం శ్రీ టీ.కేశవరావు లు సన్మాన కార్యక్రమానికి హాజరై తనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కే రాంబాబు మాట్లాడుతూ అవార్డు రావడం తో ఉపాధ్యాయుల్లో బాధ్యత పెంచుతుందని మంచి బోధన ద్వారా మరింత పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని సూచించారు. పాఠశాల హెచ్ఎం విజయభాస్కర్ సాహూ మిగిలిన ఉపాధ్యాయులు సిఆర్పి పి శ్రీదేవి, ధనుంజయలు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## అర్జీలు సత్వంమే పరిష్కరించాలి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**

**– 81 అర్జీలు స్వీకరణ**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** అర్జీలు సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ 17, గ్రామీణాభివృద్ధి శాఖ 26, పంచాయతీ రాజ్ 5, వ్యవసాయ శాఖ 2, ఎపిఈపీడిసియల్ 2, మున్సిపల్ కార్పొరేషన్ – 6, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ 6, వైద్య ఆరోగ్య శాఖ 2, స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ 2, ఆర్డబ్ల్యుఎస్ 2, జిల్లా విద్యాశాఖ 2, ఆర్ అండ్ బి – 1, హెూం – 1, సమగ్ర సర్వే అండ్ లాండ్ రికార్డులు, ఆర్ అండ్ బి, మెడికల్ ఎడ్యుకేషన్, కోఆపరేషన్ అండ్ కో ఆపరేటివ్, భూగర్భ గనుల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పశుసంవర్ధక శాఖ, పబ్లిక్ హెల్త్, కార్మిక శాఖ, నైపుణ్యాభివృద్ధి, సాంఘిక సంక్షేమ శాఖ, మెడికల్ ఎడ్యుకేషన్ సమస్యల పై ఒక్కొక్కటి చొప్పున 81అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. శ్రీకాకుళం జిల్లా లో ఒకవైపున అను విద్యుత్ కేంద్రం మరొకవైపున వెన్నెల వలస థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఇటువైపున కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో శ్రీకాకుళం జిల్లా అని కార్పొరేట్ కంపెనీలకు ముక్క ముక్కలుగా అప్పజెప్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి మెరుగు

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**




**నరసన్నపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** యువత నైపుణ్యాలు పెంచుకుంటే వారి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, నియోజకవర్గంలో యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. సోమవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో త్రెడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశ్రామిక శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల విస్తరణకు రూపొందించిన ర్యాంపు పథకం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం పరిశ్రమలు నెలకొల్పడానికి వీలుగా బ్యాంకు రుణాలు అందించే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు.

## కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో ప్రజల ఆస్తులను దోచేస్తున్నారు..




**మందస, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపెనీ ఆస్తులుగా ఎందుకు మార్చడానికి పూనుకుంటున్నారని కేంద్ర పౌరు విమానయాన శాఖ మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు మౌనం వీడి ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర. వెంకటరమణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాంద్ర. ప్రకాష్ రావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనారి .మోహన్ రావు. డిమాండ్ చేశారు. స్థానిక మందస మండలం బాహ డపల్లి లో బలవంతపు భూసేకరణ ఆపాలని కార్గో ఎయిర్పోర్ట్ రద్దు చేయాలని కోరుతూ కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర. వాసు ,జోగి.అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి కార్పొరేట్ కంపెనీల పక్షాన ఉంటారా. ప్రజల పక్షాన ఉంటారాఅని వారు ప్రశ్నించారు.కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో దోపిడీకి పాల్పడితే ప్రజలు ప్రతిఘటన తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలో ఢిల్లీ, బెంగళూరు, తమిళనాడు, కర్ణాటక ,విశాఖపట్నం మొదలగు రాష్ట్రాలలో ఏర్పాటుకు అనుబంధం గా కార్గో ఎయిర్పోర్టు ఉన్నాయని ఇక్కడ మాత్రం ప్రత్యేకంగా కార్గో ఎయిర్పోర్ట్ ఎవరీ ప్రయోజనాల కోసం నిర్మిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో ఎయిర్ పోర్టులకు అనుబంధంగా మాత్రమే కార్గో ఎయిర్పోర్ట్ లు ఉన్నాయని వారన్నారు. దేశంలోనే అతి పెద్ద ఎయిర్పోర్ట్ అయిన ఢిల్లీ కార్గో ఎయిర్పోర్ట్ కి 150 ఎకరాలు మాత్రమే ఉందని అన్నారు. ఇక్కడ కార్గో ఎయిర్పోర్ట్ కి 1400 ఎకరాలు అని చెపుతున్నప్పటికీ సుమారు మూడు వేల ఎకరాలు కొండలతో సహా ఎవరు ప్రయోజనాల కోసం కేటాయిస్తున్నారని వారు ప్రశ్నించారు.

# బీచ్‌లో వ్యర్థాలను నిత్యం తొలగించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం,సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్ : విశాఖ సాగర తీరం వెంబడి బీచ్ లో వ్యర్థాలు లేకుండా నిత్యం పరిశుభ్ర పరచడంతో పాటు బీచ్ స్వీపింగ్ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన నూతన బీచ్ స్వీపింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ సాగర తీరానికి పర్యాటకులు,సందర్శకులు ఎంతోమంది వస్తారని వారికి ఆహ్లాదం, ఆనందాన్ని అందించవలసిన బాధ్యత జీవీఎంసీ పై ఉందన్నారు. కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకు ఎక్కడ వ్యర్థాలు కనిపించకూడదని నిత్యం జోనల్ కమిషనర్ల పరిధిలో సాగర తీరంలోని బీచ్ లో వ్యర్థాలు లేకుండా బీచ్ స్వీపింగ్ యంత్రాలు విధులు నిర్వహించేలా ఆయా జోనల్ కమిషనర్లు పూర్తిగా సూక్ష్మ పరిశీలన చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్వీపింగ్ యంత్రాల పనితీరును నిత్యం పరిశీలించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్. వి. నరేష్ కుమార్ ను ఆదేశించారు. బీచ్ లో సందర్శకులు అధికంగా ఉన్న ప్రదేశాలలో వ్యర్థాలు అధికంగా ఉంటున్నందున ప్రస్తుతం ఉన్న 7 బీచ్ స్వీపింగ్ మిషన్లను కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి బీచ్ వరకు వ్యర్థాలను వెలికి తీసేందుకు విధులకు వినియోగించాలని, అందులో 3 యంత్రాలు రెండు షిఫ్టుల్లో విధులు నిర్వహించాలని, మిగిలిన 4 యంత్రాలు సింగిల్ షిఫ్ట్ లో పని చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీచ్ స్వీపింగ్ యంత్రాల పనితీరు, సిబ్బంది విధులు వారి హాజరు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బీచ్ లో ఎక్కడా పరిశుభ్రత కనిపించడం లేదని, విధి నిర్వహణలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని బీచ్ స్వీపింగ్ యంత్రాల నిర్వాహక ఏజెన్సీ ఫామ్ టెక్ ప్రతినిధిపై కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌర్ణమి, అమావాస్య రోజులలో ఆటుపోట్లు అధికంగా వచ్చిన సమయాలలో వ్యర్థాలు సముద్ర తీరం అధికంగా వెంబడి వస్తాయని , ఆయా సమయాలను గమనించి ముందస్తు ప్రణాళికలతో వ్యర్థాల సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఫామ్ టెక్ ప్రతినిధులను ఆదేశించారు. బీచ్ స్వీపింగ్ సమయాలలో అడ్డంకులు ఉన్నట్లయితే అవసరమగు చోట ర్యాంపులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి,సహాయక వైద్యాధికారులు బి ప్రసాదరావు, కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీరామ్మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పీజీఆర్ఎస్ కు 329 ఫిర్యాదులు

## వినతులు స్వీకరించిన డీఆర్వో భవానీ శంకర్

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్:** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 329 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పీజీఆర్ఎస్ లో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉప కలెక్టర్ శేషశైలజ, జీవీఎంసీ సిటీ ప్లానర్ ధనుంజయ రావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతుల్లో 92 రెవెన్యూకి సంబంధించి ఉండగా 88 జీవీఎంసీ, 25 పోలీసు విభాగానికి చెందినవి ఉన్నాయి. మరొక 124 వివిధ విభాగాల్లోని సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చాయి. గత మూడు వారాల నుంచి వస్తున్న మాదిరిగానే ఈ వారం కూడా పీజీఆర్ఎస్ కు ఫిర్యాదులు వచ్చాయి. వీటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు డీఆర్వో చెప్పారు. కార్య క్రమంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈపీడీసీఎల్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీ డీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీజీఎంలు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి విశ్వేశ్వరయ్య అందించిన సేవలు మరువలేనివని, ఆయన జీవితం ప్రతి ఇంజనీర్‌కు ఆదర్శమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇంజనీర్లు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, ఎస్.రాజాబాబు, బి.శ్రీదేవి తదితరులు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మురికివాడల నివాసాలను క్రమబద్ధీకరించాలి

## పీఓడబ్ల్యూ,యం ఎన్ ఎస్ ఎస్ డిమాండ్



**విశాఖ సిటీ, సెప్టెంబరు 15, మేజర్ న్యూస్:** ప్రభుత్వ అవసరాలకు చేరడు జాగ లేకుండా కబ్జారాయులు దర్జాగా కబ్జా చేస్తుంటే రెవెన్యూ వ్యవస్థ గుడ్లప్పగించి చూస్తుందని పిఓడబ్ల్యు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మి విమర్శించారు. నగరంలో నెలకొని ఉన్న పలు సమస్యలపై సోమవారం విశాఖపట్నం జిల్లా కలక్టర్ కార్యాలయం ముందు పిఓడబ్ల్యు,యం ఎన్ ఎస్ ఎస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ జీవీఎంసీ 51వ వార్డ్ మాదవధార సర్వే నెంబర్ 9లో ప్రభుత్వభూమిని జీరాయితీగా ప్రభుత్వ అధికారులే చూపించడం స్థానిక ప్రజలకు అచ్చర్యానికి గురిచేసిందన్నారు. ప్రభుత్వ భూమిని జిరాయిగా చూపడమే కాకుండా అక్రమనదారునికి జీవీఎంసీ అధికారులు పన్నులు వెయ్యడం పట్ల లక్ష్మి మండిపడ్డారు. వేసిన పన్నులను తక్షణమే రద్దు చేయాలని జిల్లా కలక్టర్, జీవీఎంసీ కమీషనర్లను ధర్నాలో పాల్గొన్న సభ్యులు డిమాండ్ చేశారు. జీవీఎంసీ పరిదిలో ఉన్న అన్ని మురికివాడలను నోటిఫై చేయాలని కోరారు. విశాఖ సిటీ స్మార్ట్ సిటీ గా రూపాంతరం చెందుతున్నా మురికివాడల దుస్థితి మారడం లేదన్నారు. ప్రత్యేక నిధులతో ప్రభుత్వం అభివృద్ధి చెయ్యాలని డిమాండ్ చేశారు. జి ఓ 30 ప్రకారం పేదల నివాసాలు క్రమబద్ధికరించాలని కోరారు. మురికి వాడల్లో ఒక్క శాతం నిధులు కూడా కేటాయించడం లేదని వాపోయారు. మురికివాడల్లో నివాసులకు భూయజమాన్య హక్కులతో ముడిపెట్టి అధికారులు కరెంట్ మీటర్లు, ఇంటిపన్నులు వెయ్యడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మురికివాడల నివాసుల సంక్షేమ సంఘం కన్వీనర్ ఈ.లక్ష్మి, కో కన్వీనర్ టి.రూపా, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు వెంకట లక్ష్మి, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వెంకటేశ్వర్లు, అరుణోదయ జిల్లా కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జన్యు రుగ్మతల బాధితులను ప్రత్యేక కేటగిరిలో చూడాలి



**విశాఖ సిటీ, సెప్టెంబర్15, మేజర్ న్యూస్:** జన్యుపరమైన రుగ్మతలు, కండరాల బలహీనతతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక కేటగిరీ గుర్తింపు ఆరోగ్య మద్దతు కోసం అమరావతి అరుదైన వ్యాధుల సంస్థ సోమవారం విశాఖపట్నం జిల్లా కలక్టర్ కార్యాలయంలో ఆభ్యర్థించారు. విశాఖపట్నం జిల్లాలో కండరాల బలహీనతతో బాధపడుతున్న రోగుల ఆందోళనలు మరియు అత్యవసర అవసరాలపై స్పందించాలని అమరావతి అరుదైన వ్యాధుల సంస్థ (ఎఆర్డిఓ) వినతి పత్రంలో కోరారు. ఈ వ్యాధి యొక్క ప్రగతిశీల స్వభావం కారణంగా ఈ రోగులు చాలా సవాలుతో కూడిన ఆరోగ్యం మరియు జీవన పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ రకమైన రోగులను ప్రత్యేక వర్గం కింద కవర్ చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. వారికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు సంక్షేమ సహాయాన్ని పొందడానికి సహాయంగా ఉంటుందన్నారు. రోగులు పూర్తిగా వీల్‌చైర్‌లపై మరియు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నుండి నిరంతర మద్దతుపై ఆధారపడి ఉంటారు. కుటుంబాలు ఫిజియోథెరపీ, జన్యు మందులు, పరికరాలు మరియు కేర్‌టేకర్ ఫీజులతో సహా అధిక వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్నాయి. ఆర్థోపెడిక్ హ్యాండిక్యాప్ కేటగిరీ కిందకు వస్తారు కాబట్టి, ప్రత్యేక కేటగిరీలో చేర్చకపోవడం వల్ల వారు ప్రభుత్వ పథకాలలో అవకాశాలను కోల్పోతున్నట్లు ఎఆర్డిఓ సంస్థ ప్రతినిధులు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ రోగులకు సరైన జన్యు పరీక్ష, కౌన్సెలింగ్ లేదా ప్రత్యేక క్లినిక్‌లు మరియు మందులు అందుబాటులో లేవన్నారు. ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయ ఆసుపత్రిలో కండరాల బలహీనత రోగులకు ప్రత్యేక సంరక్షణ కేంద్రాలు/వార్డుల ఏర్పాటుచేయాలన్నారు. ఫిజియోథెరపీ, పునరావాసం మరియు ఆర్థో–న్యూరో నిపుణుల సహాయాన్ని కాలానుగుణంగా తనిఖీలతో అందించాలని ఎఆర్డిఓ డిమాండ్ చేసింది.

## ప్రభుత్వ రోడ్డు ఆక్రమించి బారికేడ్లు పెట్టిన

# చిట్టీవలస గణేష్ థియేటర్ యాజమాన్యం



**తగరపువలస సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** చిట్టీవలస గణేష్ థియేటర్ యాజమాన్యం వారు నిర్వహిస్తున్న గణేష్ థియేటర్ ప్రహరీ గోడా అనుకుని మొక్కలు పెంచుకోవడం ఎత్తు గా గుట్టలు కట్టడం జరిగింది. సినిమా టైం అయ్యేంతవరకు సినిమా చూడటానికి వచ్చిన జనాలు వారి యొక్క మోటార్ బైక్ లు మరియు కార్లు రోడ్డు పై పెట్టడడం జరుగుతుంది. దీని వలన చుట్టూ ప్రక్కన ఉన్న షాప్స్, ఇల్లులు ఉన్నందున అక్కడ నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ సమస్యను జవీఎంసీ కమీషనర్ కు పిర్యాదు ఇవ్వటం జరిగింది. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# విమ్స్ లో రేపటి నుంచి స్వస్త్ నారీ శక్తి పరివార్ అభియాన్

**- మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు**

**- డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు**



ఆరిలోవ, సెప్టెంబర్15, మేజర్ న్యూస్ : విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు స్వస్త్ నారీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం నుంచి 15 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆ కార్యక్రమానికి సంబంధించిన హెల్ప్ డెస్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని విమ్స్ ఆస్పత్రి నందు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు క్యాన్సర్ కు సంబంధించిన వైద్య పరీక్షలు, షుగరు, బిపి, ఈ ఎన్ టి, కళ్ళు, ఊపిరితిత్తులు, అధిక బరువు వంటి సమస్యలతో బాధపడుతున్న మహిళలకు ఉచిత వైద్య పరీక్షల తో పాటు చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. అలాగే అవయవదానంపై అవగాహన, రక్తదాన శిబిరం, ఉచిత టీకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అవసరమైన మహిళలకు రక్తపరీక్షలతో పాటు, ఎక్స్రే రే, అల్ట్రా సౌండ్ స్కానింగ్ ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, ఆర్ఎంవో డాక్టర్ శిరీష , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీవీఎంసీ పీజీఆర్ఎస్ 111 వినతులు



విశాఖపట్నం సెప్టెంబరు 15: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 111 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి.రమణ మూర్తి, ఎస్.ఎస్.వర్మ లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 111 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 32, 3వ జోన్ కు 20, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 21, 6వ జోనుకు 09, 8వ జోన్ కు 09, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 02, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 13, పట్టణ ప్రణాళిక విభాగమునకు 51, ఇంజినీరింగు విభాగమునకు 28, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 111 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం అదనపు కమిషనర్లు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పి.వి.వి. సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, గోవిందరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, పిడి-యుసిడి పి.ప్రసన్నవాణి, డిపిఒ శాంతి కుమారి, డీసీపీలు హరిదాసు, మధుసూదనరావు, రామమోహన రావు, ఏసీపీ లు, సివిఒ డా.ఎల్.రాజా రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల గోడు అధికారులకు పట్టదా



విశాఖ సిటీ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్: విశాఖజిల్లాలో ఉన్న వికలాంగుల సమస్యల పై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పి ఓ డబ్యు పెడరేషన్ అధ్వర్యంలో సోమవారం వికలాంగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సర్టిఫికెట్లు, పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకం వంటి సమస్యలతో వికలాంగులు బాధపడుతున్నమని తెలిపారు. ప్రభుత్వం దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది వికలాంగులు ఉన్నట్లు చెప్పారు. చాలామందికి పెన్షన్లు తొలగించారని వారందరికీ సదరం సర్టిఫికెట్లు రీ వెరిఫికేషన్ జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. రీ వెరిఫికేషన్ పరీక్షలకు పిలుపు రాకపోవడం వల్ల వేలాది మంది వికలాంగులు భయాందోళనలో ఉన్నామన్నారు.ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ఒక్క కొత్త పెన్షన్ విడుదల చేయలేదన్నారు. సదరం సర్టిఫికెట్లు పొందినవారు పెన్షన్ కొరకు రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఎన్ టి ఆర్ భరోసా మెడికల్ పెన్షన్ పెంపు రూ.6000 వేలు పెన్షన్ పొందుతున్న పూర్తిస్థాయి వికలాంగులు 15000 రూపాయలకు పెంచాలని వారు కోరారు.

## జీవీఎంసీ ఇంజనీర్లను ఘనంగా సన్మానించిన నగర మేయర్



**విశాఖపట్నం సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్:** ఇంజనీర్లు దేశ ప్రగతికి పునాది వారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ఇంజనీర్లను డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరావు తో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ ప్రగతికి పునాది వంటి వారని, వారిని గౌరవించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో ఇంజనీర్ల పితామహుడు పండితుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 15న జాతీయ ఇంజనీర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. మోక్షగుండం భారతదేశంలో అనేక ఆనకట్టలు డ్యాములు వరద నియంత్రణ ప్రాజెక్టులు తాగునీటి పథకాలు పరిశ్రమలు చేపట్టారని ఆయన గొప్ప ఇంజనీర్ అని దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని మేయర్ కొనియాడారు అంతటి పేరు ప్రతిష్టలు మన ఇంజనీర్లు తీసుకువస్తారని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు దిలీప్, మురళీకృష్ణ లతోపాటు పలువురు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో రెవెన్యూ బోర్డులు ఏర్పాటు



**ఆనందపురం సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** ఇదివరకు మంగళవారం 2 తేదీన ఆదివారం 13 వ తేదీన ప్రచురించిన కథనాలకు అధికారులు స్పందించారు. ఆనందపురం మండలంలో రామవరం రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 1, 54, ప్రభుత్వ స్థలాల్లో మండల తాసిల్దార్ శ్రీనుబాబు ఆదేశాల మేరకు సోమవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ అవినాష్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వరహాలు, ఆధ్వర్యంలో రెవెన్యూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీను బాబు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించినట్లయితే చట్టపరంగా చర్యలు



అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ తెలిపారు.

## భారతి స్కూల్ లో వ్యాసరచన పోటీలు

**బహుమతులు అందజేసిన ఎంవి రావు**



ఆరిలోవ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : ఆరిలోవ కాలనీ లో గల భారతి ఇంగ్లీష్ మీడియం స్కూలు నందు హిందీ దివస్ సందర్భంగా సోమవారం విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ ఎంవి రావు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు, కరుణా టీచర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.ఇటువంటి పోటీలకు ప్రోత్సహించుటకు ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో గల నైపుణ్యత వెలికితీయటకే అని కరుణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ పర్యటన



**విశాఖ సిటీ, సెప్టెంబర్15, మేజర్ న్యూస్:** అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 17న విశాఖ నగరానికి రానున్నారు. విశాఖలో జరిగే పలు అధికారిక కార్యక్రమాలలో ఆయన వరుసగా హాజరుకానున్నారు.ఒకరోజు పర్యటన నిమిత్తం ఆయన విశాఖపట్నం చేరుకోనున్నారు.17న ఉదయం 10గంటలకు గుంటూరు జిల్లా, తాడేపల్లి నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి 11-15 గంటలకు బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుంటారు. అక్కడినుండి ఉదయం 11-25 గంటలకు ఆర్కే బీచ్ రోడ్డులో గల ఏ. యు. సాగరిక ఫంక్షన్ హాల్ చేరుకుని, ఉమెన్ అండ్ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి ఏ యూ కన్వెన్షన్ సెంటర్ లో ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించే స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 3 గంటలకు హోటల్ రాడిసన్ బ్లూ లో జరిగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మేట్ లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు బయలుదేరి 5-20 గంటలకు కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ కు చేరుకుని గుంటూరు జిల్లా, తాడేపల్లి బయలుదేరి వెళతారు.

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన..**

ఈనెల 17న విశాఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే ప్రాంతాలను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పర్యటించి బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు.

## టి ఎస్ వి ప్రసాదరావుకు బెస్ట్ హిందీ ప్రచారకునిగా అవార్డు



**భీమిలి రూరల్ సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి హిందీ భాషను బోధిస్తున్న టి.ఎస్.వి. ప్రసాద రావుకు బెస్ట్ హిందీ ప్రచారకుని అవార్డు లభించింది ఈ అవార్డును జె సి ఐ వైజాగ్ గ్రీన్ సిటీ స్వచ్ఛంద సంస్థ వారు ప్రిజం 110 జెసిఐ వారోత్సవాల్లో భాగంగా జాతీయ భాష అభివృద్ధికి సేవ చేస్తున్న వారిని గుర్తించి సన్మానించినట్లు టి.ఎస్.వి. ప్రసాదరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జాతీయ భాష అయిన హిందీని పాఠశాలలోని పిల్లలకు గత 25 సంవత్సరాల గా బోధిస్తూ మరియు దక్షిణ భారత హిందీ ప్రచార సభ ద్వారా జరిగే పరీక్షలు పరిచయ నుండి ప్రవీణ వరకు కట్టిస్తూ జాతీయ భాష అభివృద్ధికి కృషి చేస్తున్న తనను తన సేవలను గుర్తించి ఈరోజు జెసిఐ వైజాగ్ గ్రీన్ సిటీ వారు బెస్ట్ హిందీ ప్రచారికునిగా ఎంపిక చేయడం మరియు అవార్డుని ఇచ్చి సన్మానించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సునీత రెడ్డి ప్రాజెక్ట్ చైర్ పర్సన్ డి సుష్మ కార్యదర్శి కె నవ్యత మరియు సమస్త ఉద్యోగులు పాల్గొన్నారు.




## ప్రజాసమస్యలు ప్రజావేదికకు 42 వినతులు

– పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట, మేజర్ న్యూస్ :** ఐటీడీఏలో పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యలు ప్రజావేదికకు 42మంది గిరిజనులు తమస్యలు విన్నవించారు. యోగా పోస్ట్ ఇప్పించాలని, సబ్సిడీ రుణాలు, ఇండ్లుమేడపైన విద్యుత్ లైన్లు తొలగించాలని, వ్యవసాయ రుణాలు, గ్రామదేవత గుడికి సిసి రోడ్డు మంజూరు చేయాలని, పట్టాదారు పుస్తకాలు మంజూరు చేయాలని పీఓ కు వినతించారు. ఈ కార్యక్రమం ఏపిఓ చిన్న బాబు, డిడి అన్నదొర, ఈఈ రమాదేవి, డెప్యూటీ డిఈఓ రామ మోహన్ రావు, పిహెచ్ఓ వెంకటి గణేష్,సూపరెండెంట్ అప్పారావు పాల్గొన్నారు.

### ఇంటి స్థలాల దరఖాస్తులను

## పునఃపరిశీలించిన సబ్ కలెక్టర్

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన సబ్ కలెక్టర్ వైశాలి
- అర్హులకు ప్రభుత్వ పథకాలు అంతాయని భరోషా..



**మక్కువ,సెప్టెంబర్ 15(మేజర్ న్యూస్) :** ఇంటి స్థలాల కొరకు చేసుకున్న దరఖాస్తులను పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి పునః పరిశీలించారు. సోమవారం మన్యం జిల్లా మక్కువ మండలంలోని కవిరిపల్లి, వెంకట భైరి పురం, మక్కువ గ్రామానికి చెందిన కొందరు తమకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారు. అందులో వాస్తవాలను తెలుసుకొని, అర్హత గల దరఖాస్తులను పరిశీలించి నివేదిక సిద్ధం చేసే ప్రక్రియలో భాగంగా ఆమె క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో ఆమె మాట్లాడుతూ.. అర్హులకు తప్పకుండా సంక్షేమ ఫలాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని ఆమె గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో మక్కువ మండల తాహాసిల్దార్, కె.భరత్ కుమార్, గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సింహాచలం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కురుపాం ఎమ్మెల్యే



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్) :** తిరుపతిలో జరుగుతున్న చట్టసభల మహిళ సాధికార కమిటీల జాతీయ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎంఎల్ఏ తోయక జగదీశ్వరి సోమవారం కలియుగ అవతార పురుషుడు, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తోటి ఎమ్మెల్యేలు, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## సత్వరమే సమస్యలు పరిష్కారం కావాలి

– జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**పార్వతీపురం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా అందిన వినతులు సత్వరమే పరిష్కారం కావాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి పనికిరాదని అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డిలతో కలిసి జేసీ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,రెవెన్యూ,పౌర సరఫరాల సేవలు,గృహాల మంజూరు, పింఛన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూవివాదాలు తదితర సమస్యలకు పరిష్కారాన్ని కోరుతూ జేసీకి తమ అర్జీలను అందించారు.

ఉపాధి కొరకు జమ్మూ-కాశ్మీర్ వెళ్లి చిక్కుకున్న తన కుమారుడిని సురక్షితంగా వెనక్కి రప్పించాలని కోరుతూ పాచిపెంట మండలం ఏరెడ్లవలసకు చెందిన బద్నాన చిన్నమ్మ వినతి పత్రాన్ని అందించారు. పార్వతీపురం కొత్తవలస నుంచి రౌతు పారినాయుడు అర్జీని అందిస్తూ తనకు ఎటువంటి ఆధారం లేనందున పింఛను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 60 లీటర్ల నాటు సారా పట్టివేత.. ఒకరు అరెస్టు




**సీతానగరం సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** మండలం, నిడగల్లు పంచాయతీ, జగన్నాథపురం గ్రామంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం విజయవాడ టీం దారులు నిర్వహించారని సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి తెలిపారు ఈ మేరకు ఆమె మాట్లాడుతూ విజయవాడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్.సురేష్ తో పాటు సిబ్బంది కలిసి దాడులు చేసి పార్వతీపురం మండలం,బాలగుడబ గ్రామానికి చెందిన వండాన కిరణ్ అనే వ్యక్తి నుండి 60 లీటర్లు నాటు సారాయితో పట్టుకొని అరెస్ట్ చేసి, సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కి అప్ప చెప్పడం జరిగిందని . సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి బొబ్బిలి కోర్టు హాజరుపరచగా కోర్టు ఆదేశాల మేరకు సబ్ జైలు బొబ్బిలికి తరలించడం జరిగిందని తెలిపారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి

– ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



**సీతానగరం, సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ఏమేరకు మెరుగు పడుతుందో వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేయాలని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బూర్జ గ్రామంలో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అక్కడ నిర్వహించిన సంచార చికిత్సా శిబిరంలో రోగులకు చేపడుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. రక్తపోటు, మధుమేహం మొదలగు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి వైద్య సిబ్బంది చేపడుతున్న వైద్య పరీక్షలను ఆయన పరిశీలించారు.పరీక్షల నివేదికలను గమనించి, మందులు వినియోగిస్తున్న విధానం,ఆహార నియమాలు, జీవనశైలిపై వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ నెలా పరీక్షల నివేదికలను పరిశీలించి ఏమేరకు బిపి,షుగరు అదుపులో ఉంటున్నాయో వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. ఓపి మరియు ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వలు, వినియోగం ఎప్పటికపుడు చూసుకోవాలన్నారు. గ్రామంలో ఆరోగ్య సర్వేలు చేపడుతూ సకాలంలో వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, త్రాగునీటి పరీక్షలను ప్రతీ వారం నిర్వహించాలని సూచించారు.

## బాలబాలికల స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండలో పాలకొండ డివిజన్ స్థాయి బాలబాలికల స్కూల్ గేమ్స్ ఎంపిక కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యలో క్రీడలు కూడా ఒక భాగం అని, క్రీడలో విద్యార్థుల మానసి కొల్లాసానికి, శరీర దారుదానికి, దోహదపడతా యని, స్కూల్ గేమ్స్ పోటీలు పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయని, పోటీలు సహృదయపూర్వక వాతావరణంలో జరగాలని. ఆకాంక్షించారు.

పాలకొండ కేంద్రం లో ఒక గ్రీన్ ఫీల్డ్ స్టేడియం మంజూరుకు కూడా క్రీడా శాఖామంత్రిను కోరినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈసందర్భం గా వాలీబాల్ కోర్టు నందు గేమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నెన అప్పలనాయుడు, గంట సంతోష్, కోరికాన గంగునాయుడు,డివిజన్‌లో వున్న వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రక్త దానం మరో ప్రాణానికి భరోసా : పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్





**సీతంపేట సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఐటీడీఏ ఆధ్వర్యంలో పాల కొండ ఏరియా ఆసుపత్రి ద్వారా నిర్వ హించిన మెగా రక్తదాన శిబిరానికి గ్రామీణ యువత, కాలేజీ విద్యార్థులు స్పందించి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి 72 మంది హాజరవ్వగా 70 మంది నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చని అన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం లభించక గిరిజనులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిని అధిగమించడానికే ఈ రక్తదాన కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి పతకం మరియు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డిప్యూటీ డిఎంహెచ్‌వో కె.విజయపార్వతి, పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చిరంజీవి, ఇతర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ శరత్



**బొబ్బిలి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ బేబినాయన ఆదేశాలతో మున్సిపల్ ఛైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వ ఫైనాన్స్ నిధులు తో ప్రారంభమైన పనులు శంఖు స్థాపన చేయడం జరుగుతుందని చెప్పారు.

ఈ మేరకు 12వ వార్డు-దమ్మా వీధి గొల్లపల్లి యందు సి సి రోడ్డు నిర్మాణం చేయుటకు అంచనా వ్యయం 10:50 లక్షలు, 9 వ వార్డు-దేవాంగుల వీధి యందు సి.సి రోడ్డు నిర్మాణం అంచనా వ్యయం 4:17లక్షలు,11 వ వార్డు- గొల్లపల్లి యందు సి సి రోడ్డు చేయుటకు గాను అంచనా వ్యయం 3.00 లక్షలు తో శంఖుస్థాపన చేయుట జరిగింది. బొబ్బిలి పట్టణ అభివృద్ధికి ఆదివారం శంఖుస్థాపన చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్లు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కిరణ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వి. వి.ఎస్. ఎన్. గుప్తా వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జిలు, ఇతర వార్డు పెద్దలు మరియు టి.డి.పి నాయకులు హాజరయ్యారు.

## బాడంగి లో సహజ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్స్



**బాడంగి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** బాడంగి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్.వన్ వై. ఈశ్వరరావు ఆధ్వర్యంలో ముగడ యూనిట్‌కు చెందిన వారు సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఆకుకూరలు, కాయగూరలతో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆఫీసర్ శ్రీలత, ఏపిఎం రత్న కుమార్, మండల పంచాయితీ కార్యదర్శి సంఘం అధ్యక్షులు వై.సూర్య రావు, సీసీలు, సిబ్బంది, రైతులు, మహిళలు ఐసీఆర్‌పీలు హాజరయ్యారు. సహజ వ్యవసాయ పద్ధతులతో పండించిన ఉత్పత్తులను ప్రజలకు చేరువచేయడమే ఈ ప్రదర్శన ముఖ్యోద్దేశ్యం అని చెప్పారు కాయగూరలను అధికారులకు విక్రయించారు.

## నేటి నుంచి గాలికుంటు వ్యాధికి టీకాలు



**తెర్లాం సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వచ్చేనెల 15వ తేదీ వరకు దాదాపు నెల రోజులు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెర్లాం మండల పశువైద్యాధికారి డై.నరేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మండల లోనే ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. అలాగే గాలికుంటు వ్యాధి లక్షణాలు గురించి రైతులు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో నోటి నుంచి తీగల మాదిరిగా సొంగలు కారడం నోటి మధ్య పుండ్లు ఖాళీ గిట్టల మధ్య గాయాలు తీవ్రమైన జ్వరం నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. ఈ వ్యాధి కారణంగా పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడం పశువుల్లో పని సామర్థ్యం తగ్గిపోవడం అలాగే పాలు త్రాగే దూడలు అధికంగా మరణాలు సంభవించడం జరుగుతుందన్నారు. ఈ టీకాల వలన పశు వులకు గాలి కుంటి వ్యాధి సోకకుండా నిరోధించవచ్చునని వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గకుండా కాపాడడం కోసం ఈ వైద్యాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పశు వైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దివస్



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** ఘనంగా హిందీ దివస్ స్థానిక రామ భద్రపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "హిందీ దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు వి.గోపాల్‌నాయుడు మాట్లాడుతూ "భారతదేశం పర్యటించడానికి జాతీయ భాష హిందీని నేర్చుకోవాల్సిన దేనని" తెలిపారు. జ్యోతి ప్రకాశనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో హిందీ టీచర్స్ వి.విజయలక్ష్మి, బి.నళిని కుమారీలు కార్యక్రమాన్ని చక్కగా రూపొందించారు. వివిధ రాష్ట్రాల ప్రజల వేషధారణను సమైక్య భారతి గీతంగా రూపొందించి ప్రదర్శించారు. ఇది అందరి ఆదరణ పొందింది. దేశభక్తి గీతాలు, కృష్ణదేవరాయ నాటిక, శ్రీహరికోట స్కిట్, విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. హిందీలో ఎక్కువ బోధనోపకరణల ప్రదర్శనలు చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని శ్రీమతి దమయంతి, స్టాఫ్ సెక్రటరీ, శ్రీ ఆర్ ప్రభాకర్ రావు, శర్మ, సీనియర్ టీచర్ కె.దాలినాయుడు, చలపతి నాయుడు, పిడి డి.శ్రీదేవి, పి.ఈ.టి. రామారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హిందీ కార్యక్రమాలకు సహకర కళ్యాణి టీచర్‌ను అభినందించారు.

## ఇద్దరు రైతులకు ఒక్క యూరియా బస్తా మాత్రమే



**బాడంగి, సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్) :** ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం భీమవరం బొత్సవాని వలస సచివాలయం పరిధిలో తహసిల్దార్ కె.వరప్రసాద్, ఎం.ఏ.ఓ జి.సూర్య ప్రకాశ్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా సరఫరా చేపట్టారు. అయితే అందరికీ సమానంగా ఎరువులు అందించాలనే ఉద్దేశ్యంతో ఒక యూరియా బస్తాను ఇద్దరు రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ "పంట భూముల్లో సకాలంలో యూరియా వేయలేకపోవడం వల్ల పంట ఎదుగుదల ప్రభావితమవుతోంది" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక మరోవైపు, వ్యవసాయశాఖ అధికారులు నానో యూరియా వినియోగం వల్ల తక్కువ పెట్టుబడులతోనే ఆరోగ్యకరమైన అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే ఏది ఏమైనప్పటికీ, ప్రభుత్వం తక్షణం స్పందించి అవసరమైన ఎరువులను సరిపడా సకాలంలో అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

### - కారుణ్య ఫౌండేషన్ ఛైర్మన్ జెసి రాజు



**రామభద్రపురం, మేజర్‌న్యూస్ :** దేశ నిర్మాణం, అభివృద్ధి లో ఇంజనీర్ల పాత్ర కీలకం అని కారుణ్య ఫౌండేషన్ ఛైర్మన్ జెసి రాజు అన్నారు. సోమవారం నాయుడువలస సచివాలయంలో జాతీయ ఇంజనీర్ల దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచమే మెచ్చిన ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండ విశ్వేశ్వరయ్యకు నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను కొనియాడారు. అనంతరం నాయుడువలస సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్‌ను జెసి రాజు చేతులమీదుగా సచివాలయ సిబ్బందిదుస్సాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ ఇంజనీర్ల ప్రతిభా పాటవాల మీదే సమాజాభివృద్ధి ఆధారపడుతుందన్నారు. ఇంజనీరు లేకుంటే అభివృద్ధి, నిర్మాణం, నూతన ఆవిష్కరణలు లేవన్నారు. ఇంజనీర్లు చిత్తశు ద్ధితో సమాజానికి సేవలందించాలని హితవు పలికారు. కార్యక్రమంలో సెక్రటరీ రామ రాజు వెల్ఫేర్ అసిస్టెంట్ పి.రామకృష్ణ, మహిళా పోలీస్ మాలతి, ఏఎన్ఎమ్ భవాని, తదితరులు పాల్గొన్నారు.

## 17న ఆటో జిల్లా బందును జయప్రదం చేయండి : సిఐటియు



**బొబ్బిలి, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** శ్రీ బస్సులో కారణంగా రోడ్డును పడ్డ ఆటో డ్రైవర్స్‌కు ప్రత్యామ్నాయం కల్పించి 25000 ఇవ్వాలని కోరుతూ ఈ నెల 17న ఆటో డ్రైవర్లు అందరూ బంద్ చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 21, ఈ చలానా, ఆర్టీవో వేధింపులు, ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 17 ఆటోలు బంద్ చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు తెలిపారు. బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్‌లో ఆటో యూనియన్ నాయకులు బిటిఆర్ నాయకత్వంలో పోస్టర్ ఆవిష్కరించారు. నిరుద్యోగం పెరిగి ఉపాధి లేక సొంత ఉపాధితో బతుకుతున్న ఆటో కార్మికులకు ప్రభుత్వ విధానాలు కారణంగా వాళ్ల బ్రతుకులు మరింత దుర్భరంగా తయారయ్యింది. కేరళ తరహాలో ఆటో కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఈ నెల 17వ తారీకు ఉదయం తొమ్మిది గంటలకు బొబ్బిలిలో ఉన్న ఆటో కార్మికులందరూ ఆర్టీసీ కాంప్లెక్స్ దరి జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొవాలని తెలిపారు. ఈ పోస్టల్ ఆవిష్కరణలో మోహన్ ఎస్.గోపాల్ కార్మికులు పాల్గొన్నారు.

## పెంట ఉన్నత పాఠశాలలో హిందీ దివాస్ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు



**బొబ్బిలి, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** మండలంలోని పెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దివాస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు మరదాన చిన సత్యం మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనం,ఉపయోగాలు,ఉద్యోగావకాశాలు గురించి మాట్లాడారు. అనంతరం ముందుగా ప్రధానోపాధ్యాయుడు ఎం. వేణు గోపాల్ హిందీ భాష నేర్చుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు,అందరు టీచర్స్ పాల్గొన్నారు. విద్యార్థులు సంస్కృతి కార్యక్రమంలో భాగంగా నృత్యం,హిందీ గీతలు పాడి అందరినీ ఆనందింపజేశారు.

# మాధవమ్మ నిధులతో కొవ్వాడలో అభివృద్ధి పరుగులు



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** ఒకప్పుడు కనీస మౌలిక సదుపాయాలు కనుమరుగైన ఆ పంచాయితీ వీది వీధినా, చివరికి వ్యవసాయ పంట క్షేత్రాల్లో కూడా సిసి రహదారులు , డ్రైన్స్ నిర్మాణాలు చేపట్టడంతో ఆ పంచాయతీ జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోంది . ఆ పంచాయతీ యే అభివృద్ధికి కేరాఫ్ గా కొవ్వాడ పంచాయతీ అని చెప్పవచ్చును. గతంలో అరకొరగా ఉన్న సిసి రహదారులు అవి కూడా శిథిలావస్థకు చేరడంతో పంచాయతీలో ఉన్న ప్రధాన వీధులతో పాటు చిన్న చిన్న వీధులు, ప్రధాన రహదారిని కలుపుతూ ఉన్న చిన్నపాటి వీధుల కూడా సిసి రహదారులను నిర్మించాలన్నది స్థానిక సర్పంచ్, జనసేన యువనేత కోట్ల రఘు సంకల్పం. ఇందుకుగాను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నిధులతో పాటు సర్పంచ్ కోట్ల రఘు సొంత నిధులు కూడా జోడించి సీసీ రహదారులు డ్రైన్స్ మరింత విశాలంగా నిర్మాణాలను చేపట్టి పంచాయతీని ఆదర్శంగా యువ సర్పంచ్ రఘు తీర్చిదిద్దుతున్నారు. పంచాయతీ మొత్తం మీద నాలుగు కిలోమీటర్ల మేర సిసి రహదారులతోపాటు కాలువల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయి. అంతేకాకుండా పంచాయతీలో ఉన్న వీధి వీధితో పాటు చివరకు రైతుల అభిలాషమేరకు కల్లాలు, పంట పొలాల సైతం సీసీ రహదారులు, డ్రైన్స్ నిర్మాణాలు చేపట్టడంతో పంచాయతీ మొత్తం రెడ్ కార్పెట్ తివాచీలు పరిచినట్లుగా వీధులన్నీ మట్టి రోడ్లు లేని సిసి రహదారులుగా కొత్త హంగులతో సరికొత్త రహదారులుగా రూపురేఖలే మారిపోయయి. యువ సర్పంచ్ రఘు అడిగినదే తడువుగా ఎమ్మెల్యే మాధవమ్మ అక్షరాల రెండు కోట్ల మేర నిధులను సమకూర్చడం, ఈ నిధులే కాకుండా, అదనంగా కోట్ల రఘు సొంత నిధులను కూడా జోడించి రహదారులను మరింత విశాలంగా నిర్మాణాలను చేపట్టి పంచాయతీలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లాలన్న సిసి రహదారుల దర్శనమిస్తున్నాయి.

సిసి రహదారుల నిర్మాణాలను చేపట్టడం ఒక ఎత్తు అయితే నిర్మించిన రహదారులను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీలో ఉన్న ప్రతి ఒక్కరికి పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలను



సర్పంచ్ రఘు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పంచాయతీని ఆహ్లాదకరమైన వాతావరణం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ రఘు అవగాహన కల్పించడంతోపాటు గ్రామంలో ఉన్న వ్యర్థాలను ప్రత్యేక వాహనాల ద్వారా చెత్త సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సేకరించిన చెత్తను సంపద సృష్టించే కేంద్రానికి తరలించి, ఆ వ్యర్థాలను ఎరువులను తయారు చేస్తూ సేంద్రియ ఎరువులుగా రైతులు వినియోగించుకునేలా సర్పంచ్ చర్యలు చేపడుతున్నారు. దీనితో పంచాయతీ లో ఎక్కడ చూసినా నీచుకుంటలేని రహదారులతో పాటు ట్రైన్లు కూడా ఆహ్లాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఈ సీసీ రహదారులే కాకుండా ప్రీతీ సిసి రహదారికి సౌర విద్యుత్ దీపాలు, రహదారులకు ఇరువైపులా సిమెంట్ సోపాలన సైతం ఏర్పాటు చేస్తుండడంతో పంచాయతీ పురవీధులు రహదారులు సుంద్రీకరణగా కొంగొత్త ఆహ్లాదాన్ని తలపిస్తున్నాయి.

# జాతీయస్థాయిలో మెరిసిన రావాడ విద్యార్థి

## – మోడరన్ పెంటాతిలిన్ లేజర్ రన్ పోటీల్లో కాంస్య పతకం

**భోగాపురం, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** ఒకవైపు విద్యతో పాటు మరోవైపు క్రీడల్లోని రాణిస్తున్న ఆ పాఠశాల విద్యార్థులను అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భోగాపురం మండలం రావాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అమనాపు భీష్మ బీహార్ రాష్ట్రంలో జరిగిన పెంటాతిలిన్ లేజర్ రన్ పోటీల్లో తన సత్తా చాటాడు. ఈ పోటీల్లో జాతీయస్థాయిలో కాంస్య పతాకాన్ని సాధించి జిల్లాకు అత్యున్నతమైన గౌరవాన్ని సాధించాడు. ఈ విజయానికి కారకులైన వ్యాయామ ఉపాధ్యాయుడు నచ్చిరెడ్డి సూర్యనారాయణ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఏ. సూర్యనారాయణ, ఇన్చార్జి హెచ్ఎం బి.ఎస్. శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

## జేఎన్టీయూ ట్రిపుల్ఈ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జి.వి.డాక్టర్ వి.ఎస్.వకుల



**భోగాపురం, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, నేటి విద్యార్థులు వినూత్న ఆవిష్కరణలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేఎన్టీయూ ట్రిపుల్ఈ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జీవి డాక్టర్ వి.ఎస్. వకుల అన్నారు. సోమవారం మండలంలోని కౌలవాడ అవంతి రీసెర్చ్, టెక్నాలజికల్ అకాడమీలో ఇంజనీర్స్ డే దినోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వి.ఎస్.వకుల మాట్లాడుతూ డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన కేవలం గుర్తు చేసుకోవడానికే కాకుండా, ఆయన చూపిన మార్గంలో నడవడానికి ఒక మంచి అవకాశమన్నారు. విశ్వేశ్వరయ్య నీటి ఆరుదల రంగంలో చేసిన ప్రధానమైన పనులు వరద నియంత్రణ పద్ధతులు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ఆయన కృషిలో ప్రధానమైనవన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.గోవిందరావు, వైస్ ప్రిన్సిపాల్ కె.భాస్కర్ రావు, అవంతి కళాశాల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, కళాశాల ఏవో జి.అశోక్ కుమార్, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ఏ.వాసుదేవరావు వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం మొక్కల పంపిణీ



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలోని సారిపల్లి గ్రామానికి చెందిన పదోతరగతి విద్యార్థులు తమ స్నేహితుడు ఆల్తి కుమార్ గణపతి జ్ఞాపకార్థం మొక్కలు పంపిణీ చేశారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ఆల్తి కుమార్ గణపతి విజయనగరం రింగురోడ్డులో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో సదరు విద్యార్థి జ్ఞాపకార్థం స్నేహితులు గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. గ్రామస్తులు పెంచుకునే మొక్కల్లో తమ స్నేహితుడిని చూసుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో గణపతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మూల స్తంభాలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు మూల స్తంభాలు అని బొబ్బిలి ఎంపిడిఓ అల్లు భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి, సర్పంచ్‌లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు బాడంగి మండలాల నుంచి ఎంపిపి, ఆయా మండల సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో బాడంగి మండల ఎంపిడిఓ శంభంగి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆయా ఎంపిపి, సర్పంచ్‌లు అవగాహన తో పని చేయాలని చెప్పారు.

# నల్లబ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగులు విధులకు హాజరు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్15, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ( జెఎసి) ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మంగళవారం కూడా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతారని జెఎసి చైర్మన్ సురగాల లక్ష్మణ్ తెలిపారు.

విజయనగరం సర్కిల్ పరిధిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న సుమారు రెండు వేల మంది ఉద్యోగులు నల్లబ్యాడ్జీల ధరించి విధులకు హాజరయ్యారు. అలాగే 17,18 తేదీల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నాలు చేస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో 19,20 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు, 22 వ తేదీన జిల్లా కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు.

## ప్రజా స్వామ్య వాదులా?అరాచక వాదులా? : వైసీపీ నాయకులకు 'కళా' సూటి ప్రశ్న



**చీపురుపల్లి సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** వైసీపీ నాయకులు ప్రజా స్వామ్యవాదుల, అరాచక వాదుల అంటూ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ప్రశ్నించారు. సోమవారం చీపురుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య ప్రతిష్టను కాపాడే విధంగా అసంబ్లీ సమావేశాలకు వైసీపీ నాయకులు హాజరు కాకపోవడంపై కళా వెంకట రావు మండిపడ్డారు. ప్రజా స్వామ్యవాదులైతే విధిగా సమావేశాలకు హాజరవుతారన్నారు. సమావేశాలకు హాజరు కావాలని పలుమార్లు కోరినప్పటికి హాజరు కాకపోవడంతో వైసీపీ నాయకులు ఆరాచక వాదులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. 545 ఎంపీ స్థానాలున్న దేశంలో అప్పట్లో కేవలం 2 సీట్లు మాత్రమే బీజేపీ కి దక్కిందని, ఆ సమయంలో అటల్ బీహారి వాజ్‌పాయ్ పార్లమెంట్ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించే వారని గుర్తు చేశారు. అప్పుడు 2 సీట్లు వచ్చిన బిజెపి కి 3 దపాలుగా ప్రజలు అధికారాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ అండ్ కో నాయకులు విధ్వంశానికి ఆలోచనలు చేయడంతో రాజకీయాల్లో రానించలేకపోతున్నారని ఆరోపించారు. జగన్ తో పాటు బొత్స సత్యనారాయణ, పేర్ని నానీ, అంబటి రాంబాబు తదితర నాయకులు విద్వాంశానికి, ఆరాచకానికి ఆజ్యం పోస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి గాని, జిల్లాకు గాని, కనీసం సొంత గ్రామానికైనా ఏ పనైనా చేయగలిగారాని ప్రశ్నించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.33 వేల కోట్ల బకాయిలు ఇవ్వలేదని ఆ సొమ్ము ఏమి చేసారో చెప్పాలని కళా వెంకట రావు డిమాండ్ చేశారు.

# మండల సర్వసభ్య సమావేశంలో యూరియా కొరతపై సభ్యులు ఆందోళన





**రామభద్రపురం, సెప్టెంబరు 15 (మేజర్ న్యూస్) :** మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. మండల సర్వసభ్య సమావేశం సోమవారం మండల అధ్యక్షులు చొక్కావు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 4 ఎకరాలు విస్తీర్ణం ఉన్న రైతులకు కూడా ఒక్క బస్తా దొరకకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. వ్యవసాయాధికారులు ముందస్తు ప్రణాళికలు చేయ కపోవడంతో యూరియా కొరత రైతులను వేధిస్తోందని అన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరతపై నివారణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై వ్యవసాయాధికారి అమరా శివ మాట్లాడుతూ రైతులు ముందస్తుగా యూరియా నిల్వలు చేయడంతో ఈ సమస్య ఏర్పడిందని, నానో యూరియాపై రైతులు దృష్టిసారించడం వలన ఈ ఇబ్బందులు ఉండవని తెలిపారు. నానో యూరియాపై ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మండలంలో ఇప్పటివరకు 416 టన్నుల యూరియా, 128 టన్నుల డీఏపీ పంపిణీ చేశామన్నారు. ఇప్పటికైనా రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. అలాగే ఈ- పంట నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. అతివృష్టి, అనావృష్టివలన పంటలను కోల్పోయిన రైతులకు ఈ- పంట నమోదు వలన ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమలప్రసాద్ మాట్లాడ తూ ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఇందులో భాగంగా అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలలో విద్యా బోధన జరుగుతోందని, దీనివలన మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఐసీడీఎస్ పీవో వరహాలమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో బరువు తగ్గిన పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, దీని కోసం పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రామభద్రపురం ఎంపిటీసీ భవిరెడ్డి చంద్ర మాట్లాడుతూ కనిమెరక వీధిలో 2 అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేదని తెలిపారు. తారాపురం గ్రామంలో అంగన్వాడీ-2కు సొంత భవనం లేకపోవడంతో పిల్లలు అవస్థలు పడుతున్నారని ఎంపిటీసీ ప్రతినిధి బెవర చిన్నారావు తెలిపారు. మామిడివలసలో మంచినీటి పైపులైన్లు పూర్తిగా పాడైపోయాయని, దీనివలన తాగునీటికి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ మూడడ్డ అప్పలనాయుడు తెలిపారు. రావివలస గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఉందని సర్పంచ్ కే. కుమారి సభ దృష్టికి తీసుక ఎవచ్చారు. అదే విధంగా తారాపురం గ్రామంలో కూడా మూడు విధుల్లో తాగునీటి సమస్య ఉందన్నారు. హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ మాట్లాడుతూ పక్కా ఇళ్లు మంజూరుకు దరఖాసులు కోరుతున్నామన్నారు. ట్రాన్స్కో ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో 24 గంటలు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రొంపల్లి, వంగపండువలస గ్రామాల్లో కూడా విద్యుత్ స్తంభాలు మార్చాలని రాంపల్లి ఎంపిటీసీ భవిరెడ్డి శంకరరావు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, ఎం సీడీవో రత్నం, ఆరికతోట పశు వైద్యాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ జయంతి రాష్ట్ర ఉత్సవంగా జరగాలి : భీశెట్టి



**బొబ్బిలి, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** సమాజంలోని సామాజిక మార్పుకోసం తన పదునైన రచనలతో ప్రజా చైతన్యం కోసం కృషి చేసిన మహా కవి గురజాడ అప్పారావు జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండగలా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు(బేబినాయన) ని కోరారు. సోమవారం పౌరవేదిక బృందం తో కలిసి వినతిపత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రముఖుల జయంతి,వర్ధంతి లను రాష్ట్ర ప్రభుత్వం వేడుకలుగా చేసే లిస్టులో లేదని జీఓ నెంబర్ 689 తేదీ 10-4-2025 న విడుదల చేసిన ఈ జీఓ లో గురజాడ అప్పారావు పేరు లేకపోవడంతో గురజాడ అభిమానులు, జిల్లా ప్రజలు ఆవేదన చెందుతున్నారని భీశెట్టి అన్నారు,సెప్టెంబర్ 21 ఆదివారం జరగనున్న గురజాడ అప్పారావు 163 వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవం లా నిర్వహించాలని జిల్లా లోని ఎమ్మెల్యేలకు,మంత్రి కొండపల్లి కి నివేదికను అందిస్తామని,ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈనెల17 న బుధవారం విజయనగరం లో గురజాడ అప్పారావు విగ్రహం వద్ద దీక్ష చేపడతామని ప్రకటించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో పౌరవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పిడకల ప్రభాకరరావు, ఇప్పలవలస గోపి,తుమ్మగంటి రామ్మోహన్ రావు,తాత్రాజు రాజారావు,బోర రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ....
## డీఎస్సీ భౌతిక శాస్త్రంలో రాష్ట్రంలో ప్రథమ స్థానం

### - దత్తిరాజేరు మండల వాసికి ప్రత్యేక గుర్తింపు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ఫలితాలలో విజయనగరం జిల్లా , దత్తిరాజేరు మండలం, గాడసాం గ్రామానికి చెందిన కడగల భవాని టీజీటీ ప్రత్యేక భౌతిక శాస్త్ర విభాగంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. సోమవారం విద్యాశాఖ డీఎస్సీ ఫైనల్ సెలక్షన్ జాబితా విడుదల చేయగా రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలవడం చాలా సంతోషకరమని తమ అభిప్రాయాన్ని పత్రిక ముఖ్యంగా తెలియజేయడం జరిగింది. ఈమె ప్రస్తుతం మరడాం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ డీఎస్సీ పోటీ పరీక్ష ఫలితాల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించడం పలువురికి ఆదర్శప్రాయం. భర్త సత్యనారాయణ దత్తిరాజేరు మండలంలో సిఆర్పి గా విధులు నిర్వహిస్తూ తనను ప్రోత్సహించారని, అలాగే తల్లిదండ్రులు, అత్త, మామయ్యలు , పూర్తి సహకారం అందించడంతో తను ఫలితాన్ని సాధించగలిగానన్నారు. పుట్టినిల్లు గజపతినగరం మండలం, మధుపాడు గ్రామం, మెట్టినిల్లు గడసాం గ్రామస్తులు, అలాగే పలువురు సచివాలయ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు : డాక్టర్ అనిల్



**లక్క వరపు కోట సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్( ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్ మరియు సేవా కార్యక్రమము నిర్వహించ వలసినదిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగినది.అని ఎల్ కోట పి ఎచ్ సి డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు సోమవారం ఎల్ కోట పి ఎచ్ సి లో సిబ్బంది తో ఈ శిబిరాల నిర్వహణ పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసారు ఈ సందర్బంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యం తో ప్రణాళికలు సిద్దం చేయడమే ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడం ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.

## సమయపాలన లేని విధుల నుంచి విముక్తి కల్పించాలి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధుల నుంచి విముక్తి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం విజయనగరం జిల్లా గ్రామ వార్డు సచివాలయాల స్పెషల్ ఆఫీసర్ రోజా రాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక ప్రతినిధులు రమేష్, ప్రేమ్ సాయి మాట్లాడుతూ ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నందున ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు, ఇతర పనుల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృశాఖకు అప్పగించాలని, ఇంటింటికి వెళ్లి సర్వే చేసే విధుల నుంచి విముక్తి కల్పించాలని వారు కోరారు. అలాగే నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఆరేళ్లు ఒకే క్యాడర్ లో సర్వీస్ చేసిన వారికి ఎఎఎస్ ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని చెప్పారు. అలాగే మరికొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించాలని వారు కోరారు.

## హెచ్ఐవి, మత్తు పదార్థాలపై విస్తృత ప్రచారం



**తెర్లాం సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** సమగ్ర ఐ ఈ సి ప్రచార రథం -2025 ద్వారా చీపురు పల్లి ఏ.పి. (సాక్స్) వారి ఆదేశాల మేరకు చైతన్య భారత (ఎన్.జి.వో.) అధ్వర్యంలో హెచ్.ఐ.వి. మత్తు పదార్థాలు పై విస్తృత ప్రచారం చేశారు. సోమవారం స్థానిక వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. చీపురు పల్లి డి.ఎం. &హెచ్. ఓ బృందం సయంక్తంగా నిర్వహించారు. కార్య క్రమంలో వారితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి రావు ఎం.ఎస్.ఎస్. పి.వో.టి టి.రామారావు ఇంగ్లీష్ లెక్చరర్ ఎస్.ఎస్. నాయుడు ఎం.ఎస్.ఎస్. వాలింటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులంతా ఉద్యమానికి సిద్ధం కావాలి

### - ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ పిలుపు



**భోగాపురం, సెప్టెంబర్ 15: మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులు ఏపీ సచివాలయ ఉద్యోగుల సమస్యలు త్వరలోనే పరిష్కారం కానున్నాయన్నారు. సోమవారం భోగాపురంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 6 గంటలకే పంచాయతీ కార్యదర్శుల విధుల్లో హాజరవ్వడం అనేది తీవ్రంగా ఖండిస్తున్నామని, వీడితోపాటు తమ దృష్టికి వచ్చిన అనేక సమస్యలను పరిష్కరించేందుకు కార్యాచరణ చేపడుతున్నామన్నారు. ఈనెల 18న ఏపీ ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీ కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పి.ఆర్.సి, ఐ.ఆర్, డిఏల వంటివి పెండింగ్‌లో ఉన్నాయని పలు సమస్యల పరిస్కారానికి ఉద్యోగులు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు నీచ్చారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిస్కారములో ఏ.పి. ఎన్.జి.ఓ సంఘము ముందంజలో ఉందన్నారు. భోగాపురం తాలూకా అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు మాట్లా డుతూ ఉద్యోగులు ఐక్యతతో ఉన్నప్పుడే సమస్యలు పరిష్కరించుకోగలమని తెలిపారు. ఉద్యోగుల కార్యదర్శుల ప్రతినిధులు అచ్యుతరావు, రమణమ్మ మండల ఏఓ కామేశ్వరావు, ఉద్యోగుల సమస్యలు పై మాట్లాడారు. కె. చిన్నారావు, బి.లక్ష్మణ్ పట్టణ సంఘం కార్యదర్శి ఆందకుమార్, మండలంలో ఉద్యోగులు పాల్గొన్నారు.. కార్యక్రమ అనంతరం ఏ. పి. ఎన్. జి. ఓ సభ్యత్వ నమోదును ఉద్యోగులకు అందజేశారు.

# అనుమతులు అనే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలి



పార్వతీపురం, సెప్టెంబర్ 15బీమేజర్ న్యూస్ : పార్వతీపురం మండలం,నర్సిపురం పంచాయతీ, హెచ్.కారాడవలస గ్రామ సమీపంలో పెదబొండపల్లి రెవెన్యూ పరిధిలోని "ఎలుగుల మెట్ట" కొండ పై ఎటువంటి క్వారీ, గ్రానైట్ తవ్వకాలు అనే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలని వామపక్షాల,రైతు కూలీ, గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు, సమీప గ్రామాల యువకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమీప గ్రామాల ప్రజల బ్రతుకులు, భవిష్యత్తు నాశనం చేసే ఎటువంటి తవ్వకాలు వద్దని కోరారు. వ్యవసాయం, పర్యావరణానికి, త్రాగునీరు, ఆరోగ్యం,పశు పోషణ లేకుండా చేసే ఎటువంటి తవ్వకాలకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. నాయకులు ఆర్ వి ఎస్ కుమార్, (సీపీఐ)శ్రీను నాయుడు,(రైతు కూలీ సంఘం)పోలా రమణి,(ప్రగతి శీల మహిళా సంఘం)పాలక రంజిత్ కుమార్,(గిరిజన సంక్షేమ సంఘం)కొల్లి సాంబమూర్తి,(సీపీఎం) బుడిత అప్పల నాయుడు,(ఏపీ రైతు సంఘం)పి.సంగం(సీపీఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ) వంగల దాలి నాయుడు,(కాంగ్రెస్) సింహాద్రి కిరణ్ (ఏ ఐ వై ఎఫ్) సమీప గ్రామాల యువకులు పి.గంగరాజు,పి.సంతోష్ కుమార్,డి.పృథ్వీ నాయుడు,ఎ.రాజేష్, ఆర్.అప్పల నాయుడు, కె.సీతారం, వై.వెకటేష్, డి.ప్రశాంత్ నీ.సూధాకర్,నీ.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**– రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) – గాలి కుంటువ్యాధి టీకా కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ మహేష్**
**– జనసేనపార్టీ కన్వీనర్ బోను శివ, టిడిపి నాయకులు నగిరెడ్డి సింహాచలంనాయుడు**

గరుగుబిల్లి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్:జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగముగా రైతులు తమ పశువులకు విధిగా గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు.మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము ను సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని ఈమేరకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల ను రైతులు విధిగా పశువులకు వేయించాలని కోరారు.మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ మాట్లాడుతూ పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించడం వల్ల ఎంతో ఉపయోగమని ఈమేరకు రైతులు ఈకార్య క్రమాన్ని సద్వినియోగం



చేసుకోవా లని కోరారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నగిరెడ్డి సింహాచలంనాయుడు మాట్లాడుతూ పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం వల్ల పాడి పశువుల్లో వ్యాధి ఆశించకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రంగస్థల నటులు గంట సీతారాంకు ఘన సన్మానం

**– శ్రీవాణి ఆర్ట్సాధ్వర్యంలో సీతారాంకు ఘన సత్కారం – నాటక రంగమే తన ఊపిరిగా భావించిన సీతారాంనాయుడు**
**– సన్మానించిన డాక్టర్ పి జె నాయుడు,చినతిరుపతిరావు, శ్రీనివాసరావులు – కళారంగంలో మేటి అయిన సీతారాంకు కళాభిమానుల ప్రశంసలు**





గరుగుబిల్లి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : పార్వతీపురం లైన్స్ క్లబ్ సౌజన్యంతో శ్రీవాణీ ఆర్ట్స్ 12వ వార్షికోత్సవం సందర్భంగా నాటక రంగమే తన ఊపిరిగా భావించిన ప్రముఖ రంగస్థలం నటులు గంట సీతారాంనాయుడును ఘనంగా సన్మానించారు. ఈమేరకు మండల పరిధిలోని రావివలస గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థలం నటులు గంట సీతారామునాయుడు సేవల ను గుర్తించిన పార్వతీపురం శ్రీవాణీ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మరి యు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ పి జె నాయుడు,గులిపల్లి చినతిరుపతిరావు, వేమల శ్రీనివాస రావు, దుప్పాడ పాపినాయుడు తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీవాణీ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి జె నాయుడు మాట్లాడుతూ పార్వతీ పురం శ్రీవాణి ఆర్ట్స్ 12వ వార్షికోత్స వం సందర్భంగా ఉత్తరాంధ్ర స్థాయిలో పౌరాణిక పద్య ఏకపాత్రాభినయ%శీ% పోటీలను లైన్స్ కళ్యాణమండపంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈనేపద్యంలో రంగస్థలంలో చక్కని ప్రతిభ కనబరిచిన కళాకారు లను గుర్తించి సన్మానం చేయడం జరిగిం దన్నారు.ఇందులో భాగంగా గరుగు బిల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన గంట సీతారామునాయుడు కు కలపై ఉన్న మక్కువతో గడిచిన 35 సంవత్సరాల నుండి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చుతూ పౌరా ణిక నాటక రంగంలో పలు పాత్రలలో తనదైన ప్రతిభ కన బరిచి పలువురు మన్ననలు పొందారన్నారు. గులిపల్లి చినతిరుపతిరావు మాట్లాడుతూ కళా రంగామే తన ఊపిరిగా భావించి న గంట సీతారామునాయుడు కళా భిమానులతో ఎన్నో సన్మానాలు, సత్కారాలు, జరిపించుకున్నారన్నారు. సీతారామునాయుడు ప్రతిభను గుర్తించి శ్రీవాణీ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం పట్ల గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

# సీతానగరంలో గ్రాస్ రూట్స్ టేక్ హెూల్డర్స్ ట్రైనింగ్ పోగ్రాం



**సీతానగరం సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** మండలం మహిళా వెల్ఫేర్ సొసైటీ వారి కార్యాలయం లో రెడ్ అలర్ట్ పై ఛాయిస్ ఫౌండేషన్ మరియు మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈఓ పద్మావతి ఆధ్వర్యంలో గ్రాస్ రూట్స్ టేక్ హెూల్డర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యంగా బాల్య వివాహాలు నిర్మూలన. అక్రమ రవాణా నిర్మూలన. అసంఘటిత కార్యక్రమాలపై నిర్మూలన. వరకట్న వేధింపు నిర్మూలన. పలు అంశాల పైన అవగాహన కార్యక్రమంతో పాటు ప్రతి గ్రామంలో నలుగురు కార్యకర్తలను గుర్తించి మానవ అక్రమ రవాణా నిర్మూలనపై బాధ్యతలు అప్పగించడం జరిగింది. ముఖ్యంగా నోడల్ టీచర్. కమ్యూనిటీ లీడర్. గ్రామ మిత్ర. రక్షక్ ఇలా ప్రతి గ్రామాల్లో సురక్షిత గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు సునీత. సుజాత. మహిళా పోలీస్ సుజాత. గ్రామస్తులతో పాటు కొంతమంది యువత హాజరవడం జరిగింది.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేయించాలి

**– రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు**
**– రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**– రైతులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని రైతులు సద్వినీ యోగం చేసుకోవాలని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు.మండ ల పరిధిలోని నాగూరు గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమ మును సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కొప్పుల వెలమ సంక్షే మ%శీ% మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు మాట్లాడుతూ పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందన్నారు.రైతు సంక్షేమ మే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.టీకాలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.నాగూరు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకా ఒక్కటే మార్గమని ఈమేరకు రైతులు తమ పశువులకు విధిగా టీకాలను వేయించుకోవాలని కోరారు.వచ్చే నెల 15వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మంత్రబుద్ధి శ్రీరాములునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సవర భాషను కాపాడుకోవలసిన బాధ్యత మీ పైనే ఉంది

**– పీఓపవార్ స్వప్నిల్ జగన్నాథ్**





**సీతంపేట సెప్టెంబర్ 15మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాధ్ గారి చేతులమీదుగా సవర భాషా వాలంటీర్లుకు తెలుగు -సవరభాష పుస్తకాలు ఒకొక్క విద్యార్ధికి రూట్ -1.,7 పుస్తకాలు రూట్ -2.,7పుస్తకాలు రూట్ -3.,7పుస్తకాలు, 21 పుస్తకాలు చొప్పున 1వ, తరగతి చదువుతున్న1080మంది సవర విద్యార్థు లకు అందజేయడమైనది ఈ కార్యక్రమములో ఏపిఒ జి.చిన్న బాబుగారు, డిడి ఎం.అన్నాదొర, డిప్యూటీ డిఈఒ జి.రామమోహనరావు, సీఎంఓ, సిహెచ్. చిరంజీవులు, జీసీడీ ఒ, ఎ. రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో తుమరాడ గ్రామ పంచా యతీ కేంద్రంలో నూతనంగా రూ.40.00 లక్షల అంచనా విలువతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాయంను శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ప్రారంభించారు. తదుపరి గ్రామ సచివాలయ గదులన్నీ పరిశీలించారు. అనంతరం రూ.21.00 లక్షల అంచనా విలువతో నిర్మించిన రైతు సేవ కేంద్రం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.తదుపరి జరిగిన సమావేశం లో పాల్గొన్నారు, ప్రజలు పలు సమస్యలు విన్నవించగా, సదరు సమస్యలపై స్పందించి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అభయమిచ్చారు.ఈయన తో పాటు జాడ శ్రీధర్, కర్నేన అప్పలనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కంచు మోజు రామ్మోహనరావు ఆధ్యాత్మిక ప్రసంగం చేసిన రామ్మోహనరావు మాస్టారు రామ్మోహనరావు మాస్టారుకు ఘన సన్మానం

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు అన్నారు. శ్రీస్వామి రామయోగి సేవా ఆశ్రమంలో జరిగిన సత్సంగం కార్యక్రమంలో పాల్గొన్న కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు ఆధ్యాత్మి క ప్రసంగం చేశారు. ఈసందర్భంగా కంచుమోజు రామ్మోహనరావు మాస్టారుకు నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనం తరం సన్మాన గ్రహీత మరియు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కంచు మోజు రామ్మోహనరావు మాస్టారు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. సమస్యలు ఎక్కువ ఉన్నాయని చింతించ కూడదని ఎన్ని సమస్యలు ఉన్నా వాటిని తీర్చేం దుకు భగవంతుడు ఉన్నాడని సంతో షించాలని భక్తులకు ఉద్బోధించారు. అదేవిధంగా సమస్య, సమస్య అంటూ దానినే జపిస్తూ ఉంటే మనకు మనమే ఒక సమస్యగా మారిపోతామన్నారు. అలా కాకుండా రామా, కృష్ణ అంటూ దైవాన్ని స్మరి స్తూ ఉంటే ఆదైవంలో ఉండే శక్తి మనలోకి బదిలీ అయి మనమే ఒక పరిష్కారంగా మారుతామని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా కామ్రేడ్ మండంగి శంకర్రావు 10వ వర్ధంతి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, చాపరాయి బిన్నిడి పంచాయతీ మాజీ చార్పంచ్, మాజీ ఎస్ఎఫ్ఐ, సిపిఎం పార్టీ నాయకులు మండంగి శంకర్రావు 10 వ వర్ధంతి సభను సీపీఎం పార్టీ నాయకులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. శంకరరావు గిరిజనుల కోసం వెనుకబడిన వర్గాల కోసం చేసిన పోరాటాలను మరవలేమని ఆయన 2006 నుండి 2011 చాపరాయిబిన్నడి పంచాయితీ సర్పంచ్ గాను, సిపిఎం పార్టీ నాయకుడిగా ఉంటూ పోడు పట్టాల కోసం,రవాణా సౌకర్యం కోసం, విద్యుత్ కోసం, ఉపాధి హామీ సమస్యల కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు.

ఆయన ఉన్నంతకాలం ప్రజా సాక్షమం కోసం ఉద్యమాలు చేసారని గుర్తుచేసారు. ఈ సందర్భంగా శంకరరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పి. ఆశరయ్యా, సిపిఎం నాయకులు ఏం.సన్యాసి,ఎస్ఎఫ్ఐ నాయకులు ఏ.గంగారాం, పంచాయతీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్) : జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్లు జి.ఎం వలస పశు వైద్యాధికారి డాక్టర్ ఎన్. మణికుమార్ బాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ వారు నేటి నుండి అక్టోబర్ 10 వరకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం రాష్ట్రంలో అన్నీ జిల్లాల్లో చెపడుతున్నారన్నారు. ఇందులో బాగంగా జి.,ఎం వలస మండలంలో సోమవారం తాళ్ల దుమ్మ గ్రామంలో గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా 4 నెలలు దాటిన ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు.

**వ్యాధి లక్షణాలు :**

పశువులకు తీవ్రమైన జ్వరం మరియు నీరసం రావడం, నోటి నుండి తీగలవలె చొంగ రావటం, నోరు మరియు కాలు గిట్టల మధ్య పుండ్లు, కొద్ది పాటి ఎండకు కూడా రోప్పడం, చూడి పశువులు ఈసుకుపోవటం జరుగుతుందన్నారు.

**వ్యాధి వలన కలిగే నష్టాలు :**

1.పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం –రైతుకు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని అన్నారు. పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవిస్తాయన్నారు. వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవటం జరుగుతుందన్నారు.

**లాభాలు :**

1.పాడి పశువుల్లో వ్యాధిని నిరోధించి నిరోధించి ,పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధీకరించవచ్చు.

2.మగ పశువుల్లో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడవచ్చు.

3.దూడల్లో మరణాలు నివారించి,ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.



# మన పంట విత్తనం మనమే తయారుచేసుకోవాలి

– నాబార్డ్ డీడీఎం దినేష్ కుమార్ రెడ్డి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్) :** మన పంట విత్తనాలను మనమే తయారు చేసుకోవాలని నాబార్డు డిడిఎం దినేష్ కుమార్ రెడ్డి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుఖల్లు పంచాయతీలో గల జీవా రైతుల ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బుడ్డెంఖర్జ గ్రామంలో పేకాపు భాగ్యలక్ష్మి మామిడి తోటలో వేసిన అంతర పంటలు వేరుసెనగ, వంగ, చిక్కుడు, బెండ, కంద, పసుపు, అల్లం, పైనాపిల్ మొదలైనవి పరిశీలించారు. వీటితో పాటుగా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా నాటు కోళ్ల పెంపకం పరిశీలించి వారి ఆదాయ వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం పేకాపు రామారావు దేశీయ కూర గాయల విత్తనోత్పత్తి పంటల నమూనా పరిశీలించారు. ప్రతి రైతులు వారి పంటలకు కావలసిన విత్తనాలను వారే స్వయంగా పండించుకోవడం వలన నాణ్యమైన విత్తనంతో పాటు పురుగులు, తెగుళ్ల సమస్య తగ్గుతుం దని, చాలా వరకు ఖర్చు మిగులుతుందని తెలిపారు. దేశీయ/నాటు విత్తనాలకు పురుగులను, తెగుళ్లను తట్టుకునే శక్తితో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితు లను తట్టుకునే శక్తి సహజంగా ఉంటుందని, దీనివలన పురుగులు తెగుళ్ల నియంత్రణకు వెచ్చించే అనవసర ఖర్చులను రైతులు మిగుల్చుకోగలుతారని తెలిపారు. అనంతరం చింతలపాడు గ్రామంలో జీడిలో పలు రకాల అంతర పంటలను సాగు చేస్తున్న పువ్వుల పూర్ణమ్మ క్షేత్రాన్ని పరిశీలించి అభినందించారు. పూర్ణమ్మ రసాయనాల వలన ఫలితం లేదని, ప్రకృతి వ్యవసాయ విధానాలతోనే నాణ్యమైన సురక్షిత ఆహారం పొందగల మని చెప్పడంతో ఆమెను అభినందించారు. అలాగే రైతులు తోయక బేసు, జీలకర్ర నరేశ్ అమలు చేస్తున్న కరువు నివారిత పంటల నమూనా, శ్రీ రాగి, ఏటీఎం పంటల నమూనా, ద్రవజీవామృతం తయారీలను చూసి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేలా వివిధ పంటల నమూనాలు రూపొందించడం ద్వారా వారి ఆదాయాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుంద న్నారు. విత్తనాల కొరకు ఎవరి పైనా ఆధార పడకుండా స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవాలని కోరారు. శ్రీ వరి లాంటి విధానాలు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందేందుకు సహకరిస్తాయని, వీటిపై రైతులు దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానాలలో శ్రమ ఎక్కువ ఉన్నప్పటికీ ఆరోగ్య పరిరక్షణకు ఇదొక్కటే మార్గమని డీడీఎం అన్నారు. జట్టు ట్రస్టు ద్వారా చాలా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు బడి నుండి పొలం బడికి కార్యక్రమం చాలా బాగుందని, విద్యార్థులంతా చాలా చురుకుగా ప్రకృతి వ్యవసాయ విధానాలు చెప్పడం, ఆచరించడం చాలా ఆనందాన్ని స్తోందన్నారు. ఈసందర్భంగా చింతలపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులను తమ ఇంట్లో పెద్దవారికి ప్రకృతి వ్యవసాయ విధానాలు నేర్పాలని ఫలితంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయాలని కోరారు. ఈయన వెంట జీవా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.ప్రభోదు, జట్టు ట్రస్టు ప్రతినిధి పెదపెంకి ఉమా మహేశ్వరి, జీవా రైతులు పాల్గొన్నారు.

# బివిపురం రైతులకు గరుగుబిల్లిలో యూరియా పంపిణీ

– అగ్రికల్చర్ అధికారుల తీరు పట్ల రైతులు ఆగ్రహం – పెద్దూరు ఆర్ ఎస్ కెలో పంపిణీ చేయకుండా గరుగుబిల్లిలో ఎలా పంపిణీ చేస్తారు – ప్రజా ప్రతినిధులు చెప్పినా పట్టించుకోని అగ్రికల్చర్ అధికారి – యూరియా కోసం పలువురు రైతులు ఎండలోనే నిరీక్షణ







**గరుగుబిల్లి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** పెద్దూరు రైతు సేవా కేంద్రం పరిధిలోని బురద వెంకటాపురం గ్రామానికి చెందిన రైతులకు గరుగు బిల్లి వ్యవసాయ శాఖ కార్యాలయం లో పంపిణీ చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పెద్దూరు రైతు సేవా కేంద్రం నుంచి బురద వెంకటాపురం గ్రామానికి చెందిన రైతులకు యూరియా పంపిణీ చేయాల్సి ఉంది. ఈవిషయమును పలువురు ప్రజాప్రతినిధులు మండల వ్యవసాయ శాఖ అధికారికి తెలియ జేసినప్పటికీ పట్టించుకోలేదని రైతు లు తెలిపారు. అసలే యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవు తున్న అన్నదాతలకు తీసుకు వెళ్లేందుకు ఇబ్బంది అయినప్ప టికీ తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకు వెళ్ళారు. వ్యవసాయ శాఖ అధి కారులు నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గరుగుబిల్లి రైతు సేవా కేంద్రం ముందు చిన్న టెంట్ వేయడంతో కొద్ది మంది రైతులు టెంట్ లో ఉండగా మరి కొంతమంది రైతులు ఎండలోనే నిరీక్షించవలసి వచ్చింది. ఇతర గ్రామం నుంచి వచ్చిన రైతుల కు కనీసం త్రాగేందుకు మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈఏడాది వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వరి పంటలకు సకాలంలో యూరియా వేయులేని పరిస్థితి ఏర్పడిందని దీంతో వరి పంట దిగుబడి అంతంతమాత్రంగానే వస్తుందని కర్షకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక బస్తా యూరి యా కోసం పనులు మానుకొని క్యూ లైన్ లో నాలుగు నుండి అయిదు గంటలు ఉండవలసి వస్తుందని ఈ పరిస్థితి ఇంతకు ముందు ఎప్పుడూ రాలేదని పేర్కొంటున్నారు. ఒకవైపు జిల్లా అధికారుల ప్రకటనలకు క్షేత్ర స్థాయిలో యూరియా పంపిణీకి పొంతన లేదు...ఉన్నతాధికారులు మాత్రం సరిపడా యూరియా నిల్వ లు ఉన్నాయి రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రకటనలు చేస్తున్నప్పటికీ రైతులకు మాత్రం సరిపడా యూరియా పంపిణీ మాత్రం జరగడంలేదని రైతులు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సూర్య

మంగళవారం 16 సెప్టెంబర్ 2025

## జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌కు 200 మంది ఎంపిక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌లో ఏడు గేమ్స్ విభాగంలో మరియు అథ్లెటిక్స్ విభాగంలో సుమారు 200 మంది క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరుగు స్కూల్ గేమ్స్‌కు అర్హత సాధించారు, ఈ క్రీడాకారులందరూ వారి వారి ఐడి కార్డులతో 18వ తారీకు నుండి జరుగు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ శ్రీకాకుళంనకు హాజరు కావలసిందిగా పాలకొండ డివిజన్ స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ తెలిపారు. ఈ ఎంపికలు పార్వతీపురం మన్యం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ముఖ్య నాయకులు ఎం.రామకృష్ణ, ఎం.వాసు దేవరావు, పాలకొండ మండల ఎంఈఓ కే సోంబాబు 8 మండలాల ఎమ్మెస్వోలు, కాన్వెన్సీ ఇన్చార్జీలు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, 8 మండలాల వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల, పరిశీలనలో జరిగాయి. సుమారు 2000 మంది హాజరైన ఈ కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా అరకు పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు పల్లా కొండబాబు భోజన సదుపాయాలు క్రీడాకారులకు కల్పించడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి




**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు పాలకొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు సోమవారం సాయంత్రం నిరసన తెలిపి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వాసుదేవరావు మాట్లాడుతూ..సీపీఎస్ రద్దు చేయాలని, పీఆర్సీ ప్రకటించాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సమస్యలు పరిష్కరిస్తామని, అధికారంలోకి వచ్చాక వాటిని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 17న జిల్లా ఆసుపత్రిలో మెడికల్ క్యాంపు

**– జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. జి.నాగభూషణరావు**



**పార్వతీపురం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో మెడికల్ క్యాంపును నిర్వహించనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. జి.నాగభూషణరావు తెలిపారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. 17న జిల్లా ఆసుపత్రిలో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంపు ముఖ్యంగా మహిళల కోసం NCD ల స్క్రీనింగ్ కోసమని తెలిపారు. ఇందులో రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్తన క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్, క్షయవ్యాధి స్క్రీనింగ్, రక్తహీనత స్క్రీనింగులు వుంటాయని అన్నారు. అలాగే యువతులు, మహిళల కోసం కౌన్సెలింగ్ సేవలు , సికిల్ సెల్ స్క్రీనింగ్&కౌన్సెలింగ్ సేవలు, మహిళలకు గర్భిణీ స్త్రీల కోసం గర్భధారణ సంరక్షణ తనిఖీలు, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు సహా గర్భధారణ సమయంలో ఆహారం&సంరక్షణపై కౌన్సెలింగ్, తల్లి శిశు సంరక్షణ కార్డుల పంపిణీ, ప్రతిరక్షణ సేవలు పిల్లలకు అందించబడతాయని చెప్పారు. అంతేకాకుండా ఆరోగ్య అవగాహన సదస్సులు, మానసిక ఆరోగ్యం, పోషణ, యువతులు, మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పోషణ కౌన్సెలింగ్ మరియు వెల్‌నెస్ సెషన్లు, మెగా రక్తదానం శిబిరం, ఆయుష్మాన్ భారత్ నమోదు , నిక్షయ మిత్ర వాలంటీర్ల నమోదు, ఆయుష్ క్లినిక్ , కౌమార బాలికలలో వచ్చే ఋతు సమస్యలపై ప్రత్యేకమైన అవగాహన సదస్సు నిర్వహించబడునని, కావున ఈ సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమంకు ఏర్పాట్లు

**కార్యక్రమానికి ఎంపీడీవో, తహసి ల్దార్ ,ఎస్ ఐలకు ఆహ్వానాలు అందజేత – విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తవిటాచారి,శంకర్రావు,కాశీ, కుమారస్వామి తదితరులు – ఈనెల 17న విశ్వకర్మ జయంతి కార్యక్రమంకు ఏర్పాట్లు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బుధ వారం నిర్వహించనున్న విశ్వకర్మ మహాభగవాన్ మహోత్సవ కార్యక్ర మంకు శ్రీఉమా రామలింగేశ్వర విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈమేరకు మండల కేంద్రంలో నిర్వహించనున్న విశ్వకర్మ జయంతి కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు చింతాడ తవిటాచారి, అంపిలి శ్రీనివాస్, భోగి శంకరరావు, సంభాన కృష్ణ, కిరణం పల్లి తిరుపతిరావు, కట్టోజు కుమార స్వామి, మగడ పోలిరాజు, అజ్జరాపు కాశీ విశ్వేశ్వర రావు, ఎచ్చెర్ల వీరభద్రా చారి తదితరులు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి,మండల తహసిల్దార్ పి.బాల, మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్ కు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

అదే విధంగా ఈనెల 17న విశ్వకర్మ జయంతి సంద ర్భంగా నిర్వహించ నున్న విశ్వకర్మ మహా భగవాన్ మహోత్సవము రోజున ప్రత్యేక పూజ కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతోందని సంఘ నాయకులు చింతాడ తవిటాచారి, కిరణంపల్లి తిరుపతిరావు, కట్టోజు కుమారస్వామి,ముగడ పోలిరాజు తదితరులు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమము ను నిర్వహిం చడం జరుగుతుంద న్నారు.విశ్వకర్మ జయంతి కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## అధికారుల సమక్షంలో యూరియా పంపిణీ



**సీతానగరం సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువులు దుకాణంలో సోమవారం రైతులకు ఎరువుల పంపిణీ సాఫీగా జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అవినాష్. పోలీసులు కానిస్టేబుల్ తిరుపతి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం వద్ద రైతు రైతులు యొక్క ఆధార్ కార్డులను ముందుగా తీసుకుని వారి పేరు నమోదు చేసుకున్న అనంతరము వారికి సిప్పులు అందజేయడంతో యూరియా పంపిణీ చేశారు. దాదాపు 25 వ మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సక్రమంగా అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ఎంపీఇఓలు జగదీష్, వినతేజ, సునీత పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు



**సీతానగరం, సెప్టెంబర్ 15 (మేజర్ న్యూస్) :** జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్ .రామారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ వారు నేటి నుండి అక్టోబర్ 10 వరకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయడం జరుగుతుందని.ఇందులో బాగంగా సూరంపేట గ్రామంలో సోమవారం నాడు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా 4 నెలలు దాటిన ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు. పశువులకు తీవ్రమైన జ్వరం మరియు నీరసం రావడం, నోటి నుండి తీగలవలె చొంగ రావటం, నోరు, కాలు గిట్టల మధ్య పుండ్లు, కొద్ది పాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈసుకుపోవటం వంటి వ్యాధి లక్షణాలు ఉంటాయని వ్యాధి వలన కలిగే నష్టాలు కూడా పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం –రైతుకు ఆర్థిక నష్టం ఉంటాయని అన్నారు. పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవిస్తాయన్నారు. వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవటం జరుగుతుందన్నారు.పాడి పశువుల్లో వ్యాధిని నిరోధించి నిరోధించి ,పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధీకరించవచ్చు.మగ పశువుల్లో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడవచ్చు.దూడల్లో మరణాలు నివారించి, ఆరోగ్యంగా ఎదగడానికి ఈ టీకాలు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతులు



**సీతానగరం సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అకాడమీ 4 గేమ్స్ స్పోర్ట్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ లంక రాములు జ్ఞాపకార్థం వారి భార్య లంక లక్ష్మి కుమారులు లంక రమేష్ లంక విద్యాసాగర్ 2024 .25 సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదును సర్టిఫికెట్లను అందజేశారు అక డామిక్ ప్రతిభ కనబరిచిన దాసరి శ్రీదేవికి నగదు బహుమతి 3వేల రూపాయలు. తార్నా జోష్ణ. 2వేల రూపాయలు.బి తేజస్విని గేమ్స్ అండ్ కోర్స్ కనబరిచిన 2వేల రూపాయలు చొప్పున అలాగే సర్టిఫికెట్లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రోత్సహించేందుకు తన తండ్రి జ్ఞాపకార్థం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి. ఉపాధ్యాయులు జి.నాగరాజు. డి.రామారావు, పి రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

**17వ తేదీన జిల్లాస్థాయి ఎస్సీ సామాజికవర్గం**

## విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేద్దాం

**– పార్వతీపురం వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కోల సుధాకర్**



**పార్వతీపురం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోల సుధాకర్ అధ్యక్షతన స్థానిక కౌన్సిలర్ సభ్యులు ఎన్ సుధీర్, వి నేతాజీల సౌజన్యంతో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వీశెట్టి శ్రీనివాసరావు ప్రత్యేక ఆహ్వాంతో నియోజకవర్గ ఎస్సీ సామాజికవర్గానికి చెందిన పురపాలక సంఘం, మూడు మండలాలు వైయస్సార్సీ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి క్యాంప్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తేదీ 17 అనగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కేంద్రంలో గల టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల ఆర్య వైశ్య కళ్యాణ మండలంలో జిల్లా పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగును అని ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర వైసీపీ యస్సి సెల్ అధ్యక్షులు టీ జె ఆర్ సుధాకర్ బాబు పాల్గొంటున్నారు అని కావున ఈ ముఖ్య సమావేశమునకు మన నియోజకవర్గ పరిధిలో గల జిల్లా ఎస్సీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ కమిటీలో వివిధ హోదాలో గల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు అంతా ప్రతీ గ్రామం, వార్డుల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ టెక్కీ ప్రతిభ..దేశ విదేశాలు ఫిదా ...!

**● అమెరికాలో ఉద్యోగం.. తెలుగు యువతికి ఉన్నత పదవి!**

**●'డబ్ల్యూటీఐటీసీ' జాయింట్ సెక్రటరీగా 'ప్రణీత కోట్ల'**

**విశాఖపట్నం,సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్ :** విశాఖలో చదువుకుని, క్రీడల్లోనూ ప్రావీణ్యం సంపాదించిన ఓ యువతి అమెరికాలో పలువురు ఏ ఐ నిపుణుల కు ఆదర్శం గా నిలుస్తోంది. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో అమెరికాలో ఉద్యోగం సంపాదించి సాఫ్ట్‌వేర్ రంగాన్నే ఏలేస్తోంది. ఆమె పేరు 'ప్రణీత కోట్ల'. తెలుగు యువతి 'ప్రణీత కోట్ల'కు ఒక అద్భుత పదవి దక్కింది. ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటీఐటీసీ) మహిళా విభాగ ఎన్‌ఆర్‌ఐ జాయింట్ సెక్రటరీగా ఆమె ఎంపికయ్యారు. ప్రణీత కోట్లకు ఇంటెలిజెంట్ ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో దాదాపు 12 ఏళ్ల అనుభవం ఉంది. అంతేకాకుండా ఆమెను డిజిటల్ ట్రాన్సఫర్మేషన్‌కు కొత్త దారులు చూపించిన ట్రయిల్ బ్లేజర్ అనొచ్చు. ప్రస్తుతం 'ఈఆర్పీ స్మార్ట్ ల్యాబ్'లో ఆమె రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ డెవలెపర్‌గా పని చేస్తూ, ఆయా కంపెనీలకు కోట్లాది రూపాయల్ని ఆదా చేస్తోంది. అంతేకాకుండా వ్యాపార విధానాల్ని పూర్తిగా మారుస్తూ పలు విప్లవాత్మక కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తున్నారు.

**టెక్ ప్రొఫెషనల్స్'కే ఆమె ఆదర్శం**

వృత్తి రంగానికతీతంగా, ప్రణీత ఐఈఈఈ నార్త్ కరోల్కైనా కౌన్సిల్ వైస్‌చ్కెర్‌గా, కరోల్కైనా ఉమెన్ ఇన్‌టెక్‌లో టెక్ లీడ్‌గా పని చేస్తూ మహిళా ప్రొఫెషనల్స్‌కు ఆదర్శంగా నిలుస్తున్నారు. రాబోయే తరం నాయకత్వాన్ని తీర్చిదిద్దడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. కార్పొరేట్ స్థాయికే పరిమితం కాకుండా, ప్రణీత ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా విస్తరిం చిందని నిపుణులే చెబుతున్నారు. ఇప్పటి వరకు ఆమె 10కి పైగా అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ల్లో కీనోట్ స్పీచ్ ఇచ్చారంటే ఆమె ప్రతిభను అర్థం చేసుకోవచ్చు.



ఆమె అనేక రీసెర్చ్ పేపర్లు కూడా రాశారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన తెలుగు వర్గానికి చెందిన ప్రముఖ ప్రొఫెషనల్స్‌లో ఒకరిగా కోట్ల ప్రణీత నిలిచారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ కుమార్ మక్తాల మాట్లాడుతూ 'ఆవిష్కరణలకు లక్ష్యంతో కలిపిన శక్తికీ ఆమె ప్రతీక' అన్నారు. 'ఆమె ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్ని చురుగ్గా ముందుకు తీసుకు వెళ్తున్నారని, ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ధైర్యంగా నాయకత్వ బాధ్యతలు స్వీకరించేలా ప్రేరేపిస్తోంద'ని కొనియా డారు. డబ్ల్యూటీఐటీసీ ఎన్‌ఆర్‌ఐ జాయింట్ సెక్రటరీ (టెక్సాస్, యూఎస్ఏ) డి. రామారావు ఈ సందర్భంగా ప్రణీతకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**అమెరికాలోనూ ప్రసంగాలు**

ప్రణీత కోట్ల చిన్న వయస్సులోనే దేశ, విదేశాల్ని ఆకర్షిస్తోంది. ఆమె ప్రతిభ అమెరికానే శాసించినట్టయింది. ఆమె చేస్తున్న వృత్తి అక్కడి నిపుణుల్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఎంతలా అంటే..కోట్ల ప్రణీత ఏకంగా అమెరికా పార్లమెంట్‌లోనే ప్రసంగించేంత స్థాయికి ఎదిగింది. ఐటీ నిపుణులు ఆమెనే ఆదర్శంగా తీసుకుంటున్నారంటే కోట్ల ప్రణీత ప్రతిభను గుర్తించొచ్చు. ఆమె మరిన్ని శిఖరాలు అధిరోహించాలని అంతా ఆకాంక్షిస్తున్నారు. ఆమెకు 'డబ్ల్యూటీఐటీసీ' జాయింట్ సెక్రటరీగా పదవి దక్కడం పట్ల తండ్రి కోట్ల శ్రీనివాసులు, తల్లి, చెల్లి, బంధువులు, సన్నిహితులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

# తక్షణమే ఉక్కు కార్మికులకు వేతనాలు చెల్లించాలి




**ఉక్కునగరం, గాజువాక, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్ :** విశాఖ ఉక్కు కార్మికులకు తక్షణమే వేతనం చెల్లించాలని స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. సోమవారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట కంచాలు కొట్టి తమ నిరసనలు ఉక్కు కార్మికులు, ఉక్కు మహి ళలు తెలియజేశారు. ధర్నాకు అధ్యక్షులుగా స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్ వ్యవహరించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి జె అయోధ్య రామ్ మాట్లా డుతూ ఉక్కు కార్మికులకు జీతాలు చెల్లించామని కేంద్ర మంత్రి ప్రకటించడం అత్యంత దుర్మార్గ మని అన్నారు. ఉక్కు కార్మికులకు గత సంవత్సర కాలంగా పూర్తి జీతాలు చెల్లించకుండా యాజ మాన్యం మొండి వైఖరిని ప్రదర్శి స్తోందని ఆయన తీవ్రంగా విమర్శిం చారు. జీతాలు చెల్లించమని అడిగిన కార్మిక నాయకులను భయ భ్రాంతు లకు గురిచేస్తూ షోకాజ్ నోటీసులు ఇచ్చే ప్రయత్నం తక్షణం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు వాస్తవ విషయాలను గ్రహించి కేం ద్రం పైన స్టీల్ యాజమాన్యం పైన తగిన సూచ నలు ఇచ్చి తక్షణమే వేతనాలు చెల్లించాలని ఆయ న డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్టీల్ కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ పై చర్చలు జరుపుతుంటే ఇక్కడ స్థానిక స్టీల్ యాజమాన్యం తో గుర్తింపు యూనియన్ చర్చలు జరిపి తక్షణమే ఉక్కు కార్మికులకు జీతాలు, బకాయి పడిన జీతాలు మరియు బోనస్ చెల్లించే విషయంపై తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు గా గతంలో ఈ అంశంపై సంతకాలు సేకరించామని ఆ సంతకాలను ఉక్కు యాజమాన్యానికి అందిస్తా మని ఆయన అన్నారు. అప్పటికి స్టీల్ యాజమాన్యం తగిన చర్యలు చేపట్టకుంటే కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి సమ్మెకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. కనుక ఈ అంశాన్ని సానుకూలంగా పరిష్కరిస్తూ తక్షణమే వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సిఐటియు నాయకులు ఎన్ రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. పనిచేసిన కాలానికి కార్మికులకు జీతాలు చెల్లించమని అడుగుతున్న కార్మికులపై చర్యలు చేపట్టడం అత్యంత దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులకు చేసుకొని స్టీల్ కార్మికులకు తక్షణం వేతనం చెల్లించాలని, తొలగించిన నిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, పూర్తిస్థాయి ఉత్పత్తికి అవసరమైన ముడి ఖనిజాన్ని సమకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, మహిళా నాయకురాలు కె వేణు మాట్లాడుతూ కార్మికుల హక్కు అయినటువంటి వేతనాలు చెల్లించడంలో యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరిని వారు తీవ్రంగా విమర్శించారు. స్టీల్ యాజమాన్యం వేతనాలు చెల్లించడంలో తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాస రాజు, కె గంగాధర్, టి వి కె రాజు, పుల్లారావు, బి అప్పారావు, వి ప్రసాద్, యు వెంకటేశ్వర్లు, బి తౌడన్న, డి కృష్ణమూర్తి,శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, అప్పారావు, రాజు, సంజీవరావు, కె ఆర్ కె రాజు, రామ్ శేఖర్, పవన్, దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, అధిక సంఖ్యలో కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

ఆరిలోవ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్: జీవీఎంసీ, 9 వ వార్డు లో గల సంజీవయ్య నగర్ లో క్యాన్సర్ పై అవగాహన సదస్సును నల్లాఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 9వ,వార్డు ఇంచార్జ్ బుడుమూరిగోవింద్ పాల్గొన్నారు. సాగర్ నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనుండి డాక్టర్. పూజీత పాల్గొని కేన్సర్ పై అవగాహన కల్పించారు.ఎవరికైనా కేన్సర్ లక్షణాలు ఉంటే ఆశావర్కర్లతో సమాచారం అందించినట్లయితే తమవివరాలు గోప్యంగా ఉంచి తగు వైద్యం అందించి ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్ పూజీతా సూచించారు. రొమ్ము కేన్సర్ వాటిలక్షణాలు, అదేవిధంగా స్త్రీ లకు గర్భిశయ సమస్యల గురించి, మగవారు ఎవరైనా పోగాకు, ఖైనీ, గుట్కాలు వాడి తమ ఆరోగ్యం



పాడుచేసుకోవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డవలస వెంకట్రావు, మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి,నల్లా, పెద్ద,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖలో కలర్స్ హెల్త్ కేర్ ప్రారంభం



**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో:** ప్రముఖ హెల్త్ కేర్ సంస్థ 'కలర్స్ హెల్త్ కేర్' సంస్థ విశాఖపట్నంలో తన నూతన బ్రాంచ్‌ను ప్రారంభిం చింది. రామ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'కలర్స్ హెల్త్ కేర్ 2.౦'ను హీరోయిన్ సంయుక్త మీనన్ ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన సౌకర్యాలను ఆమె పరిశీలించి, నిర్వాహకుల ప్రయత్నాలను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరోయిన్ సంయుక్త మీనన్ మాట్లాడుతూ "ఆకర్షణీయ నగరం విశాఖపట్నంలోని ప్రజలకు అందం, ఆరోగ్యం అందించేందుకు 'కలర్స్ హెల్త్ కేర్ 2.౦'ను తన ద్వారా పరిచయం చేయడం గర్వకారణంగా ఉందన్నారు. నాణ్యమైన సేవలను ఆధునిక టెక్నాలజీతో అందిస్తున్న కలర్స్ హెల్త్ కేర్‌కు అభినందనలు. దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న కలర్స్ హెల్త్ కేర్.. ఇప్పుడు విశాఖ ప్రజల చెంతకు రావడం ఆనందంగా ఉంది" అని అన్నారు. విశాఖ అంటే తనకెంతో అభిమానమన్నారు. గతం లో ఇక్కడ షూటింగ్ లు చేశామని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యం ఉంటేనే ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించగలమన్నారు. ఆరోగ్యము ఉంటేనే అన్ని సాధ్యమవుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై తగినంత శ్రద్ధ వహించాలని సూచించారు. కలర్స్ హెల్త్ కేర్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ "2004లో ప్రారంభమైన కలర్స్ హెల్త్ కేర్ ఇప్పటివరకు వేలాది మంది కస్టమర్లను సేవలందించింది అన్నారు. దేశవ్యాప్తంగా విస్తరణలో భాగంగా విశాఖపట్నంలో బ్రాంచ్‌ను ప్రారంభించాము. ఆధునిక టెక్నాలజీని నిరంతరం జోడిస్తూ సేవలను మరింత బలోపేతం చేస్తున్నాం" అని తెలిపారు. ఆపరేషన్స్ డైరెక్టర్, జనరల్ మేనేజర్ కృష్ణరాజ్ మాట్లాడు తూ 21 ఏళ్లుగా కస్టమర్ల విశ్వాసం, సంతృప్తి మాకు మరింతా కాన్ఫిడెన్స్ పెంచిందన్నారు. వారి అభిలాష మేరకు విశాఖలో ఈ కొత్త బ్రాంచ్‌ను ఏర్పా టు చేశాం అన్నారు. కలర్స్ హెల్త్ కేర్ కొత్త బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరోయిన్ సంయుక్త మీనన్‌ను చూడటానికి అభిమానులు, అతిథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గాజువాక తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలుగా రుక్మిణి నియామకం



గాజువాక సెప్టెంబర్ 15. గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ ప్రాంతానికి చెందిన గుర్రాల రుక్మిణి ని గాజువాక నియోజక వర్గం తెలుగు మహిళా ఉపాధ్యక్షు రాలుగా నియమించారు . ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి అధ్య క్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి, 87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) రుక్మిణిని సత్కరించారు. ఈ కార్యక్రమం లో ద్రోణాద్రి అప్పలనాయుడు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలకు వెన్నంటే టిడిపి

**- జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి**

విశాఖ సిటీ, సెప్టెంబరు 15, మేజర్ న్యూస్: కార్యకర్తలకు ఎల్లప్పుడూ టిడిపి పార్టీ వెన్నంటు ఉండి కాపాడుకుంటుందని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పేర్కొన్నారు. మహా విశాఖ నగర పాలక సంస్థ 48 వ వార్డు ఇందిరానగర్ నివాసి కందిపల్లి శాంతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా సేవలు అందించి మరణించారు. పార్టీ ఆ కుటుంబ సభ్యులను ఆదుకోవాల ని ఐదు లక్షల రూపాయలను ప్రమాద బీమా చెక్కును సోమవారం గండి బాబ్జి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ కూడా కార్యకర్తలకు ఇవ్వనటువంటి గౌరవం,భరోసా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే వారికి ప్రమాద బీమా రూపంలో ఆదుకోవటం కొన్నేళ్లుగా ఉందని అన్నారు. పార్టీ కార్యకర్తలను ఈ విధంగా ఆదుకుంటున్న చంద్రబాబు నాయుడు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇటువంటి పథకం అమలు చేయటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు గొర్రెల అప్పారావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వాలీబాలార్ కు కేంద్ర మంత్రి అభినందనలు వెల్లువ



విశాఖపట్నం,సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో గత నెల 12 నుంచి 19 వరకు థాయిలాండ్ జరిగిన ఆసియా U-16 మెన్స్ వాలీబాల్ ఛాంపియన్షిప్ 2025 లో త్రుటిలో ఫైనల్ బెర్త్ను కోల్పోయిన భారత జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఏషియన్ వాలీబాల్ పోటీలకు అట్టాడ చరణ్ ప్రాతినిధ్యం వహించారు.ప్రాతినిధ్యం వహించడమే కాకుండా కాంస్య పతకం సాధించడం పట్ల, మరియు త్వరలో జరిగే ఎస్ జి ఎఫ్ ఐ నిర్వహించిన ఐ ఎస్ ఎఫ్ U -15 వాలీబాల్ టోర్నమెంట్ డిసెంబర్ నెలలో చైనా లో జరిగే ఛాంపియన్షిప్ కి చరణ్ సెలెక్ట్ అయ్యారు. మరియు వచ్చే సంవత్సరం U -17 వాలీబాల్ వరల్డ్ ఛాంపియన్ షిప్ కి ఇండియా టీం కి సెలెక్ట్ అయినందుకు క్రీడావర్గాల్లో హర్షం వ్యక్తం అయింది. కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు మరియు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వి చిరంజీవి మాట్లాడుతూ చరణ్ అంతర్జాతీయ ఏషియన్ వాలీబాల్ మీట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ మెడల్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. సీనియర్ నేషనల్స్ ఆడి దేశానికి రిప్రజెంట్ చేయాలనేది నా కళ. ఇందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా మార్కెటింగ్ చైర్మన్ వెంకటరమణ మరియు కుటుంబ సభ్యులు దుగ్గపు రవి, దుగ్గపు దానప్పలు, దీపిక, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలను అభినందించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం,సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : నేటి బాలలను రేపటి పౌరు లుగా తీర్చిదిద్దడంలో ప్రథమ స్థానం ఉపాధ్యాయులదేనని జీవీఎంసీ కమిష నర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా భీమిలి జీవీఎంసీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాదాబత్తుల తిరుమల శ్రీదేవికి ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్న సందర్భంగా ఆమెను కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధనతో పాటు మంచి పౌరులుగా తీర్చిదిద్దేవారు ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. అలాగే భీమిలి జీవీఎంసీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కాబడి ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకోవడంతో విశాఖ నగరానికి ఎంతో పేరు ప్రతిష్టలు దక్కాయని అందుకు ఆమెను అభినందించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి , విద్యార్థులు ఉన్నతికి నిరంతరం కృషి చేయాలని కమీషనర్ ఆమెకు సూచించారు.

# 71 వ వార్డులో రూ 72. 07 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



గాజువాక,సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 71 వ వార్డు శ్రీరామ్ నగర్,శివసాయి నగర్,గ్రీన్ లైఫ్ అపార్ట్మెంట్ ప్రాంతాల్లో సుమారు 72.07 లక్షలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్,కాంపౌండ్ వాల్,బీటీ రోడ్లకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన ప్రతి ఒక్క హామీకి కట్టుబడి ఉన్నానని చెప్పారు.కొండ ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజల అవసరాలను తీర్చే విధంగా ప్రణాళికతో ముందుకు వెళు తున్నామని చెప్పారు.శ్రీనగర్ కూడలి నుంచి సుందరయ్య కోలనీ మీదుగా దుర్గా నగర్ వరకు రోడ్డును ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పప్పు రాజారావు, గాజువాక టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్ రాజాన రామారావు, కమిషనర్ శేషాద్రి , జనసేన నాయకులు కరణం కనకారావు,పప్పు శంకరరావు,వార్డు అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి ప్రతాపరావు శ్రీనివాస్, నక్కా రాజారావు, రామచంద్రరావు, కరణం తాతాజీ,నాయుడు, దామిశెట్టి రమణ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్ ప్లేయింగ్ ఏరియాను ప్రారంభించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా



పెదగంట్యాడ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 75వ వార్డు కార్పొరేటర్ , జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి కృషితో సుమారు తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను ఏర్పాటు చేయ డం జరిగింది. గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు చేతుల మీదు గా సోమవారం ఆ ఆట వస్తువులను ప్రారం భించడం జరిగింది.ఈ కార్యక్రమములో జీవీఎం సీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి , ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ ,స్థానిక నాయకులు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గటీడీపీ ఉపా ధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, పెద్దాడ సోము నాయుడు,ములకలపల్లి పెంటయ్య, దొమ్మేటి పెరుమాళ్, కడవల రమణ, బస అప్పల రెడ్డి మొల్లి అప్పారావు, మొల్లి సోము నాయుడు,

# 29 న సద్దుల బతుకమ్మ సంబరాలు



ఉక్కు నగరం , సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : ఉక్కు నగరం సీ భవన్ లో ఈ నెల 29 న సాయంత్రం 6 గంటలకు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగు తున్నాయని తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సం ఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. కుమార స్వామి , జి.ఆనంద్ తెలిపారు. సంఘం సమా వేశం సోమ వారం జరిగింది . సంఘం అధ్య క్షులు ఎన్. కుమార స్వామి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉక్కు నగరం లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ వేడుకలు జరుగుతాయని అన్నారు. ఈ వేడుకల్లో ఉక్కు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు . ఇంకా ఈ సమావేశం లో సంఘం ముఖ్య సలహాదారు ఎన్.వీరేశం , వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు జి. మల్లేశం , ప్రతినిధులు సి. హెచ్ . రవికుమార్ , ఎ. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌కు సమస్యలపై వినతి పత్రం అందజేత

## కార్పొరేటర్ అక్కరమాని రోహిణి



ఆరిలోవ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : మహా విశాఖ నగరపాలక సంస్థ లోగల స్పందన కార్యక్రమంలో సోమవారం 12వ వార్డు కు సంబంధించి వీధి దీపాలు, కుళాయిలు, త్రాగు నీటి సమస్య, వీధి కుక్కల బెడద,పలు సమస్యలపై 12 వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్, విశాఖ మేయర్ పీలా శ్రీను కు వినతి పత్రాన్ని అందజేశారు. మేయర్ స్పందించి తొందరలోనే సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

## - సమన్వయకర్త మొల్లి అప్పారావు



ఆరిలోవ, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 10వ వార్డు లో గల ప్రభుత్వ స్కూలు సమీ పంలో గడప గడపకు బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పా రావు పాల్గొన్నారు. అనంతరం వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు కలిసి గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ అరాచక విధానాలను మహి ళలకు తెలియజేశారు. గత ప్రభుత్వంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న 5 ఏళ్లు ఎంతో మంది పేదలకు స్థలాలను పంచాడు అని అటువంటి ముఖ్య మంత్రి పై భూ దోపిడి ఆరోపణలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని గడప గడపకు 55 మరియు 62 బూత్ కన్వీనర్లు ఎస్.గోవింద్, ఒమ్మి పోలిరాజుతో కలసి వెళ్ళి ప్రజలకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, ఒమ్మి కనకరాజు ,యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీ రామ్,సోషల్ మీడియా విభాగం ఇంచార్జి రవీంద్ర చౌదరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రావుఫ్, పార్టీ ముఖ్య నాయకులు బీటీ నాయు డు, శ్రీహరి, చింతా శ్రీను,గురునాయుడు, రవికుమార్,సారిపల్లి శ్రీను, మహిళ కార్యకర్తలు, కనక,మడకం కుమారి,సత్యవతి, రాధ పాల్గొన్నారు.

# 14 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గాజువాక, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : 19 94- 95 మధ్యకాలంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ దరి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 30 వసంతం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 90 శాతం మంది విద్యార్థులు అందరూ ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని కుశల ప్రశ్నలు వేసుకుని ఆనందంగా గడిపారు. గడిచిన కాలాన్ని, మధుర స్మృతులను ఒకసారి నెమరు వేసుకున్నారు.ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయు లను కూడా ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించి వారి అభిమానాన్ని చాటుకుని గురువుల ఆశీస్సులు పొందారు.

# జాతీయ యోగ న్యాయ నిర్ణీతగా జె. శ్రీను



ఆనందపురంసెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ : యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హర్యానా వేదికగా ఆదివారం నిర్వహించిన ఆన్లైన్ గ్రేడ్-3 జాతీయస్థాయి యోగా పోటీలకు న్యాయ నిర్ణేతల పరీక్షల్లో గుడిలోవ విజ్ఞాన విహార పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జె. శ్రీను అర్హత సాధించారు. జిల్లా యోగా సంఘం మరియు యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ సి. హెచ్ .వి .నరసింహస్వామి రాజు, జనరల్ సెక్రెటరీ ఎం.అవినాష్ శెట్టి, విజ్ఞాన విహార డైరెక్టర్ శ్రీ దూసి రామకృష్ణ పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# నిర్మాణాలకు మోక్షగుండం - భారతరత్న ప్రత్యక్ష సాక్ష్యం

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - శ్రీకాకుళం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ మాట్లాడుతూ దేశ విదేశాల్లో మార్మోగిన గొప్ప ఆనకట్టల నిర్మాతగా పేరు గాంచారని, ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్ (%ఖజ×జు%) బిరుదునిచ్చి సత్కరించారు అన్నారు. ఏవో డా.ముని రామకృష్ణ మాట్లాడుతూ నిర్మాణాలకు మోక్షగుండం భారతరత్న ప్రత్యక్ష సాక్ష్యం. నాణ్యతకు నిలువెత్తు స్తూపం దేశం నిర్మాణంలో సౌభాగ్యం అని కొనియాడారు. భారతదేశం గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం అనికర్ణాటకలోని చిక్కబళ్ళాపూర్ లో ఉన్న తెలుగు కుటుంబం లో మహా జ్ఞాని అని డీన్ డా. శివరామకృష్ణ అన్నారు. సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి అమోఘం మరియు మూసీ నది వరదల నుంచి రక్షించేందుకు



పథకాలను రూపొందించిన ఘనుడు మోక్షగుండం అని ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, క్యాంపస్ 2.ఇన్చార్జి వి.సాగర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.బి.శ్రీధర్ టి.అసిరినాయుడు, అధ్యాపకులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**

పలాస, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామారావు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జనన, మరణ సర్టిఫికెట్లు,వీధి దీపాల మరమ్మతులు, వంటి పలు సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు రాగా అందులో టిడ్కో ఇండ్ల మంజూరు కొరకు -3,డెత్ సర్టిఫికెట్లు కొరకు 3, జనన సర్టిఫికెట్లు కొరకు 5,వీధి దీపాల మరమ్మత్తుల కొరకు 2 దరఖాస్తులు అందాయని అన్నారు.ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ



విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

# క్రీడలతో మాసనిక ఉత్సాహం



**పలాస, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సాహం కలుగుతుందని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి పీరికట్ల విఠల్ రావు అన్నారు. పలాస మండలం బొడ్డపాడు గ్రామంలోని క్రీడా మైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపికలు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ అవసరముందన్నారు.విద్యార్థి దశలో క్రీడలను అలవాటుగా అలవరుచుకుంటే ఆరోగ్యంతో పాటు ఉల్లాసం కలుగుతుందని, దీనితో క్రీడలలో రాణించిడంతో పాటు చదువుపై ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. క్రీడలలో రాణించిన విద్యార్థులు నేడు ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలకు నందిగాం నుంచి ఇచ్ఛాపురం వరకు సుమారు 500 మంది మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు హాజరయ్యారు.వారికి బొడ్డపాడు క్రీడా మైదానంలో సోమవారం కబడ్డి పోటీలకు అండర్ 14, 17 విభాగాలలో స్త్రీ, పురుష జట్లుకు కబడ్డికి సంభందించి ఒక్కో జట్టుకు పది మంది క్రీడాకారులు చెప్పున్న 40 మందికి ఎంపిక చేశారు.చెస్ క్రీడకు సంభందించి 20 మందిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కిక్కరి డిల్లీరావు, సర్పంచ్ తామాడ మధన్, మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు, మండల టిడిపి అధ్యక్షులు కుత్తుమ లక్ష్మణకుమార్, ప్రధానోపాధ్యాలు వీర్రాజు, పి.డి.లు తవిటయ్య, పద్మలోచనరావు, రామారావు, చంద్రశేఖర్, గణేష్, రమేష్, మధు, గీత, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

**- మండలంలో 231 పశువులకు టీకాలు**



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు కార్యక్రమములో భాగంగా సోమవారం కోటబొమ్మాళి మండల పశు వైద్యాధికారులు డా.లఖినేని కిరణ్ కుమార్, డా.మెండ ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో నిమ్మాడ, నారాయణవలస, సింహాద్రిపురం తదితర గ్రామాలలో మొత్తంగా 231 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లాకు 3,30,100 డోసులు రాగా, అందులో టెక్కలి డివిజన్ కు 1,71,250 డోసులు, శ్రీకాకుళం డివిజన్ కు 1,58,850 డోసుల టీకాలు వచ్చాయి. దీనికి గాను జిల్లాలో సుమారు 70 టీములు గాను ఏర్పడి వేయిస్తున్నారు. అలాగే కోటబొమ్మాళి మండలమునకు 12,100 డోసులు వచ్చాయి. రెండు టీములుగా ఏర్పడి ఈ టీకాలు వేయుటకు సంసిద్ధంగా ఉన్నాము అని తెలిపారు. దీంతోపాటు గాలి కుంటి వ్యాధి లక్షణాలను రైతులకు తెలియజేసి, వాటి వలన కలిగే నష్టాలను, నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది కె.అనంతరావు, రాంబాబు,శంకర్,భాస్కరరావు, ఫణి,ప్రసాద్,రామకృష్ణ,శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్య రక్షణాస్త్రం

# “భారత రాజ్యాంగం”

**- సామాజిక ప్రజాస్వామ్యం సాధించ లేక రగులు తున్న దేశాలు**

**- విద్యా వ్యవస్థలో పాఠ్యపుస్తకంగా భారత రాజ్యాంగం ఉండాలి.**

**- దుక్క ఆదినారాయణ, కన్వీనర్, సురాజ్య భారత్**



**రణస్థలం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత రాజ్యాంగం ప్రజలందరికీ సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యంను ప్రసాదించింది. ముఖ్యంగా దేశంలోని ప్రతి వ్యక్తికీ స్వేచ్ఛాయుతమైన, సమానత్వంతో కూడిన ప్రాథమిక హక్కులు కల్పించింది. ఈ ప్రాథమిక హక్కులు పొందటం ద్వారా ప్రజలు సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధిని సాధించి సుస్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొల్పబడుతుంది. 75 యేళ్ళ గణతంత్ర భారతదేశం అనేక రంగాల్లో పురోగతిని సాధిస్తున్నామంటే ఆ ఘనత దేశ ప్రజలందరికీ జీవించే హక్కును కల్పిస్తున్న భారత రాజ్యాంగానిదే. ఒక విద్యార్థి గొప్ప శాస్త్రవేత్త అయినా, ఒక సామాన్య వ్యక్తి అసాధారణ దేశాధినేత అయినా, ఒక ఆలోచన పరుడు ప్రసిద్ధ ఆర్థికవేత్త అయినా, ప్రశ్నించేవాడు పెద్ద న్యాయనిర్ణేత అయినా.. ఇలా ఎన్నో శిఖరాలను అందిపుచ్చేకొనే స్థాయికి మనల్ని తీసుకెళ్లిన ఘనత మన భారత రాజ్యాంగానిదే. అందుకే మన రాజ్యాంగంలో కుల, మత, ప్రాంత, జాతి, వర్గ, భాషా భేదం లేకుండా ప్రజలందరికీ స్వేచ్ఛాయుతమైన ప్రాథమిక హక్కులు కల్పించబడ్డాయి. ఈ హక్కులను మనం నిరంతరాయంగా పొందగలగాలంటే తప్పనిసరిగా మన రాజ్యాంగం మనందరి చేత గౌరవించబడాలి, పూజింపబడాలి మరియు రక్షించబడాలి.“ రాజ్యాంగం ఎంత గొప్పదైనప్పటికీ దానిని అమలు చేయవలసిన వారు చెడ్డవారైతే.. చెడ్డ రాజ్యాంగంగా మారే అవకాశం ఖచ్చితంగా ఉన్నాయి” భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రాజకీయ ప్రజాస్వామ్యాన్ని మనం ఎంత గొప్పగా నిర్మించుకున్నా.. ఆ రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యంగా మార్చాలని ఈ దేశ నిర్మాణంలో భాగంగా రాజ్యాంగ సభలో హెచ్చరించారు బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్. సామాజిక ప్రజాస్వామ్యం అంటే స్వేచ్ఛను, సమానత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని జీవన సూత్రాలుగా మలుచుకోవటం. ప్రతి బిడ్డకి కుల, మత, ప్రాంత, జాతి, భాషా భేదం లేకుండా నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత ఆరోగ్యం, సామాజిక న్యాయం పొందగలిగే ఏర్పాటు కల్పించడం. పేదరికాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలన చేసి అందరికి ఎదిగే అవకాశాలు సృష్టించడం. ఆస్పృశ్యత, కులతత్వం, బానిసత్వం, సామాజిక వివక్ష మరియు అత్యాచారాలు వంటి సామాజిక రుగ్మాతల నుండి రాజ్యాంగ రక్షణ కల్పించడం. ప్రతీ పౌరుడి ఆర్థిక అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు కల్పించడం. ఈ రకమైన సామాజిక ప్రజాస్వామ్యం నిర్మించుకోకపోవటం వలన నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్ వంటి దేశాలు ప్రజాగ్రహానికి గురై కుప్పకులిపోతున్నాయి. అలాగే రాజకీయ వ్యవస్థలో పాలకులు అవినీతి పాల్పడటం, విచ్చలవిడి అధికార దుర్వినియోగం చేయటం, దేశాదాయాన్ని కొల్లగొట్టి సంపదను కేంద్రీకృతం చేయటం, అధికారం పొందటం కోసం నియంత్రుత్వాన్ని, గుండయిజాన్ని పెంచి పోషించడం వంటి అప్రజాస్వామిక పాలన వలన దేశాల భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతున్నాయి. అందువలన రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ఎంత పటిష్టంగా నిర్మించుకున్నా.. సామాజిక ప్రజాస్వామ్యం అంతకు రెట్టింపుగా అమలు కావాలి. అప్పుడే ఆర్థిక ప్రజాస్వామ్యం కూడా బలోపేతం కాగలుగుతుంది.

“ మన భారత రాజ్యాంగాన్ని విద్యావ్యవస్థలో భాగం చేస్తూ పాఠ్యపుస్తకంగా తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఓటుహక్కు కలిగిన ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం గూర్చి తెలుసుకొని తనకు, దేశానికి కావలసిన నిజమైన సేవకులను గుర్తించి పాలకులుగా ఎన్నుకొనుటకు అవకాశం కల్పించాలి.”

తద్వారా ప్రజలు, ప్రభుత్వాలు ఉత్తమైన రాజ్యాంగ నియమాలను, సంప్రదాయాలను పాటిస్తూ భారతజాతిని ప్రగతి పథంలో నడిపిస్తారని మనందరం ఆశిద్దాం..

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు



**రావికమతం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాల మంజూరులో స్మార్ట్ రేషన్ కార్డు కీలకమని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు అన్నారు. మండలంలో తట్టబంద లో సోమవారం నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఆయన స్మార్ట్ ఫ్యాషన్ కార్డులు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు రేషన్ పంపిణీలో అవకతవకలుకు చెక్ పెడుతుందన్నారు. ఆర్థికంగా సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ రేషన్ పంపిణీ వేగవంతం చేసేందుకు కొత్త కార్డులను తీసుకొచ్చామన్నారు. ఈ కార్డులకు వినియోగదారులు ఎటువంటి రుసుము చెల్లించవద్దని, నేరుగా ఇళ్ల వద్దకే అధికారులు కార్డులు తెచ్చి ఇస్తారని తెలిపారు. తప్పులు దొర్లిని యెడల సవరించుకునేందుకు కూడా సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. ప్రాధాన్యత క్రమంగా రావికమతం నుంచి తోటకూరపాలెం వరకు వెళ్లే రహదారిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు దసరా సందర్భంగా వాహన మిత్ర పథకంలో ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీల లో అన్నిటిని అమలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోమటి శంకరరావు,జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాయుడు,చోడవరం నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి ,సర్పంచ్ గోకివాడ రమణ,ఎంపీటీసీ పిల్ల శేషు, చోడవరం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె సాంబశివ , తహశీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేములపూడి బీసీ హాస్టల్‌లో చనిపోయిన విద్యార్థిని మరణంపై విచారణ చేయాలి



**నర్సీపట్నం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** వేములపూడి బీసీ హాస్టల్లో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన నా కుమార్తె హాసిని మరణం పై సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ. హాసిని తల్లి ఆర్డీవో వివి రమణకు స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగింది. వేములపూడి బిసి బాలికల హాస్టల్ విద్యార్థిని హాసిని ఈ నెల 12 మరణించింది. 11తేదీ అర్ధం రాత్రి నుండి కడుపు నొప్పితో బాధ పడుతున్న, విషయం హాస్టల్ సిబ్బంది కి తెలియపరిచినా, తమకు ఎటువంటి కబురు చెప్ప లేదని శుక్రవారం ఉదయం వరకూ హాస్పిటల్ కి హాస్టల్ వార్డెన్ మరియు సిబ్బంది తీసుకు వెళ్లకపోవటంతో సీరియస్ అయ్యిందని అందువలన నా కూతురు చనిపోయింది అని విలేకరులకు తెలిపారు. గురువారం చెప్పి ఉంటే నా కుమార్తె ను కాపాడుకుండేదాన్ని అని అన్నారు. అదే రాత్రి హాస్టల్ లో హాసిని రూమ్ లో పాము వస్తే, బైట వారితో చంపి పడేసారని తన చిన్న కుమార్తె చెప్పింది. కావున నా కూతురు మరణం పై సమగ్ర విచారణ విద్యార్థుల మరియు మా సమక్షంలో బహిరంగాను జరపాలని తల్లి రంగాల నాగమణి, కుటుంబం సభ్యులు తో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు. ఎల్ గౌరీ, ట్రెజరర్ కె.వి సూర్యప్రభ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాంతియుత ధర్నాకు వైసిపి సన్నాహాలు



**నర్సీపట్నం, సెప్టెంబరు 15, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ను కూటమి ప్రభుత్వం పి పి పి విధానంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నందున దానికి నిరసనగా 18వ తేదీ గురువారం నాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించే రోజున నర్సీపట్నం అబిద్ సెంటర్ లో ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం. చేపడుతున్నామని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ తెలిపారు . ఈ సందర్భంగా పర్మిషన్ కోసం నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావుకు దరఖాస్తు సమర్పించారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మునాయుడుకు అభినందనలు వెల్లువ



**రావికమతం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** చోడవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నామినేట్ అయి పదవి స్వీకరించిన కర్రీ తమ్ము నాయుడును బిజెపి కార్యకర్తలు సోమవారం ఘనంగా సన్మానించారు. రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన కర్రీ తమ్ము నాయుడు ను చోడవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నామినేట్ చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు సమక్షంలో ఆదివారం చోడవరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ గా తమ్ము నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన విషయం కూడా తెలిసిందే. సహచర మిత్రుడు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుచ్చంపేటలో ఆయన స్వగృహానికి రావికమతం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు, మేడివాడ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అయిన గూటాల చిన్న తరలి వెళ్లి అభినందించారు.. ఈ కార్యక్రమంలో రావికమతం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి దంట్ల సత్యనారాయణ, రోలుగుంట మండల బిజెపి పార్టీ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 15 వరకు గాలికుంటు వ్యాధి నివారణ వాక్సినేషన్

## -పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని కె.కోటపాడు పశు సంవర్ధక శాఖ ఏడీఏ దినేష్ కుమార్ సూచించారు. సోమవారం దేవరాపల్లి మండలంలోని కలిగొట్లలో ఈ వ్యాధి రాకుండా 4 నెలలు దాటిన పెయ్యలకు టీకాలు వేసే కార్యక్రమం పోస్టర్ ను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. సోమవారం నుండి పాడి రైతుల ఇంటికి వెళ్లి పశువులకు సిబ్బంది వ్యాక్సినేషన్ వచ్చే నెల 15వ తేదీ వరకు వేయనున్నట్లు ఏడిఏ తెలిపారు. ఈ టీకాల కార్యక్రమంలో మూడు నెలలు దాటిన పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని, పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు అండగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక పాడిపశువు ఉన్నవారికి ఇంకొక పాడి పశువు కొనుగోలు రైతులకు చాలా ఉపయోగకరమైన పథకం అని, రైతు ఆదాయం పెంచడానికి ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. రైతులు నచ్చిన ప్రాంతీయ సంతలో కూడా పశు కొనుగోలు చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు జి. గాయత్రీ దేవి, కే హెచ్ పి మంజుషారాణి, ప్రియాంక, సచివాలయ పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు కాల సంచి టీకాలు



**నందిగాం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** దేవపురం గ్రామంలో పాడి రైతులందరివి అన్ని వయసు గల పాడి పశువులకు కాలసంచటేకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు పశు సంవర్ధక సహాయకుడు సత్యం, నందిగాం మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏదూరు కామరాజు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సహకార రంగం అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

## - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

## - కలిగొట్ల పిఎసిఎస్ చైర్మన్ దొగ్గ దేముడు నాయుడు ప్రమాణ స్వీకారం



**దేవరాపల్లి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** సహకార రంగం అభివృద్ధికి సొసైటీ అధ్యక్షులు చిత్తశుద్ధితో పనిచేయాలని, కూటమి ప్రభుత్వం రైతాంగానికి ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని కలిగొట్ల పిఎసిఎస్ నూతన అధ్యక్షులుగా దొగ్గ దేముడు నాయుడు, డైరెక్టర్లుగా కాసుబాబు, నరసింహారావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నూతన అధ్యక్షులను, డైరెక్టర్లను సత్కరించి అభినందించారు. ఈ సభలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ నవంబర్ నాటికి చుక్కనీరు వృధా కాకుండా రైతు ఏడాదికి రెండు పంటలు పండించే విధంగా రైవాడ నీరు పుష్కలంగా అందిస్తామన్నారు. రైతు వ్యవసాయ లాభాసాటి పంటలు వైపు మొగ్గు చూపాలన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, పిఎసిఎస్ నూతన అధ్యక్షులు దొగ్గ దేముడు నాయుడు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ బాధ్యతగా పనిచేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలన్నారు. కలిగొట్ల శారదా నదిపై అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన పనులు త్వరలో పూర్తవుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారుకు గ్రామస్తులు జ్ఞాపకను అందజేసి సత్కరించారు. అంతకుముందు సీనియర్ నాయకులు దొగ్గ అన్నం నాయుడు, ఇటీవల అకాల మరణం చెందిన శ్రీనును స్మరిస్తూ ఘనంగా అర్పించారు. కార్యక్రమానికి కలిగొట్ల పిఎసిఎస్ పరిధిలోని తిమిరాం, మామిడిపల్లి, బి.కింతాడ అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, మాడుగుల పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాసు, రైవాడ జలాశయం కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, దేవరాపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పూడి సత్యారావు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, మాజీ ఎంపీపీ రావాడ సింహాద్రి నాయుడు, మండల మాజీ అధ్యక్ష కార్యదర్శులు బండారు రామారావు, శరఖాన సూర్యనారాయణ,కొమర బాబురావు, లెక్కల సత్యనారాయణ, అవుగడ్డ కోటిపల్లి నాయుడు,గొర్రుపోటు నరసింహనాయుడు, చామంతుల వెంకన్న దొర, ఎస్. కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై ఏపీటీఎఫ్ నిరసన..



**నరసన్నపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** ఏ పి టి ఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరసన వారంలో భాగంగా సోమవారం తాలూకా కేంద్రాలలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమ నిర్వహించారు. ఏపీటీఎఫ్ బృంద ప్రతినిధులు అంతా నరసన్నపేట తాహసిల్దార్ పత్రం అందించారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై 15 నెలలుగా నిర్లక్ష్య భావంతో ఉందని, ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు.

ఏపీటీఎఫ్ అందించిన వినతి పత్రంలో ముఖ్యాంశాలు పెండింగ్లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేయాలి, సిపిఎస్ రద్దు చేయాలి తక్షణమే కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 అమలు చేయాలి, పి ఆర్ సి కమిషన్ వేసి ఐ. ఆర్ ప్రకటించాలి,అన్ని రకాల బకాయిలు చెల్లించాలి ఈ హెచ్ ఎస్, పరిమితిని 25 లక్షలు పెంచాలి, యాప్స్,అసెస్మెంట్ బుక్ లెట్ విధానం రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రతినిధులు సిహెచ్. ధర్మారావు, ఆర్. నరసింహులు, సిహెచ్. వెంకటేష్, కె. వేణుగోపాల్ దాకోజీ షణ్ముఖరావు, కరణం సూర్యనారాయణ, మార్పు రమణ, పోలాకి, నరసన్నపేట ఏ పి టి ఎఫ్ ప్రతినిధి బృందం పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యమే రైతుల సంపద



**రణస్థలం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ( ఎన్ ఏ డి సి పి )లో భాగంగా నిర్వహించిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బంటుపల్లి పంచాయతీ లో నిర్వహించారు. ముఖ్య అతిధిగాఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొని రైతుల పశువులకు స్వయంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల వ్యాధుల నియంత్రణ ద్వారా పాల ఉత్పత్తి పెరిగి రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ అధికారిణి వై. పూర్ణిమ ( వి ఏ ఎస్ ), అనూష, రవి ( ఏ హెచ్ ఏ ) పాల్గొన్నారు.

## దూకలపాడులో ఘనంగా హిందీ దివాస్..



**నరసన్నపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దూకలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయిని హాజిరాబాన్ బేగం ను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు హిందీలో ప్రదర్శించిన తెనాలి రామకృష్ణ నాటిక పలువురిని ఆకట్టుకుంది. రాజభాష హిందీ అందరూ నేర్వాలని, హిందీ భాషతో ఎక్కడైనా రాణించగలమని, ప్రతి ఒక్కరూ భాష ప్రాధాన్యతను గుర్తించాలని ప్రధానోపాధ్యాయులు అన్నారు కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కె.వి రమణయ్య ,అప్పలనాయుడు, ప్రభావతి ,కల్పన, త్రినాధరావు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశం..



**పోలాకి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం చీడి వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి. నరసింగరావు ఆధ్వర్యంలో సోమవారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ఇంటిదగ్గర చదువుతున్న విధానము,తల్లిదండ్రుల బాధ్యతలు, ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరు కావడం, చెడు అలవాట్లకు దూరంగా ఉంచడం, మొదలగు విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. అనంతరము పాఠశాలలో హిందీ దివాస్ నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయులను గౌరవించారు. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాకివలసలలో 10వ ఆయుర్వేద దే ర్యాలీ...




**నరసన్నపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకివలస ఆయుర్వేద వైద్యురాలు వెలమల సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో 10వ ఆయుర్వేద డే ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఆయుర్వేద వైద్యం ఉపయోగాలు, పరిసరాలలో లభిస్తున్న ఆయుర్వేద వైద్య విధానము పై అవగాహన కల్పిస్తూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. పురాతన కాలము నుండి ఆయుర్వేదం అద్భుతమైన ఔషధాలు అందిస్తూ అనేక రోగాలను నిర్మూలన చేస్తుందని, ఆయుర్వేద వైద్య విధానం నేడు ప్రపంచ దేశాలన్నీ ఆచరిస్తున్నాయని డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయ కలయకలో పూర్వ విద్యార్థులు




**రణస్థలం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** లావేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990–91 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ముప్పిడి సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అప్పటి హెడ్మాస్టర్ ఆనంద సాగర పట్నాయక్, సైన్స్ టీచర్ సత్యవతి మూర్తి దంపతులు, డ్రిల్ మాస్టర్రెడ్డి లక్ష్మణరావు, హిందీ మాస్టర్ గౌరీపతి దంపతులు, లెక్కలు మాస్టారు కుమార్, డ్రాయింగ్ మాస్టర్ రాజు లు హాజరయ్యారు. హెడ్మాస్టర్ ఆనంద్ సాగర్ పట్నాయక్ మాట్లాడుతూ ఎక్కువ సంవత్సరాలు లావేరు లోనే డ్యూటీ చేయడం వల్ల ఇది సొంత స్కూల్ లా భావిస్తున్నానని చదువుతోనే దేన్నైనా సాధించగలమని ఇప్పటికీ తాను ఉపాధ్యాయ వృత్తిని దైవంలా భావిస్తున్నానని అన్నారు. మిగిలిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాడు క్లాసులో చేసిన చిలిపి పనులను జ్ఞాపకం చేసుకుంటూ నవ్వుకున్నారు. పూర్వ విద్యార్థులు పరిచయ వేదికలో ఏరా పోరా అంటూ పాత రోజులను గుర్తు చేసుకున్నారు. గురువులను దుస్సాలువలతో సత్కరించి, మెమొంటోలు గురుదక్షిణ అందించి సన్మానించారు. భోజన అనంతరం పిల్లల డాన్సులతో సంతోషంగా గడిపారు. సినిమా పాటలకు చిన్నపిల్లల్లా స్టెప్పులు వేస్తూ మర్చిపోలేని మధుర జ్ఞాపకాలను సొంతం చేసుకున్నారు. ప్రతి ఒక్కరికి పదవ తరగతి ఒక మధురమైన అనుభూతి అంటూ, వాట్సాప్ , సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు.

## విలువలతో కూడిన జీవితం సమాజం మెప్పు పొందుతుంది

– గులోనా



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** వృత్తి బాధ్యతలో నీతి నియమాలు పాటించడం నిబద్ధతతో సేవలందించడం వల్లనే సమాజం గుర్తింపు లభిస్తుందని, రచయిత స్వామి వివేకానంద జాతీయ అవార్డు గ్రహీత గురుగుబెల్లి లోకనాథం పేర్కొన్నారు.. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా మూడున్నర దశాబ్దాల పాటు సేవలందించి పదవీ విరమణ చేసిన సత్తారు ఆనందరావు అభినందన సభలో గులోనా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో సమాజంలో ఎలాంటి బాధ్యతలు చేపట్టినా విలువలతో నింపగలిగితేనే జీవితానికి సంతృప్తత చేకూరుతుందని తెలిపారు..కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సత్తారు అరుణకుమారి ఆనందరావు దంపతులను ఘనంగా సన్మానించారు..

# పీజీఆర్ఎస్‌కు భారీ సంఖ్యలో ఫిర్యాదులు

**- సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**: ఆర్డీవో వివి రమణ**



**నర్సీపట్నం, సెప్టెంబరు 15, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆర్డిఓ వి వి రమణ ఆదేశించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుకు జవాబు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. నర్సీపట్నం తాసిల్దార్ రామారావు. డి డి ఓ నాగలక్ష్మి తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. పరిష్కార వేదికకు 22 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు . వితంతు పెన్షన్లు భూ సమస్యలు సరిహద్దు తగాదాలు పై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. గొడవలతో ఉన్న భూములు పరిష్కారం కాని సమస్యలు తరచుగా వస్తున్నాయని సంతృప్తి చెందేలా పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోరు ప్రారంభించిన ఎంపీటీసీ 2 బైలపూడి దేముడు బాబు



**సబ్బవరం, సెప్టెంబరు 15, మేజర్‌న్యూస్:**సబ్బవరం మండలం, ఆదిరెడ్డి పాలెం గ్రామంల పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల. రమేష్ బాబు ఆదేశాలు మేరకు సబ్బవరం పంచాయతీ ఆదిరెడ్డిపాలెం గ్రామంలో మండల ప్రజాపరిషత్ నిధులు తో (%వీుజ%-2) బైలాపూడి. దేముడుబాబు అధ్యర్యంలో బోర్ ప్రారంబించడం జరిగింది. మరియు రేషన్ స్మార్ట్ కార్డ్స్ ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు సబ్బవరం సర్పంచ్ దేడ్డం ప్రసాద్ , ఎంపీటీసీ బైలాపూడి. దేముడుబాబు , చైర్మన్ కోటనా. అప్పారావు ,ఆదిరెడ్డి. పోతుబాబు, ప్రతిభ స్కూల్ రమణ , సబ్బవరపు. పైడాంనాయుడు , గొర్లి కనకం, కోటనా. సన్నిబాబు, సబ్బవరపు. రామకృష్ణ, మడ్డు. రమేష్ మరియు గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమం లో పాల్గునడం జరిగింది.

# అనుమతులు లేకుండా ఎరువులు విక్రయిస్తున్న ఇరువురు వ్యాపారులు

**- 33 బస్తాలు ఎరువులు**

**- 15 బస్తాలు పిడిఎఫ్ బియ్యం స్వాధీనం**



**రావికమతం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** ఎటువంటి అనుమతులు లేకుండా కిరాణా దుకాణాల్లో ఎరువులు విక్రయిస్తున్న ఇరువురు వ్యాపారులపై సోమవారం కేసులు నమోదు అయ్యాయి. విశాఖపట్నం విజిలెన్స్ రీజినల్ కార్యాలయం అగ్రికల్చర్ ఆఫీసర్ శంకర్ లాల్ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు లు ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో వ్యాపారులు కొనగళ్ళ సురేష్, పసుమర్తి సంతోష్ వద్ద కలిపి పోటాష్ 20 బస్తాలు, ఎస్ ఎస్ 5 బస్తాలు, అమోనియం ఫాస్ఫేట్ 8 బస్తాలు అలాగే పిడిఎస్ బియ్యం 15 బస్తాలు కనుగొన్నమని తెలిపారు. ఎరువులు విక్రయానికి సంబంధించి వీరికి ఎటువంటి అనుమతులు లేనందున కేసు నమోదు చేసి ఎరువులు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. తదుపరి చర్యలకు రావికమతం రెవెన్యూ, పోలీస్ అధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

# వాడ్రపల్లి గౌరీ పరమేశ్వరుల నిర్మాణమునకు విరాళములు



**మునగపాక, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో గౌరీ యూత్ నిర్మిస్తున్న గౌరీ పరమేశ్వరుల నూతన ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఇప్పటికే ఆలయ మండపం పనులు పూర్తి అయ్యాయి,గుడి రాజగోపురం పనులు జరుగుతున్నాయి. ఆలయ నిర్మాణానికి కొయిలాడ దశవతారం 1లక్ష రూపాయలు విరాళం అందించారు.కొయిలాడ దశావతారం సహకారం తో కొయిలాడ దొరప్పలనాయుడు కుమారులు,లక్ష నూట పదహార్లు, అలాగే విశాఖ పట్నం అనాల అంజిబాబు, పవర్ టెక్ ఇండస్ట్రియల్ సొల్యూషన్ ఎండి -50,000, డాక్టర్ సురేష్ డాల్ఫిన్ డియోగ్నటిక్స్ ఎండి -50,000,టి . పూర్ణ చంద్రరావుభూమాత ఎస్టేట్స్ చైర్మన్ -25000, సి.పురుషోత్తమరెడ్డి,సెంటర్ పాయింట్ హొటల్ -20,000 విరాళాలు అభివృద్ధి దాత కోయిలాడదశావతారం ద్వారా విరాళాలు సమకూర్చారని గౌరీ యూత్ సభ్యులుతెలిపారు, విరాళ దాతలకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా గౌరీయూత్ సభ్యులు దశావతారం ను సన్మానించారు.

# శాఖ గ్రంథాలయంలో చదివి ఉద్యోగం పొందిన యువతను ఆదర్శంగా తీసుకోండి

**: సీఐ గోవిందరావు**







**నర్సీపట్నం, సెప్టెంబరు 15, మేజర్‌న్యూస్:** 2024-2025 సంవత్సరంలో శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం లో చదివి ఉద్యోగం పొందిన యువతకు సోమవారం గ్రంధాలయధికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావుచే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంనకు అతిధులుగా టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు గారు, ఎంఈఓ 1 సిహెచ్. తలుపులు, ఎంఈఓ 2 నాగేంద్ర పాల్గొన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు మాట్లాడుతు ఉద్యోగంలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులు చేసిన త్యాగానికి ఋణం తీర్చుకోవాలని, సమాజానికి గుర్తుండిపోయే విధంగా మీ సేవలు ఉండాలని కోరారు.ఉద్యోగం రానివారు క్రుంగిపోకుండా ప్రయత్నించాలని తప్పక విజయం సాధిస్తారని అన్నారు . పేద కుటుంబంలో పుట్టి ఈ స్థాయికి ఎదిగానని నా తల్లిదండ్రులు నన్ను చదువుకోడానికి ఎంతో ప్రోత్సహించారని అన్నారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు రుణం తీర్చుకోవాలని అన్నారు. ఎంఈఓ తలుపులు మాట్లాడుతు గ్రంధాలయం లో వున్న సౌకర్యాలు, పుస్తకాలు వినియోగించుకొనుటవలన ఎక్కువ జ్ఞానాన్ని, అన్ని పోటీపరీక్షలకు సిద్ధపడవచ్చని అన్నారు. ఉద్యోగం పొందిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. ఎంఈఓ నాగేంద్ర మాట్లాడుతు ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, దేశభవిష్యత్తుకు ఉపయోగపడె యువతను అందించాలని కోరారు. పోలీస్ శాఖలో ఉద్యోగం పొందిన వారికీ సమాజానికి ఎక్కువ సేవలను అందించాలని కోరారు. డీఎస్సీ 2025 లో ఉద్యోగం పొందిన. శివ మాట్లాడుతు 2018 %ఋుజ% లో %యశీఎ% రానందుకు క్రుంగిపోకుండా కష్టపడి చదివి ఈసారి ఉద్యోగం పొందడం, అందుకు దమయంతి మేడం మాకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి ఎంతో సహకరించి నా విజయానికి కారణమయ్యారని అన్నాడు. స్టేట్ 9 వ ర్యాంక్ సాధించిన వెస్ట్ గోదావరి యువకుడు. త్రిమూర్తులు మాట్లాడుతు నేను ఈ జిల్లా వ్యక్తిని కానప్పటికి ఇక్కడి వారందరు నన్ను బాగ ఆదరించారాని, మరి ముఖ్యముగా లైబ్రరీ అండ్ దమయంతి నాకు కావలసిన పుస్తకాలు అన్ని అందుబాటులో ఉంచి నా విజయానికి కారణమయ్యారని అన్నాడు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ మాట్లాడుతు ఉద్యోగం పొందిన వారందరు తమతమ వృత్తిలో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. ఉద్యోగం పొందిన వారిని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంఈఓ లు ల చేతులమీదుగా వారికందరికి ఘనంగా సన్మానం జరిగింది.పోలీస్ శాఖలో ఉద్యోగం పొందిన వారికీ డిపార్ట్మెంట్ తరుపున కూడా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రంధాలయధికారిణి. దమయంతి ని ఉద్యోగం పొందిన 8 మంది ఆనందంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠకులు, యువతీయువకులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసమే యుటిఎఫ్ రణభేరి

**యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు**



**పలాస, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** ఆర్థిక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15 నుండి 19 వ తేదీ వరకు రణభేరి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో రణభేరి ప్రచార జాత కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా పలాస కేంద్రంగా కాశీబుగ్గ బస్టాండ్ దగ్గర రణభేరి కార్యక్రమాన్ని డప్పు మోగించడం ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా సాల్ట్ పథకాన్ని విద్యారంగంలో తీసుకువచ్చి పాఠశాలల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని,అదే సాల్ట్ పథకాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎన్రోల్మెంట్ పెరగక పోగా తగ్గుదల కనిపిస్తుందని దీనికి కారణం ఉపాధ్యాయులు సరిగా బోధన చేయడం లేదని చెప్పడాన్ని యూటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.పాఠశాలల్లో ప్రారంభమైన యోగేంద్ర పేరుతో వారం రోజులు,మెగా పి.టిఎం పేరుతో 15 రోజులు, కర్మయోగి పిఫోర్ యాప్ అన్ని అప్లోడ్ చేసుకోవటాలు సమాచారాన్ని అధికారులకు పంపించటం తోటే పాఠశాల సమయం మొత్తం హరించబడుతుందని,పిల్లలకు నాణ్యమైన విద్య ఒక అక్షరం కూడా చెప్పే అవకాశం ఈ ప్రభుత్వం ఇవ్వటం లేదని విమర్శించారు.ప్రపంచ బ్యాంకుకు గణాంకాలు ఇవ్వడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందా అని సూటిగా ప్రశ్నించారు.పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులని తీవ్రంగా కించపరుస్తున్నటువంటి అధికారులు వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించారు.ఇలా ఉపాధ్యాయులపై పెత్తనం చేసే అధికారులు ఒక వారం రోజులపాటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి సాధక బాదకాలు గమనించాలని కోరారు.అక్షరాలు రాని పిల్లలకు విద్యా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కానీ విద్యా శక్తి కార్యక్రమం ఇప్పుడు పిల్లలకు అక్షరాలు నేర్పడం కాకుండా ఆన్లైన్ లో అప్లోడ్ చేయటం గా మారిపోయిందని విమర్శించారు.బోధనకు మాత్రమే పరిమితం చేయాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలు చుట్టూ తిప్పుతూ ప్రభుత్వ పాఠశాలలనుంచి పిల్లలు బయటికి వెళ్ళటానికి కారణం ప్రభుత్వం, ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు అని ఘాటుగా విమర్శించారు.ఇప్పటికైనా బోధన కోసం మాత్రమే ఉపాధ్యాయులను ఉపయోగించాలని బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని,సెల్ ఫోను లేని పాఠశాలలు ఉండాలని డిమాండ్ చేశారు.శాంతియుత వాతావరణంలో ర్యాలీ చేస్తున్నటువంటి నాయకత్వాన్ని పలాస కేంద్రంలో అరెస్టు చేయటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ,ఖండిస్తున్నామని అన్నారు.ప్రశ్నించే హక్కు కూడా లేకపోవటం సరికాదని రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి అందర్నీ అరెస్టు చేసి సుమారు రెండు గంటలపాటు యాత్రకు విఘాతం కలిగించటాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్.మోహనరావు,రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ 2023 జూలై నుంచి రావాల్సిన 12వ పి.ఆర్.సి చైర్మన్ ని 25 నెలలు పూర్తికావస్తున్న ఇంతవరకు నియమించకపోవడం పట్ల ఈ ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. సిపిఎస్ రద్దు ఊసులేదని, 57 మెమో ని 2003 డిఎస్సి వారికి అమలు చేసి పాతపెన్షన్ ఇవ్వలేదని విమర్శించారు.అందుకని అనివార్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులను నుంచి సమస్యలు సేకరించే దానికోసం యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా రణభేరి ప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ రణభేరి ప్రచార జాత సెప్టెంబర్ 25న గుంటూరు పట్టణంలో ముగుస్తుందని,అప్పటికి ప్రభుత్వం స్పందించుకుంటే అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను కలుపుకుని మరొక బి.ఆర్.టి.ఎస్ రోడ్డు ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులను తొలగించాలని,12వ పిఆర్ సీ చైర్మన్ ని నియమించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా హిందీ భాష దివస్ వేడుకలు



**సారవకోట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బుడితి జడ్పీ హైస్కూలు లో హిందీ భాషా పితామహుడు వ్యూహూర్ రారేంద్ర సింహ జయంతి సందర్భంగా హిందీ భాష ఉపాధ్యాయులు వై.వి అప్పారావు మరియు హిందీ భాష ఉపాధ్యాయులుహిందీ భాష దివస్ వేడుకలలో భాగంగా సోమవారం ఈ భాషా వేడుకలు విద్యార్థులు మధ్య ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటం కు జ్యోతి ప్రజ్వలనలు చేసి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారుఅనంతరం కేక్ కట్ చేశారు హిందీ భాష జాతీయ భాష అని తెలియజేశారు ఈ భాష నేర్చుకుంటే ఇతర మన దేశంలో ఉన్న ఇతరరాష్ట్రాల్లో ఇతర దేశ విదేశాలలో ఉద్యోగాలు పనులు చేసి జీవనం కోసంమనుగడ సాధించవచ్చునని ఈ భాష మాట్లాడ లేకపోతే కనీసం మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో కీకూడా వెళ్లి మనుగడ సాధించలేరని ఈ భాష గొప్పతనము ప్రాముఖ్యత గురించి తెలియజేశారు ఈ భాష పై విద్యార్థులు కు ప్రతిభ పోటీలు నిర్వహించి బహుమానాలతో సత్కరించారుఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు జి రాము అధ్యక్షతన నిర్వహించారు హిందీ భాష ఉపాధ్యాయులతో పాటు స్థానిక ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

**నరసన్నపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం చిక్కాల వలస ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు సోమవారం పరిశీలించారు. విద్యార్థుల అకాడమిక్ స్టాండర్డ్స్ పరిశీలించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు ప్రభుత్వ మెనూ ప్రకారం ప్రతిరోజు, రుచిగా రుచిగా అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులు ఉన్నారు.



## ఉపా ఉపాధి హామీ పథకం నిధులు ఖర్చులు గ్రామసభల్లో వెల్లడించారు



**సారవకోట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ఖర్చులు వినియోగంపై గ్రామాల్లో లబ్ధిదారులు చేసిన పనులు పై సోషల్ ఆడిట్ తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిఇంటింటికి వెళ్లి విచారణ లు చేసి వీటిపై గ్రామసభలు సోమవారం నిర్వహించారు వివరాలు ఇలా ఉన్నాయి సారవకోట పంచాయతీ పరిధిలో 69,93,155 వెంకటాపురం లో 63,04,036 అనుపురం లో 33,23,244 కిన్నెర వాడలో 82,41,011 గోవర్ధనపురంలో 1,53,81,083 ఖర్చు జరిగినట్లు డిఆర్పీలు వెల్లడించారు పని వివరాలు చెరువుల్లో మట్టిని తొలగించే పనులు రెవెన్యూ ప్లాంటేషన్ పనులు ఎస్ఎంసి ట్రెన్స్ పనులు ఫారం ఫారం పాండ్స్ త్రవ్వకం పనులు ఉద్యానవన మొక్కలు పెంపకం పనులు మరికొన్ని రకాల పనులు చేసి ఉన్నారు ఈ పనుల్లో కొలతల్లో తేడాలు ఉన్నట్లు మస్టర్లు దిద్దుబాట్లు ఉన్నట్లు కొంతన నిధులు అదనంగా చెల్లింపులు జరిగినట్లు కొంత నిధులు దుర్వినియోగమైనట్లు గుర్తించారు డిఆర్పీలు చదివి వినిపించి వెల్లడించారు ఈ గ్రామ సభకు సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు స్థానిక ప్రజాప్రతినిధులు సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి సూర్యనారాయణ ఏపీవో నారాయణరావుసాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులువేతనదారులు బాధితులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**పోలాకి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి అథెలిటిక్స్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక అవ్వడం జరిగిందని, ప్రతిభ చూపిన విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో సత్కరించడం జరిగిందని ప్రిన్సిపల్ అన్నారు. ఫిజికల్ డైరెక్టర్ ఎం నీలం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు వివరాలు డి భాను సెకండ్ ఎంఈసి లాంగ్ జంప్ ఫస్ట్ ప్లేస్, షార్ట్ పుట్ ఫస్ట్ ప్లేస్. పి తేజేశ్వరి ఫస్ట్ బైపిసి 5 ఫస్ట్ ప్లేస్. జి యశస్వి ఫస్ట్ బైపిసి - సెకండ్ ప్లేస్. పి ఝాన్సీ 8వ తరగతి-600 మీటర్స్ థర్డ్ ప్లేస్ , 1600 మీటర్స్ థర్డ్ ప్లేస్ ఎస్ జి ఎఫ్ మండల్ లెవెల్ 12 మంది విద్యార్థులు డివిజనల్ స్థాయికి సెలెక్ట్ అవ్వడం జరిగింది.

# పాడి రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేయూత



**ఆమదాలవలస, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలంలో అక్కివరం, తోటాడ గ్రామాల్లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా ప్రభుత్వం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లోని పాడి రైతులంతా ఈ ఉచిత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల సబ్సిడీపై రైతులకు దాణా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం రైతులకు ఆర్థిక చేయూతను ఇస్తుందన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వైసిపి పాలన అంతా దోచుకోవడమే లక్ష్యంగా రైతుల పేరుతో పథకాలను ఏర్పాటు చేసి నిలువునా మోసం చేశారని ఆరోపించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి జి.నారాయణరావు, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, సర్పంచ్ ప్రతినిధి గురుగుబెల్లి నీలా రావు, టిడిపి నాయకులు బెండి రాము, తాంద్ర హరి తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా ప్రారంభమైన సర్వసభ్య సమావేశం

**- సభ్యులకు సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం**




**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం వేదికగా ప్రతి మూడు నెలలకు ఓసారి స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రధానమైన ఈ సమావేశం ఆలస్యంగా ప్రారంభం అవడం విశేషం. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైంది. సమయానికి హాజరు కాకుండా గైర్ హాజరైన కొన్ని శాఖ అధికారుల తీరుపై సభ్యులు అగ్రహారం వ్యక్తం చేపి నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోకు సభ్యులు సూచించారు. దీనికి తోడు అధికారులు కూడా కొంతమంది ఎంపీటీసీ సర్పంచులకు సమాచారం నోటీసు ఇవ్వకపోవడంతో సభ్యులు ఆలస్యంగా హాజరయ్యామని అన్నారు. ఈ సమావేశంలో ఆయా పంచాయతీ పరిధిలోని ఎంపిటిసిలు సర్పంచులు హాజరై వారి పంచాయతీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కరించేందుకుగాను స్థానిక మండల అధికారులు ఉన్నత అధికారులకు నివేదికలు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. అయితే సర్వసభ్య సమావేశంలో హాజరయ్యే సభ్యులకు స్థానిక అధికారులు సమాచారం ఇవ్వకపోవడంతో సభ్యులు స్థానిక ఇన్చార్జి ఎంపీడీవో పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం ఇవ్వకుండా ఏ విధంగా మేము హాజరు అవుతామని ఇటువంటి ప్రాధాన్యత కలిగిన సమావేశానికి అధికారులు ముందస్తుగా నోటీసులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని వారు ఎంపీడీవోను హెచ్చరించారు. స్థానిక మండల ఎంపీపీ బి ఈశ్వరి అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గసభ పంచాయితీ జంగిడి వలస, గొందివలస, సిమిలిగుడ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జంగిడి వలస పాఠశాలలో పూర్తిస్థాయి ఉపాధ్యాయుడిని నియమించాలని ఆ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత ఎంఈఓ 2 జి గెన్ను దృష్టికి తీసుకెళ్లింది. స్వర్ణాయిగూడ పాఠశాలలో ఉన్న ఎల్ఈడి టీవీను అక్కడి అప్పటి ఉపాధ్యాయుడు తీసుకెళ్లి పాత టీవీని స్కూల్లో పెట్టినట్లుగా కంద్రం పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ పోరం మండల అధ్యక్షుడు కే హరి ఎంఈఓ దృష్టికి తీసుకువచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన నిలదీశారు. దీంతోపాటు పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ వైస్ ఎంపీపీలు ఎస్ ఆనంద్, పి లలిత, ఇన్చార్జ్ ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి ఆటనమాస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగాలో ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు




**నర్సీపట్నం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సెప్టెంబర్ 15 భారత రత్న అవార్డు గ్రహీత గ్రేట్ ఇంజనీరింగ్ పితామహుడు సర్ మోక్షగుండం విశ్వశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా ఆర్ ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అతిథులుగా విశాఖ స్టీల్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మెటీరియల్ నిర్వహణా శాఖ ఏ. సుబ్రహ్మణ్యేశ్వర రావు,డిప్యూటీ జనరల్ మేనేజర్ రాంకో సిమెంట్స్ లిమిటెడ్ మరియు శ్రీ యువరాజ్, మానవ వనరుల నిర్వహణ మేనేజర్ సికందర్ బాషా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు. ఈ సందర్భంగా సికందర్ బాషా మాట్లాడుతూ ఎవరైతే ఇంజనీరింగ్ లో సంపాదించిన విజ్ఞానాన్ని ఆచరణలో పెడతారో వారే నిజమైన ఇంజినీర్లు గా పరిగణించ బడతారన్నారు. ఇంజనీర్ అనే వాడు ఉన్న సాంకేతికను అనుసరిస్తూ, కొత్త ఆవిష్కరణలు చేయాలన్నారు. ప్రతీ ఇంజనీర్ కు ఇంటెగ్రిటీ, పాషన్ , నైపుణ్యం మరియు క్రమశిక్షణ ఉండాలని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ నేర్చు కున్న విషయ మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యల పర్సిస్కారం కోసం అనువర్తనం (అప్లికేషన్ ) చేయడం ద్వారా జీవితం లో అభివృద్ధి సాదించ గలుగుతారని చెప్పారు. యువరాజ్ మానవ వనరుల నిర్వహణ మేనేజర్, రాంకో సిమెంట్స్ లిమిటెడ్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వశ్వరయ్య పట్టుదల, నిబద్ధత, సమయపాలన, అంకితభావం నేటి యువ ఇంజనీర్లకు ఆదర్శప్రాయం అని,ఆయన జీవితం, సేవలు యువతకు స్ఫూర్తినిచ్చి, రాబోయే తరాలను ఇంజనీరింగ్ రంగంలో ముందుకు నడిపిస్తాయి. ప్రిన్సిపాల్ డా ఆర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ అవంతి కళాశాల గత 25 సంవత్సరాలుగా వేల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా తీర్చి దిద్ది ఇస్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థ లో రోబోటిక్స్ లంజెస్ లో బహుమతులు గెలుచుకున్నారని,కళాశాల యొక్క దిన దినాభివృద్ధిని కొనియాడారు. ఇంజనీర్లు దేశాభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నారని, విద్యార్థులు సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యతను మరిచిపోవద్దని అన్నారు. అనంతరం విశిష్ట అతిధులను వైస్ ప్రిన్సిపాల్ డా ఆర్ ప్రసాద్ రావు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. అతిధులు చేతులమీదుగా సాంకేతిక నైపుణ్యం పై వివిధ నమూనాలను తయారుచేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది, ఏవో డానియల్ రాజు పాల్గొన్నారు.

## బైపురెడ్డిపాలెంలో 3.500 నోటు సారా పులుపు ధ్వంసం చేసిన పోలీసులు



**నర్సీపట్నం, సెప్టెంబరు 15, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ . పి శ్రీనివాసరావు కు రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రేవతమ్మ , నర్సీపట్నం రూరల్ ఎస్పై రాజారావు కలిసి, కోటవుట్ల మరియు నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ల సరిహద్దులోని బంగారయ్యపాలెం మరియు బైపురెడ్డిపాలెం గ్రామాలలో నాటు సారా తయారీ దారులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 3,500 లీటర్ల ఎఫ్.జె. వాష్ (పులుపు) స్వాధీనం చేసుకుని, అక్కడే ధ్వంసం చేశారు. అదేవిధంగా, నాటు సారా తయారీకి ఉపయోగించే పాత్రలు మరియు ఇతర వస్తువులను కూడా నాశనం చేశారు.

ఈ సందర్భంగా ప్రజలకు నర్సీపట్నం రూరల్ పోలీసులు తెలియజేసినది ఏమనగా ఎవరు అక్రమంగా నాటు సారా అమ్మినా, లేదా తయారు చేసినా, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా నాటు సారా తయారు చేస్తున్నట్లు లేదా అమ్ముతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## నూకాంబిక అమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 15,మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎస్ మాధవ్ దంపతులు అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మాధవ్ దంపతులను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదం అమ్మవార చిత్రపటాన్ని మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా ఆలయ మర్యాదలు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో కే ఎల్ సుధారాణి, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ కోన తాతారావును సత్కరించిన తోట నగేష్



**పాయకరావుపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** జనసేన నాయకుడు,జిల్లా గ్రంథాలయల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ఇంటికి సోమవారం డిసిసిబి చైర్మన్ కోన తాతారావు విచ్చేశారు. ఈ సందర్భంగా తోట నగేష్ చైర్మన్ కోన తాతారావును మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించి,పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్,కర్రి శ్రీను,దేవాది మంగాదేవి, పులగపూరి అప్పలనరస,ఇంజరపు సూరిబాబు, ఇంజరపు మూర్తి,జగతా శ్రీధర్,పెంకె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కా క్రీడలో ప్రతిభ చాటారు..




**నరసన్నపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలానికి చెందిన విశ్రాంత మిలటరీ ఉద్యోగులు బొమ్మాలి ఖగేశ్వరరావు, సూరపు సురేష్ ఘట్కా క్రీడలో ప్రతిభ చూపుతూ పిల్లలకు కూడా శిక్షణనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పంజాబ్ రాష్ట్రానికి ప్రత్యేకమైన 'గట్కా' ఆటకు నరసన్నపేట ప్రాంతానికి పరిచయం చేసి, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని పథకాలు సాధించారు. 11 జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులతో పోటీ పడి అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి రెండో స్థానం సాధించారు. మొత్తం 8 గోల్డ్ మెడల్స్, 17 సిల్వర్ మెడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్ గెలుచుకొని శ్రీకాకుళం జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ విజయానికి శిక్షణనిచ్చిన ఖగేశ్వరరావు, సురేష్‌లను వైఎంసీఏ సెక్రటరీ గొంతు చిట్టిబాబు ప్రత్యేకంగా అభినందించారు. నరసన్నపేట పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు నాయకులు వీరిని అభినందించారు..

## 85 రోజుల కొత్తమ్మతల్లి ఆధాయం రూ.4.92 లక్షలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** స్థానికంగా వెలసియున్న శ్రీ కొత్తమ్మతల్లి హుండీ ఆధాయం 85 రోజులకు గాను రూ. 4,91,802లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వాహాధికారి రాధాకిష్ణ సోమవారం తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం రావివలస ఈవో జి.గురునాధరావు ఆద్వర్యంలో 85 రోజుల ధర్మహుండీలు లెక్కింపు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ కోరాడ చిన్నగోవింద్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, యూనియన్‌బ్యాంక్ సిబ్బంది, దేవాదాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి రూ.10 వేలు అందజేత'



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని ముక్తాపురం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సవర స్వర్ణ కుమారి భర్త సవర రాజు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం ఆయన స్వగ్రామం సంతోషపురానికి వెళ్లి ఆమెను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నుంచి ఎఫ్ఎపీ సవర స్వర్ణ కుమారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు. సనపల తిరుపతిరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, శ్రీరామ్ చాణుక్య, బొల్ల సింహాచలం ,కొవ్వూరు సింహాచలం ,అరపాకల మోహనరావు, అనిత కుమారి, రమ్య, తిరుపతిరావు, రామారావు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసమే యుటిఎఫ్ రణభేరి




**నరసన్నపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాల రక్షణ కోసం ,విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రచార జాతర రణభేరి కార్యక్రమం జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో రణభేరి ప్రచార జాత కార్యక్రమం జరుగుతుందని, శ్రీకాకుళం జిల్లా పలాస కేంద్రంలో బస్టాండ్ దగ్గర రణభేరి కార్యక్రమాన్ని డప్పు మోగించడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా సాల్ట్ పథకాన్ని విద్యారంగంలో తీసుకువచ్చి పాఠశాల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని, అదే సాల్ట్ పథకాన్ని ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని విమర్శించారు. దీనివల్ల పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నాణ్యత ఎన్రోల్మెంట్ పెరగక పోగా తగ్గుదల కనిపిస్తుందని దీనికి కారణం ఉపాధ్యాయులు సరిగా బోధన చేయడం లేదని చెప్పడాన్ని యూటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలియజేశారు. పాఠశాలల ప్రారంభమైన యోగాగ్ర పేరుతో వారం రోజులు ,మెగా పేరుతో 15 రోజులు, కర్మయోగి పిఫోర్ యాప్ అన్ని అప్లోడ్ చేసుకోవటాలు సమాచారాన్ని అధికారులకు పంపించటం తోటే పాఠశాల సమయం మొత్తం హరించబడుతుందని, పిల్లలకు నాణ్యమైన విద్య ఒక అక్షరం కూడా చెప్పే అవకాశం ఈ ప్రభుత్వం ఇవ్వటం లేదని విమర్శించారు .ప్రపంచ బ్యాంకుకు గణాంకాలు ఇవ్వడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందా అని సూటిగా ప్రశ్నించారు. పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులని తీవ్రంగా కించపరుస్తున్నటువంటి అధికారులు వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించారు .ఇలా ఉపాధ్యాయులపై పెత్తనం చేసే అధికారులు ఒక వారం రోజులపాటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి సాధక బాదకాలు గమనించాలని సూటిగా కోరారు. అక్షరాల రాని పిల్లలకు విద్యా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వాన్ని చర్యలు స్వాగతించిందని, కానీ విద్యా శక్తి కార్యక్రమం ఇప్పుడు పిల్లలు అక్షరాలు నేర్పడం కాకుండా ఆన్లైన్ లో అప్లోడ్ చేయటం గా మారిపోయిందని విమర్శించారు. బోధనకు మాత్రమే పరిమితం చేయాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలు చుట్టూ తిప్పుతూ ప్రభుత్వ పాఠశాలలనుంచి పిల్లలు బయటికి వెళ్ళటానికి కారణం ప్రభుత్వం, ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు అని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా బోధన కోసం మాత్రమే ఉపాధ్యాయులను ఉపయోగించాలని బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని, సెల్ ఫోను లేని పాఠశాల ఉండాలని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణంలో ర్యాలీ చేస్తున్నటువంటి నాయకత్వాన్ని పలాస కేంద్రంలో అరెస్టు చేయటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, ఖండిస్తున్నామని చెప్పారు. ప్రశ్నించే హక్కు కూడా లేకపోవటం సరికాదని రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి అందర్నీ అరెస్టు చేసి ఒక రెండు గంటలపాటు యాత్రకు విఘాతం కలిగించటంను తీవ్రంగా ఆక్షేపించారు.. యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్. మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ 2023 జూలై నుంచి రావాల్సిన 12వ పి.ఆర్.సి చైర్మన్ ని 25 నెలలు పూర్తికావస్తున్న ఇంతవరకు నియమించకపోవడం పట్ల ఈ ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. సిపిఎస్ రద్దు ఊసులేదని, 57 మెమో ని .2003 డిఎస్సి వారికి అమలు చేసి పాతపెన్షన్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకని అనివార్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులను నుంచి సమస్యలు సేకరించే దానికోసం యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా రణభేరి ప్రచార జాతక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రణభేరి ప్రచార జాత సెప్టెంబర్ 25న గుంటూరు పట్టణంలో ముగుస్తుందని, అప్పటికి ప్రభుత్వం స్పందించుకుంటే అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను కలుపుకుని మరొక %దీ=ూ% రోడ్డు ఉద్యమాన్ని పిలిపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధ నేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులను తొలగించాలని,12వ %జూతీఎ% చైర్మన్ ని నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబురావు బి శ్రీరామ్మూర్తి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర ,ఆర్ దమయంతి ,జి కోదండరామ్,జిల్లా గౌరవాధ్యక్షులు కే.వైకుంఠ రావు, సహాధ్యక్షులు కే దాలయ్య, బి ధనలక్ష్మి ,కోశాధికారి బి రవికుమార్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ టి సుధీర్, రాజేష్,ప్ ఉమాభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయడం అన్యాయం




**పాతపట్నం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించిన పథకాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసి, వారికి కూడా అధిక విద్యుత్ బిల్లులు వేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తూ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసింది. అందులో ఒక ముఖ్యమైన పథకం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం. దీనివల్ల వేలాది ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఊరట లభించింది. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని రద్దు చేసి, నిరుపేద కుటుంబాలకు విద్యుత్ బిల్లుల భారాన్ని మోపడం అత్యంత అన్యాయం. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల వారికున్న చిత్తశుద్ధి లేమిని స్పష్టంగా తెలియజేస్తోంది. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి, ప్రజల సంక్షేమానికి వ్యతిరేకంగా పనిచేస్తోంది. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, పైగా తగ్గిస్తామని చంద్రబాబు కూటమి హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చాక ప్రజలకు వరుసగా విద్యుత్ షాక్‌లు ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను రద్దు చేసి, వారికి కూడా అధిక బిల్లులు వేస్తోందని అన్నారు. వాడిన కరెంటుకు, వస్తున్న బిల్లులకు ఏమాత్రం పొంతన లేకపోవడంతో ప్రజలు లబోదిబోమంటున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం రాలేదని, ఇప్పుడు బిల్లులు మోత మోగిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అదనపు ఛార్జీలు ఎక్కువ బిల్లు వచ్చే వారిపై కాకుండా, తక్కువ బిల్లు వచ్చే పేదలపైనా విధించడం వల్ల వారిపై మరింత భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

పేదలకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని చెప్పి, అదనపు ఛార్జీల భారం మోపడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ప్రభుత్వం తక్షణమే దీనిపై ఆలోచించి పేదలపై బిల్లుల భారాన్ని తగ్గించాలని, ఉచిత విద్యుత్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా విలేకరి సన్యాసిరావు 12వ వర్ధంతి

### దివ్యాంగుల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెనులు పంపిణీ



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం , స్థానిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలల్లో దివ్యాంగుల విద్యార్థులకు ఏకధాటిగా 12 సంవత్సరాలగా సన్యాసిరావు కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని చోడపల్లి మాజీ ఎంపిటిసి దర్మిరెడ్డి సన్యాసినాయుడు(బాబు) అన్నారు. సోమవారం రామన్నపాలెం గ్రామానికి చెందిన ధర్మిరెడ్డి సన్యాసిరావు (విలేకరి) 12వ వర్ధంతి సందర్భంగా అచ్యుతాపురం వికలాంగుల ఆశ్రమ పాఠశాలో సుమారు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల వ్యవస్థాప కులు పీఎస్ టి పట్నాయక్ మాట్లా డుతూ విలేకరి సన్యాసిరావు చేసిన సేవలు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎం ఎం శర్మ, దర్మిరెడ్డి నాయుడు బాబు, ధర్మిరెడ్డి శ్రీను, ధర్మిరెడ్డి అప్పలనాయుడు, రాజు, రేవతి,కీర్తి సురేష్, లక్ష్మి, రాము, లక్ష్మణ్, రవి, వంశీ, జస్విన్, నేహన్స్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాలిగుంట వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం



**పాయకరావుపేట, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని పి ఎల్ పురం గ్రామంలో సోమవారం పశువులకు గాలిగుంట వ్యాధి నివారణ టీకాలు పశు సంవర్ధక శాఖ సిబ్బంది వేశారు.గ్రామంలో మొత్తం 852 పశువులకు టీకాలు వేయడం జరిగింది.మొత్తం మండలంలో ఆవులు,గేదెలు సంఖ్య 18,876 ఉండగా 18,900 టీకాలు అందినట్లు పశుసంవర్ధక శాఖ సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,పి.ఎల్ పురం సర్పంచ్ పడాల సోమన్న దొర,గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**మునగపాక, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో దేవాంగుల వీధిలో సోమవారం స్మార్ట్ యు ఆర్ కోడ్ తో కూడిన రేషన్ కార్డులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పొలమరశెట్టి నాగు,మోర రమేష్,ఆడారి నాయుడు, పెంటకోట శివ, జువ్వాల హరిప్రసాద్, మల్ల శేషు,డీలర్స్ గోసాల గోవిందా, కొణతాల రమేష్, పొలమరశెట్టి వెంకట అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులు, వాతావరణ మార్పుల వలన కలిగే రుగ్మతల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - కోరుకొండ వైద్యాధికారి డాక్టర్ జగదీష్



**చింతపల్లి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బలపం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగదీష్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ పంచాయతీలోని దిగ జనభ గ్రామంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఆ పంచాయతీలోని 33 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలు, బురద మయమైనప్పటికీ వైద్యాధికారి తో పాటు వైద్య సిబ్బంది ఆ గ్రామానికి కాలినడకన వెళ్లి వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు వైద్యాధికారి డాక్టర్ జగదీష్ వైద్య సేవలు అందించారు. అదే క్రమంలో వైద్య సేవలు పొందేందుకు వచ్చిన పలువురికి హిమోగ్లో బిన్ (హెచ్ బి) వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలు అందించడంతోపాటు అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జగదీష్ మాట్లాడుతూ అకాల వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా ప్రబలుతున్న వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి పదార్థాలను మాత్రమే భుజించాలని, నిల్వ ఉన్న పదార్థాలను భుజించరాదని సూచించారు. చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే గ్రామంలోని ఆశా కార్యకర్తల దృష్టికి తీసుకు వచ్చి వారి ద్వారా సమీపం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుకుని మెరుగైన వైద్య సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో హెల్త్ సూపర్వైజర్ అమ్మాజి, సచివాలయం ఏ ఎన్ ఎం సోములమ్మ, వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉస్తృతంగా పర్యటించిన జడ్పీ చైర్మన్ సుభద్ర



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర విస్తృతంగా పర్యటించారు. మొదటగా కొత్తూరు గ్రామము ముత్రాసి కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని సందర్శించారు. అక్కడి హైస్కూలు నందు పిల్లలు ఆడుకొనుటకు గాను అవసరమగు స్థలము గూర్చి పరిశీలన చేశారు. తదుపరి కొత్తూరు గ్రామంలో సుమారు 12 ఎకరాలు విస్తీర్ణం ఉండవలసిన జిల్లా పరిషత్ చెందిన స్థలాన్ని పరిశీలించారు. సదరు స్థలము పూర్తిగా ఆక్రమణకు గురైనట్టు గమనించారు. అప్పటికప్పుడు రెవెన్యూ అధికారులు మరియు పంచాయతీరాజ్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి జిల్లా ప్రజా పరిషత్ కు చెందిన స్థలాన్ని పూర్తిగా పరిశీలన చేసి ఆక్రమణలు తొలగించవలసిందిగా ఆదేశములు జారీ చేశారు. తదుపరి జిల్లా ప్రజా పరిషత్ అతిథి గృహంలో నిర్వహించబడుతున్న రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి కార్యాలయాన్ని సందర్శించి కొత్తూరు గ్రామం నందు గల రెవిన్యూ డివిజనల్ అధికారి వారి నూతన కార్యాలయ భవనం యొక్క నిర్మాణం పూర్తి అయినందున జిల్లా పరిషత్ కు చెందిన ఈ వసతి గృహాన్ని తిరిగి జిల్లా పరిషత్ కు అప్పగించవలసిందిగా రెవెన్యూ డివిజనల్ అధికారి అనకాపల్లి వారిని కోరగా పది రోజుల్లో భవనాన్ని ఖాళీ చేసి అప్పగిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వెంట మండల పరిషత్ అధ్యక్షులు గొర్లె సూరిబాబు ,మండల పరిషత్ అభివృద్ధి అధికారిని పి. ఆశాజ్యోతి , జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి బి.వి.సత్యవతి , జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు శ్రీ పి. జె.జోసెఫ్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంసీ కాలనీ సమస్యలు తీర్చాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 15, మేజర్‌న్యూస్:** తన ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలు తీర్చాలని అంటూ ఎమ్మెల్యే కొణతాల కు వినతి పత్రం అందజేసి న ఎఎంసి కాలనీ రెల్లి కులస్తులు .అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, 83వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బొద్దపు ప్రసాద్ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఏఎంసీ కాలనీ (ఎస్ సి) వాసులు. వీటిపై కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తిని కాలనీ ప్రాంతాన్ని అధికారులతో వెళ్లి పరిశీలించాలని కోరారు. ఎమ్మెల్యే కొణతాల వెంటనే స్పందించడం తో ఏఎంసీ కాలనీ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## స్వయం సహాయక సంఘాలా లెక్కలు ఇకపై పక్కా



**మునగపాక, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలం లో ఒంపోలు, మంగళవరపుపేట గ్రామాలలో డ్వాక్రా సంఘాల లావాదేవీలు డిజిటలైజేషన్ చేసి ప్రతి సభ్యురాలు వారి య్నెక్క పొదుపు అప్పు మరియు వ్యక్కి గత సమాచారం,తెలియజేశారు,డ్వాక్రా సంఘాలామహిళచే, మన డబ్బులు మన లెక్కలు కార్యకమం చేపట్టడం జరిగింది, కార్యాక్రమం ముఖ్య ఉద్దేశం క్షుటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సంఘంలో మహిళలు వారి వారి నెల నెల లెక్కలు ఎవరివి ఎంత ఉన్నాయో తెలియక డ్వాక్రా సంఘాల ప్రతినిధి ఏమి చెబితే అదే అన్నట్లు ఉండేది ఇకపై అలా ఉండదు ఇప్పుడు 2.0 మొబైల్ బుక్ కీపింగ్ అనే కొత్త యాఫ్ ఇవ్వడం జరిగింది దాని ద్వారా సంఘులో ప్రతి మహిళా సొంత ఫోన్ కలిగి ఉంటే చాలు వారి లెక్కలు వారే చ్చుసుకోవచ్చు కాబట్టి ఇకపై మ్షెసం చేసే అవకాశం ఉండదు అలాగే సంఘం లెక్కలు క్షుడా ఫోన్ లోనే చ్చుసుకోవచ్చు ఈ అవగాహన కార్యక్రమం లో మండల వెలుగు ఏపీఎం బాలరాజు,,క్షుటమి నాయకులు సీసీలు వేణు,అనురాధ ,రాష్ట్ర రిపోర్స్ పర్స్ న్ కెలక్ష్మి , వివో ఏలు వై లక్ష్మి గ్రామ సంఘం ప్రతినిదులు మహిళలు అదిక సంఖ్య లో పాల్గొన్నారు.

## హెచ్ఐవి పట్ల అప్రమత్తత అవసరం

**: దిశా సిపిఎం కేవిఆర్ శైలజ**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** హెచ్ఐవి వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత అవసరమని దిశా( జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం) క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కే.వి.ఆర్. శైలజ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు-సెప్టెంబర్ నెలల్లో హెచ్ఐవి పై అవగాహన - మాదకద్రవ్యాల నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా సోమవారం శ్రీకాకుళం సిద్దార్ధ పారామెడికల్ కళాశాలలో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ ఐఈసి( ఇన్ఫర్మేషన్ -ఎడ్యుకేషన్ - కమ్యూనికేషన్) శిబిరంలో విద్యార్ధులకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకే మార్గాలు, వ్యాధి స్థితిగతులు వివరించి, సుఖవ్యాధుల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం తగ్గించుకోవడం వంటి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఆర్టీ డేటా మేనేజర్ తారకేశ్వరరావు, పిపిటిసిటి, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్లు శైలజ, శ్రీనివాస్,విహాన్ పీఓ రాంప్రసాద్, వైద్యులు డాక్టర్ కే చక్రవర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎపియంపై కలెక్టర్‌కు యం యం యస్ పిర్యాదు.

**ఎపియం నిర్వాకంపై పిడి కి వివరించిన యం యం యస్ సభ్యులు.**

**కొత్తూరు, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** కొత్తూరు వెలుగు ఎపియం లలితకుమారి అక్రమాలు పై దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రజా పిర్యాదు ల వేదికలో మండల మహిళా సమాఖ్యఅధ్యక్షురాలు రవ్వల జయమ్మ , మరియు గ్రామ సంఘ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.అనంతరం డి ఆర్ డి ఎ పిడి కి పిర్యాదు వివరాలు వివరించారు. ఈ సందర్బంగా జయమ్మ మాట్లాడుతూ లలిత కుమామారి బాధ్యతా రాహిత్య ప్రవర్తన,అవినీతి ఆరోపణలు ,విధుల పట్ల నిర్లక్ష్యం ,మొదలగు విషయాలను కలెక్టర్‌కు వివరించినట్లు ఆమె తెలిపారు.మండల మహిళా సమైక్య సమావేశములు నిర్వహించినప్పుడు, మండల, గ్రామ సమాఖ్య అధ్యక్షులమని కూడా గౌరవించకుండా పరుష పద జాలం సంభోదిస్తూ మమ్మల్ని కించపరుస్తూ మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. మండల మహిళా సమాఖ్య పెట్టిన తీర్మాణాలు ప్రక్కన పెట్టి ఆమెకిష్టమొచ్చిన తీర్మాణాలు మినిట్ బుక్ లో నమోదు చేస్తూ, మినిట్ పుస్తకాలు ఆమె దగ్గర ఉంచుకొంటున్నారని, విఓఏ లకు చెప్పి గ్రామ సంఘ అధ్యక్షులు కు పుస్తకాలు ఇవ్వకుండా నిబంధనలు అతిక్రమిస్తున్నారని వారు పిర్యాదు లో పేర్కొన్నారు. యం యం యస్ నిధులు, ఉల్లాస్ నిధులు, నా సంతకం తో ఎపియం ఏకౌంట్ లో వేయమని ఒత్తిడి చేస్తున్నారని,అందుకు నేను నిరాకరించడం వలన నాపై కక్ష కట్టి సమావేశాల్లో నన్ను అగౌరపరుస్తూ ఎపియం నానా దుర్భాషలాడుతు న్నారని జయమ్మ తెలిపారు.మరో గ్రామ సంఘ అధ్యక్షురాలు రోజై ఉమా మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు రుణాలు, మరియు ఇతర సమాచారం అడిగి నప్పుడు తాను పెట్టిన అంటరాని తనం కేసుకు సాక్ష్యం ఉండమని ఒత్తిడి చేస్తున్నారని ఆమె అన్నారు. విఓఏ పై ఒత్తిడి తెచ్చి బలవంతం గా సంతకాలు పెట్టించుకొన్నారని ఆరోపించారు.ఎంపిహెచ్ సర్వే ఎన్యూమిరేటర్స్, ఉల్లాస్ నిధులు ప్రభుత్వం విడుదల చేసిన ఇవ్వకుండా కైంకర్యం చేయడానికి ఎపియం ప్రయత్నాలు చేస్తున్నారని , వాటిని అడ్డుకొని అందులో పనిచేసిన వారికి అందజేయాలని వారు కోరారు. నిత్యం కార్యాలయం కు పదకొండు గంటలకు విధులకు వచ్చి మళ్ళీ సాయంత్రం మూడుగంటల కు వెళ్లిపోతున్నారని, దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. కలెక్టర్ కు కలసిన వారిలో యం యం యస్ అధ్యక్షురాలు రవ్వల జయమ్మ ,పోర్ణ శ్రావణి, బోనంగి నాగమ్మ ,పొత్తర కొండ పార్వతి, పాల శెట్టి సింహాద్రమ్మ,బి భారతి, యస్ శిరీష ,అక్కమ్మ తదితరులు ఉన్నారు.



# బాలి యాత్రకు విరాళాలు స్వీకరించబడవు...

**జలుమూరు, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగం మహా పుణ్యక్షేత్రం లో బాలి జాతర నిర్వాహనకు ఎలాంటి విరాళాలు స్వీకరించబడవు భక్తులు ముఖ్యంగా గమనించాలి. ఆలయ ప్రధాన అర్చకులు లో ఒకరైన నాయుడు గారి రాజశేఖర్.. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖ లింగంలో నవంబర్ ఐదు బుధవారం కార్తీక పౌర్ణమి రోజు నిర్వహించే బాలి జాతరకు ఎలాంటి విరాళాలు స్వీకరించబడవు. రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న భక్తులు ఈ విషయాన్ని గమనించగలరు. ఇటీవల కొందరు దళారులు టీముగా బాలియాత్ర కు విరాళాలు ఇవ్వండి అని కలెక్షన్ చేస్తున్నారు .అది మా ఆలయ ప్రధాన అర్చకుల దృష్టికి వచ్చింది. కాబట్టి ఒకవేళ ఎవరైనా ఇవ్వాలనుకుంటే నగదు రూపంలో కాకుండా వస్తు రూపంలో మాత్రమే జాతర నిర్వహించే రోజు ఆలయ ప్రాంగణంలో



ఈవో- ప్రధాన అర్చకుల మధ్య ఇవ్వవలెను. అది కూడా వాటర్ ప్యాకెట్స్ గాని మందు గుండు సామాగ్రి కి గాని టెంట్లు కుర్చీలు కొరకు గానీ దాతలు ఇవ్వవచ్చు .కార్తీకమాసం సందర్భంగా ప్రతి ఏటా జలుమూరు ఎంపీడీవో స్థానిక పంచాయతీ సిబ్బంది పంచాయతీ నిధులతో రేవులు బాగు చేయడం, ఆలయం నుండి రేవుల మధ్య లైటింగ్ ఏర్పాటు చేయడం, శానిటేషన్ మొదలగువని పూర్తి చేస్తారు. వీటికి వారు బిల్లులు పెట్టుకుంటారు .అది భక్తులు గమనించవలసింది .దీనికి కమిటీ సభ్యులు ఉండరు .దేశవ్యాప్తంగా ఉన్న భక్తులందరూ బాలి జాతర నిర్వహణ సభ్యులు ఇటీవల బాల్యత నిర్వహణ కమిటీ అని అబద్ధాలు చెప్పి కొంతమంది విరాళాలు గ్రూపుగా కొన్ని ప్రాంతాలకు వెళ్లి వసూలు చేస్తున్నారు .ఇది ఎంతవరకు సమంజసం? భక్తులు ఈ విషయాన్ని గమనించాలి .అలాగే వంశధార నది ఒడ్డున ఆరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఉచితముగా అరటి తెప్పలు మరియు నూనెతో కూడిన వత్తులు ఉచితంగా ఇవ్వబడును. ఈ మేరకు ఆదివారం శ్రీకాకుళం ఎన్జీవోహంలో పత్రిక సమావేశం నిర్వహించబడిందని శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ఒకరైన నాయుడు గారి రాజశేఖర్ తెలియజేశారు

## వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విస్తృతంగా యాక్సెస్ చేయడానికి మీషో మాల్‌తో డాబర్ రెకిట్ భాగస్వామ్యం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** మీషో మాల్ %ఖీవీజ+% ప్లేయర్లు డాబర్ మరియు రెకిట్‌లతో భాగస్వామ్యాలను ప్రకటించింది, వారి విశ్వసనీయ వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్‌లను భారతదేశం అంతటా వినియోగదారులకు చేరుస్తుంది. ఈ అనుబంధంతో, డ్యూరెక్స్, మూవ్, వీట్, డెట్టాల్ మరియు డాబర్ వంటి గృహ పేర్లు ఇప్పుడు మీషో యొక్క విలువ-స్పృహ ఉన్న వినియోగదారులకు, ముఖ్యంగా టైర్-2ం నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. ఈ సహకారం నాణ్యమైన ఉత్పత్తులను సరసమైనదిగా మరియు భారతీయ గృహాలకు అందుబాటులో ఉంచాలనే భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. విస్తరించిన పోర్ట్‌ఫోలియో వ్యక్తిగత సంరక్షణ విభాగంలో మీషో మాల్ ఉనికిని మరింత బలోపేతం చేస్తుంది. ప్రారంభించిన ఒక నెలలోనే, ప్లాట్‌ఫామ్ హెయిర్ ఆయిల్స్, ఓరల్ కేర్ మరియు పర్సనల్ హైజీన్ వంటి వర్గాలలో ట్రాక్షన్‌ను చూసింది, రూర్కీ, జబల్పూర్, తంజావూర్, నాసిక్ మరియు షిల్లాంగ్ వంటి నగరాల నుండి అధిక ట్రాక్షన్ వస్తోంది. ముఖ్యంగా, కొత్త ఆన్‌లైన్ దుకాణదారులలో ఎక్కువ మంది టైర్ 2ం ప్రాంతాల నుండి వచ్చారు, ఇది మెట్రోలకు మించి విలువ ఆధారిత ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న అభిరుచిని ప్రతిబింబిస్తుంది. భవిష్యత్తులో, మీషో అదనపు బ్రాండ్‌లను నిలుపుకోవడం మరియు ఆన్‌బోర్డింగ్ చేయడం ద్వారా తన ఉత్పత్తి కలగలుపును విస్తరించాలని యోచిస్తోంది, తక్కువ టికెట్ ఉత్పత్తులను అందించడానికి మరియు అధిక ఫ్రీక్వెన్సీ ఉత్పత్తి వర్గాలలో వ్యాప్తిని పెంచడానికి వీలు కల్పిస్తుంది, ప్రత్యేకంగా ధరలలను పరిచయం చేస్తుంది మరియు క్యూరేటెడ్ బండిల్‌లను అందిస్తుంది.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన




**అరకులోయ,సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై సోమవారం అవగాహన కల్పించారు.విజయవాడ ఈగల్ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రస్తుతం యువత చెడు మార్గంలో పయనిస్తున్నట్టు గుర్తించిన ఈగల్ డిపార్ట్మెంట్ వారిని మంచి మార్గంలో నడిపించాలనే ఉద్దేశంతో పాఠశాలలు, కళాశాలలు, వారపు సంతలు,ప్రధాన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి చైతన్య పరుస్తున్నారు.ఈ సందర్భంగా ఈగల్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ కె. రాంబాబు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ఈ తరహా అవగాహన కార్యక్రమాల ద్వారా డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ఈగల్ డిపార్ట్మెంట్ టీం విజయ్ కుమార్,మల్లేశ్వరరావు, భాస్కరరావు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. విజయలక్ష్మి,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు "శక్తి యాప్ "కోసం అవగాహనా సాధస్సు



**తగరపువలస, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శక్తి యాప్ వాడే విధానాన్ని అవగాహన కార్యక్రమం నార్త్ డివిజన్ పోలీస్ శాఖ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుశీల మాట్లాడుతూ రాష్ట్రము లో స్త్రీల పై, చిన్నారుల పై భద్రత రక్షణ కోసం శక్తి యాప్ ను ప్రభుత్వం అందుబాటులో తెచ్చింది తెలిపారు. అత్యవసర పరిస్థితి లో అపద చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ని ఓపెన్ చేసిఆపషన్ నొక్కితే 10 సెకన్స్ లో వీడియో ఆడియో ఆటోమేటిక్ గా రికార్డు పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం చేరుతుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అయిన డాక్టర్ పి శ్రావణి మాట్లాడుతూ మహిళా భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ యాప్ ను రూపొందించారని మహిళలు తాము ఎదుర్కొంటున్న వేధింపులను మరియు ఆపదలో చిక్కుకున్నప్పుడు ఈ యాప్ ఉపయోగపడుతుందని అలాగే సెల్ ఫోను లో ఈ యాప్ ఉంటే ధైర్యంగా ఉండొచ్చు అని తెలిపారు. అలాగే ఈ శక్తి యాప్పు ఎంచుకుంటే ధైర్యంగా వారు గమ్యాన్ని చేరుకోవచ్చని ప్రిన్సిపల్ శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థి విద్యార్థులు బోధన యాత్ర సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది నాగేశ్వరరావు,బి శివ, కే జగదీష్, ఏ హరిత పాల్గొన్నారు.

## రణభేరి బైక్ జత కొరకు పర్మిషన్ ఇవ్వాలని పోలీస్ వారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



**అనంతగిరి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ కు విద్యా రంగ సమస్యలు మరియు ఆర్థిక సమస్యల పై రణ బేరి జాతా చేస్తామని జిల్లా మరియు మండల నాయకులు వినతి పత్రం అందజేశారు వారి యొక్క డిమాండ్స్ - 1. విద్యా రంగ సమస్యలు బోధనేతర పనులను రద్దు చేయాలని, 2. 12వ కమిషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని, 3. మధ్యంతర భృతిని ప్రకటించాలని, 4. ఆర్థిక బకాయిలు సరెండర్ లీవ్స్ ఏరియర్స్ 11వ ఏరియర్స్ బకాయిలను మంజూరు చేయాలని, 5. లను ప్రకటించాలి పై విద్యారంగ సమస్యల పై రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర నాయకత్వం రణ బేరి జాతా కార్యక్రమం తేదీ 15-9-2025నుండి 19-9-2025వరకు నిర్వహిస్తుందని అందులో భాగంగా అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లో గల తేదీ 17/09/2025 సాయంత్రం 4:30గంటలనుండి చిలకళగెడ్డ హైస్కూల్ నుండి రోడ్డు మార్గాన శివలింగపురం హైస్కూల్ వరకు రణ బేరి బైక్ జాతా కార్యక్రమం చేయుటకు అనంతగిరి మండల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ పర్మిషన్ ఇవ్వాలని. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి దేముడు మండల సహ అధ్యక్షుడు గంగరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**తగరపువలస, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా డా. ఆర్.వి.ఎస్ సుబ్రహ్మణ్యం , రిటైర్డ్ సైంటిస్ట్-జి, నావల్ సైన్స్ అండ్ టెక్నాలాజికల్ లాబోరేటరీ, విశాఖపట్నం ఇంజనీరింగ్ విద్యార్థులతో మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ విభాగములో అపారమైన సేవలనందించి, దేశ ప్రగతికి ఎంతగానో దోహదపడ్డారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ఈరోజున జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం జరుపుకుంటున్నాము. సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల తరువాత ఇంజినీర్లకే దక్కుతుందని చెప్పారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలలో విద్యార్థులకు ఉపదేశించారు. ప్రత్యేక అత్యధిగా ఎమ్. శ్రీనివాసరావు , సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏపిఈపీడీసీఎల్, విజయనగరం మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువత మరోన్నో క్రొత్త, క్రొత్త ప్రయోగాలు చేసి దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆకాక్షించారు. ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో మన భారత జాతి గర్వించదగిని మోహోన్నతమైన వ్యక్తి, భారతరత్న అవార్డు గ్రహీత సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని విద్యార్థులకు తెలిపారు. ఈ ఇంజనీర్స్ డే సందర్భంగా వివిధ విభాగాధిపతులు టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్స్ వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రములను అందించినారు. ఆధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ' విద్యార్థులపై పెరుగుతున్న సైబర్ మోసాల ముప్పు'

**: బజాజ్ ఫైనాన్స్ వైజాగ్ అవగాహన కార్యక్రమంలో నిపుణుల హెచ్చరిక**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ , భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ , బజాజ్ ఫిన్‌సర్వ్‌లో భాగంగా, విశాఖపట్నంలో 'నాక్‌ఔట్ డిజిటల్ ఫ్రాడ్' పేరుతో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా డిజిటల్ వినియోగదారులకు వివిధ రకాల సైబర్ ముప్పులు, ఆర్థిక భద్రత కోసం పాటించాల్సిన ఉత్తమ పద్ధతులపై సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎ. పార్థసారథి, లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్, గాజువాకబీ క్రైమ్ శ్రీ కె. శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శ్రీ రవి కిషోర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సైబర్ క్రైమ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. విశాఖ మరియు పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటున్న సైబర్ మోసాలపై వారు విశదీకరించారు. నకిలీ మోసాలు, ఫిషింగ్ దందాలు, డిజిటల్ అరెస్టులు, ఆర్థిక రుణ మోసాలు, పెన్షన్ మోసాలు తదితర విభిన్న రకాల మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గాజువాకలోని డిగ్రీ, పిజి కాలేజీలో నిర్వహించిన సైబర్ మోసం అవగాహన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కె. శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్), గాజువాక ఇలా పేర్కొన్నారు, "ఆన్‌లైన్ మోసాలు భయంకరంగా పెరుగుతున్నాయి, ముఖ్యంగా విద్యార్థులు ఎక్కువగా బలవుతున్నారు" అని వక్తలు పేర్కొన్నారు. కోల్పోయిన మొబైల్ ఫోన్లు (ఇప్పటివరకు దాదాపు 500 రికవరీ చేయబడ్డాయి) తరచుగా డిజిటల్ మోసాలకు దుర్వినియోగం చేయబడుతున్నాయని వారు హైలైట్ చేశారు. "మీరు మీ మొబైల్ ఫోన్‌ను కోల్పోయినట్లయితే, దుర్వినియోగాన్ని నివారించడానికి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం అవసరం."గాజువాకలోని డిగ్రీ, పిజి కాలేజీలో నిర్వహించిన సైబర్ మోసం అవగాహన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కె. శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్), గాజువాక ఇలా పేర్కొన్నారు, "ఆన్‌లైన్ మోసాలు భయంకరంగా పెరుగుతున్నాయి, ముఖ్యంగా విద్యార్థులు ఎక్కువగా బలవుతున్నారు" అని వక్తలు పేర్కొన్నారు. కోల్పోయిన మొబైల్ ఫోన్లు (ఇప్పటివరకు దాదాపు 500 రికవరీ చేయబడ్డాయి) తరచుగా డిజిటల్ మోసాలకు దుర్వినియోగం చేయబడుతున్నాయని వారు హైలైట్ చేశారు. "మీరు మీ మొబైల్ ఫోన్‌ను కోల్పోయినట్లయితే, దుర్వినియోగాన్ని నివారించడానికి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం అవసరం."

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి.



**చింతపల్లి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** ఉద్యోగులు, ఉపా ధ్యాయుల దీర్ఘకాలిక సమ స్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న అలసత్వాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిరసన గళం వినిపించక తప్పడం లేదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే చంద్రరావు, కే మహేష్ బాబు లు అన్నారు. సోమవారం ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీ సత్య నారాయణ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేపూరు శశి కుమార్, జోనల్ కార్యదర్శి బౌడు గంగరాజు, గౌరవా ధ్యక్షుడు లోచల చిట్టి నాయు డులు, సహచర ఏపీటీఎఫ్ కమిటీ సభ్యులతో కలిసి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహసీల్దార్ ఆనందరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని (మెమోరాండం) సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తోంద న్నారు. ఆర్థిక బకాయిలు విడుదల చేయడంలోనూ, ఉద్యోగులకు సమయాను కూలంగా అందవలసిన ఆర్థిక ప్రయోజనాలు కలించడం లోనూ ప్రభుత్వం ఏ మాత్రం ఉద్యోగ పక్షం వహించడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు, వేతన సవరణలు, కరువు భత్యం మంజూరు చేయడం లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పైబడినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలు తీర్చకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో నెంబర్ 57ను తక్షణం అమలు చేయా లని, 12వ పిఆర్సి కమిషన్ ను నియమించి ఐఆర్ ప్రకటించా లని, ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని, అసె స్మెంట్ బుక్లెట్ విధానాలను, యాప్ లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనలకు మాత్రమే పరిమితం చేయాలని, అదే క్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కు కృషి చేయాలని ఈ సంద ర్భంగా స్థానిక తహసీల్దార్ ఆనందరావు కు వినతిపత్రం సమర్పించారు.

## రక్తదానం చేయడం ఆరోగ్యదాయకం.



**చింతపల్లి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** రక్తదానం చేయడం ఆరోగ్య దాయకమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానా చార్యురాలు డాక్టర్ ఎం. విజయభారతి అన్నారు. కళాశాలలో మార్చి 22న రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన 54 మంది విద్యార్థిని, విద్యార్థుల కు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా మెడికల్ అధి కారి, రెడ్ క్రాస్ నోడల్ అధికారి సంతకాలతో కూడిన ధ్రువ పత్రాలను సోమవారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని, రక్తం దానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం చేసిన వాళ్ళ మవడంతో పాటు మన కు కూడా మరలా మంచి రక్తం చేరడం, మంచి ఆరోగ్యం సంప్రాప్తించడం జరుగు తుంద న్నారు. ఈ సందర్భంగా రక్త దానం యొక్క గొప్పత నాన్ని వివరించారు. ఆరో గ్యమైనటు వంటి విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం చేయ వలసిందిగా సూచించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు, డాక్టర్ డి.కెజియ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అ ధికా రులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 17 న వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు**



**చింతపల్లి, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత వ్యవ సాయ మార్కెట్ యార్డ్ లకు నూతన కమిటీల నియామకం జరిగిన విషయం తెలిసిందే అన్నారు. ఈ క్రమంలో చింత పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కిల్లో ఊర్మిళ, వైస్ చైర్మన్ గా రోబ్బా యశ్వంత్ సహా మరో 13 మంది డైరెక్టర్లుగా నియమి తులు అయ్యారన్నారు. కమిటీ నియమింపబడిన శుభ సంద ర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమా ణ స్వీకార కార్యక్రమానికి కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అన్ని పార్టీలకు చెందిన తమ అభిమానులు, అందరు పాత్రికేయులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నడ్డా ఆధ్వర్యంలో విశాఖలో ఫార్మా రంగ స్టేక్‌హోల్డర్స్ సమావేశం

**ఫార్మా, మెడికల్ డివైసెస్ అభివృద్ధిపై డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విన్నపం**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 15, మేజర్‌న్యూస్:** ఫార్మా రంగ అభివృద్ధి, భవిష్యత్ అవకాశాలపై హోటల్ దేవి గ్రాండ్ ఇన్ లో జరిగిన స్టేక్‌హోల్డర్స్ సమావేశానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఆర్ సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూడా పాల్గొని మంత్రికి పలు అంశాలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఫార్మా రంగంలో జాతీయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని కోరారు. పరిశ్రమల విస్తరణతోపాటు మెడికల్ డివైసెస్ తయారీని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో మెడికల్ డివైసెస్ మార్కెట్ సుమారు 12 బిలియన్ డాలర్ల విలువ కలిగి ఉండగా, 2030 నాటికి అది 50 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుతుందని అంచనా వేయబడిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, అనకాపల్లి, కాకినాడ ప్రాంతాలు మెడికల్ డివైసెస్ తయారీకి అనువైన క్లస్టర్లుగా అభివృద్ధి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. దీని వలన వేలాది కొత్త ఉద్యోగాలు రావడంతో పాటు దేశీయ ఉత్పత్తి పెరుగుదల మరోవైపు ఎగుమతుల వృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఫార్మా వ్యర్థాలను శుద్ధి చేసే కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ (%జజుూం%) బలోపేతం చేసి, పర్యావరణ అనుకూల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో ఆరోగ్యరంగం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను చేరుకుంటోందని అన్నారు. ఔషధాల తయారీలో భారత్ ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా నిలిచిందని, ఇప్పుడు అదే స్థాయి విజయాన్ని మెడికల్ డివైసెస్ రంగంలో సాధించాల్సిన సమయం వచ్చిందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ , రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సిఎం. రమేష్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.